తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-12-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 308 పేజీలు : 8+16 వెల : 6.50




**SHOWROOMS: TELANGANA: KHAMMAM:** RENAULT Khammam Mob: +91 8527234093. **SATHUPALLY:** RENAULT Sathupally Mob: +91 8130499615. **KOTHAGUDEM:** RENAULT Kothagudem Mob: +91 7428439271. **MAHABUBABAD:** RENAULT Mahabubabad Mob: +91 9311341235.



గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో మంత్రులుగా ప్రమాణం చేసిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, సీతక్క, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండాసురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు

# కొలువు దీరిన కాంగ్రెస్ సర్కార్

1.04 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉండగా 12 గంటల నుంచే జనం రావడం మొదలైంది. 12.30 వరకే స్టేడియం క్రిక్కిరిసి పోయింది. వివిఐపి, విఐపి, మీడియా గ్యాలరీలోకి జనం రావడంతో కూర్చున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అప్పటికే స్టేడియం పూర్తిగా నిండిపోవడంతో పాస్‌లు ఉన్నవారిని సైతం పోలీసులు లోపలికి అనుమతించలేదు. దాంతో జనం బారికేడ్లు ఛేదించుకుని, ప్రహరిగోడ దూకి మరీ లోపలికి వచ్చారు. నిలబడేందుకు కూడా స్థలం లేకపోవడంతో స్టేడియం పైకెక్కి ప్రమాణ స్వీకారాన్ని ప్రజలు ఆసక్తిగా తిలకించారు. వేదికకు దూరంగా ఉన్న వారికి కనిపించేందుకు రెండు వైపులా భారీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. ముందుగా నిర్ణయించిన ముహూర్తం ప్రకారం మధ్యాహ్నం 1.04 గంటలకు కార్యక్రమం మొదలైంది. రేవంత్ ప్రసంగం, రెండు ఫైళ్లపై సంతకాలు పూర్తయిన తర్వాత గంటసేపట్లో పూర్తయింది. అంతకు ముందు తాజ్‌కృష్ణ హోటల్ నుంచి ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీతో పాటు రేవంత్ రెడ్డి స్టేడియంకు వచ్చారు. తొలుత ఖర్గేను రేవంత్ రెడ్డి ప్రధాన వేదిక పైకి తీసుకువచ్చారు. ఈ తర్వాత స్టేడియం ప్రధాన ద్వారం నుంచి ఓపెన్ టాప్ వాహనంలో సోనియాగాంధీతో పాటు రేవంత్ రెడ్డి లోపలికి వచ్చారు. ప్రజలకు అభివాదం చేశారు. సోనియాగాంధీని చూసిన జనం ఉబ్బితబ్బిబ్బయ్యారు. చప్పట్లు చరిచారు. కేరింతలు కొట్టారు. సోనియాను వేదికపై కూర్చోబెట్టిన తర్వాత రాహుల్, ప్రియాంక గాంధీలను రేవంత్ తోడ్కొనివచ్చారు. రాహుల్, ప్రియాంకలు కూడా ఓపెన్ టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేశారు. ఆ తర్వాత కిందికి దిగి ప్రజలకు అభివాదం చేస్తూ వేదికపైకి వచ్చారు. వేదికపైనుంచి కూడా అన్ని దిక్కులు తిరిగి ప్రజలను ఉత్సాహపర్చారు. ఆ తర్వాత గవర్నర్ తమిళి సై సౌందరరాజన్‌ను రేవంత్ రెడ్డి స్వయంగా వేదికపైకి తోడ్కొని వచ్చారు. గవర్నర్ వేదికపైకి వచ్చిన తర్వాత సోనియా, ఖర్గేలకు నమస్కరించారు. ఆ తర్వాత జాతీయ గీతాలాపన తర్వాత ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రారంభమైంది. తొలుత సిఎంగా అనుముల రేవంత్ రెడ్డితో గవర్నర్ ప్రమాణం చేయించారు. ఆతర్వాత వరుసగా 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి దైవసాక్షిగా ప్రమాణం చేశారు. ఆయనతో పాటు ధనసరి అనసూయ సీతక్క తప్ప మిగతా మంత్రులు దైవసాక్షిగా ప్రమాణం చేశారు.

సీతక్క పవిత్ర హృదయం సాక్షిగా ప్రమాణం చేశారు. దామోదర రాజనరసింహ ఆంగ్లంలో ప్రమాణం చేయడం విశేషం. తొలుత సిఎంగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణం చేసిన అనంతరం వరుసగా ఉప ముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్రమార్క, మంత్రులుగా కేప్టెన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దామోదర రాజనరసింహ, కోమటి రెడ్డి వెంకటరెడ్డి, డి శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావుతో గవర్నర్ ప్రమాణం చేయించారు. రేవంత్ రెడ్డి ప్రమాణం చేస్తున్న సందర్భంగా నినాదాలు మిన్నుముట్టాయి. జైరేవంత్ ...సిఎం రేవంత్, జై కాంగ్రెస్..,జై సోనియా.. జై రాహుల్..,జై ప్రియాంక నినాదాలతో స్టేడియం దద్దరిల్లింది. మరోవైపు స్టేడియం బయట టపాకులతో మారుమోగింది. రేవంత్ ప్రమాణం చేస్తున్న సందర్భంగా చప్పట్లతో జనం జైకొట్టారు. ప్రమాణం అనంతరం ప్రమాణ పత్రంపై సంతకం చేసి గవర్నర్‌కు, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అగ్ర నేతలు సోనియా, రాహుల్, ప్రియాంక, కర్నాటక సిఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సిఎం సుఖీందర్ సింగ్‌లకు నమస్కరించి ఆశీస్సులు స్వీకరించారు. మంత్రులుగా ప్రమాణం చేసిన తర్వాత అందరు మంత్రులు కూడా గవర్నర్‌తో పాటు తమ నేతలకు నమస్కరించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రమాణం చేసిన అనంతరం సోనియాగాంధీకి పాదాభివందనం చేశారు. వెంటనే సోనియాగాంధీ వారిని ఆలింగనం చేసుకున్నారు.మరో మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా సోనియాకు పాదాభివందనం చేయడం విశేషం. మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, కోమటిరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రమాణం చేస్తున్న సందర్భంగా ప్రజలు హర్షధ్వానాలు చేసి జోష్ నింపారు. ప్రమాణ స్వీకారం పూర్తయిన తర్వాత గవర్నర్ తమిళిసై మంత్రులతో గ్రూప్ ఫోటో దిగారు. ఆ తర్వాత జాతీయ గీతాలాపన అనంతరం గవర్నర్ తమిళిసై వెళ్లిపోయారు. సిఎం రేవంత్ రెడ్డి స్వయంగా వెళ్లి గవర్నర్‌ను కారు ఎక్కించి బై చెప్పారు. ఆ తర్వాత వేదికపైకి వచ్చారు. గవర్నర్ వెళ్లిన తర్వాత పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో ప్రధాన వేదికపైకి ఎక్కడంతో సోనియాగాంధీ నిలబడేందుకు వీలు కాని పరిస్థితి ఎదురైంది. ఈ సందర్భంగా సిఎం రెండు ఫైళ్లపై సంతకాలు చేస్తారని ప్రకటించారు. స్టేడియంపై ఎవరెవరో ఎక్కడంతో వెళ్లడం మంచిదనుకున్నారో ఏమో కానీ తాము వెళుతున్నామని రేవంత్‌కు సోనియాగాంధీ చెప్పారు.

ఈ సందర్భంగా మంత్రులతో ఖర్గే, రాహుల్, ప్రియాంక గ్రూప్ ఫోటో దిగారు. ఆ తర్వాత సోనియాగాంధీకి రేవంత్ రెడ్డి ఆయన సతీమణి గీతారెడ్డి పాదాభివందనం చేశారు. వారిని కారు ఎక్కించి సాగనంపి రేవంత్ రెడ్డి వేదికపైకి వచ్చారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వేదినపై కర్నాటక సిఎం సిద్ధరామయ్య, డిప్యూటి సిఎం డికె శివకుమార్, హిమాచల్ ప్రదేశ్ సిఎం సుఖ్వీందర్ సింగ్ ,ఎఐసిసి కార్యదర్శి కొప్పుల రాజు, జేడి శీలం, సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్లే కూనంనేని సాంబశివరావు, టిజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్లేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు , ఇతర నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**అగ్ర నేతల ఖుషీ...**

మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోవడంతో నిరాశతో ఉన్న కాంగ్రెస్ అగ్రనేతలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉత్సాహాన్ని, జోష్ నింపిందని చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో సోనియా, ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఉత్సాహంగా కనిపించారు. ప్రజల ఉత్సాహానికి అనుగుణంగా వారిని ప్రోత్సహించారు. నలువైపులా ప్రజల స్పందనను పరిశీలించారు. భట్టి విక్రమార్క ప్రమాణ స్వీకారం తర్వాత సిఎం రేవంత్ రెడ్డి ఆయను ఆలింగనం చేసుకున్నారు. వారిద్దరూ ప్రజలకు అభివాదం చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చారు.

**పెద్దమ్మ గుడిలో రేవంత్ రెడ్డి పూజలు.. గన్‌పార్కు వద్ద అమరులకు నివాళులు**

ప్రమాణ స్వీకారానికి ముందు భారీ కాన్వాయ్‌తో రేవంత్ రెడ్డి తన ఇంటి నుంచి సతీమణి గీతారెడ్డి, కూతురు నైమిష, అల్లుడు సత్యనారాయణ,మనవడు రియాన్షతో పాటు జూబ్లీ హిల్ ్సలో ఉన్న పెద్దమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడినుంచి నేరుగా గన్‌పార్కు వద్ద అమరులకు నివాళులు అర్పించిన అనంతరం ఎల్‌బి స్టేడియంకు వచ్చారు.



ఎల్బీస్టేడియంలో ప్రజలకు అభివాదం చేస్తున్న సోనియా గాంధీ, రేవంత్



రజనికి నియామక పత్రం అందజేస్తున్న రేవంత్

# తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది

## దొరల పాలన అంతమైంది..

## అందరం సమష్టిగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం

## రాష్ట్ర సంపద,వనరులు ప్రజలకు పంచుతాం

## సోనియాగాంధీ తెలంగాణ లక్ష్యాలు నేరవేర్చడమే మా ప్రభుత్వ బాధ్యత: మీడియాతో డిప్యూటీ సిఎం భట్టీ విక్రమార్క

**హైదరబాద్,డిసెంబర్ 7,ప్రభాతవార్త:** తెలంగాణ దొరల పాలన అంతమై ఇందిరమ్మ రాజ్యం వచ్చింది. నేటితో ఇందిరమ్మ పాలన మొదలవుతోందని,అందరం సమిష్ఠిగా పనిచేసి రాష్ట్రాన్ని అబివృద్ది చేస్తామని రాష్ట్ర డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. గురువారం ప్రమాణస్వీకారం అనంతరం మాట్లాడుతూ ఎల్‌బిస్టేడియంలో విలేఖరులతో మాట్లాడుతూ పదిసంవత్సరాల నియంతృత్వ పాలన నేటితో అంతమైంది. ప్రజలు వారి ఆశలు నెరవేరాలని , ఆత్మగౌరవం పెంపొందాలని ఎన్నికల్లో అద్భుతమైన చారిత్రాత్మకమైన తీర్పును ఇచ్చారని ఆయన వివరించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ఇచ్చిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలనెరవేర్చడానికి నేటి నుంచి కంకణ భద్దులమై పని చేస్తామని చెప్పారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసిన సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు తనను కలిశారనివారి సమస్యలు నేను విన్నానని ఆ సమస్యల పరిష్కారానికి మార్గమే కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారెంటీలు తెచ్చిందన్నారు. ప్రజలు పడుతున్న ప్రతి సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ అభయహస్తం తీసుకొచ్చిందని వెల్లడించారు. పీపుల్స్ ప్రభుత్వంలో ప్రజల సంపద ప్రజలకు పంచడానికి కచ్చితంగా ఆరు గ్యారెంటిలు అమలు చేస్తాం. సమిష్ఠిగా నిర్ణయాలు తీసుకొని టీమ్ వర్క్‌గా పనిచేసి ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని వెల్లడించారు. రాష్ట్ర సంపద వనరులు ప్రజలకు పంచబడాలన్నారు. ప్రభుత్వంలోని ప్రతి వ్యవస్థ ప్రజలకు మాత్రమే ఉపయగపడాలని ఆదిశగా తమ పరిపాలన ఉంటుందని వివరించారు. నిరుద్యోగులకు మహిళలకు ఇల్లులేని నిరుపేదలకు రైతులకు ఇచ్చిన హామిలు వారి ఆకాంక్షలకు అనుగుణంగా నెరవేర్చుతామన్నారు.ప్రభుత్వంలోని ప్రతివ్యవస్థ ప్రజలకు ఉపయోగపడేలా వుండాలని ఆయన అన్నారు.

**సిఎం పదవిపై భట్టి ఆసక్తికర వ్యాఖ్యలు**

ముఖ్యమంత్రి పదవి రాక పోవడంపై భట్టీ విక్రమార్క ఆసక్తి వ్యాఖ్యలు చేశారు. సిఎం పదవిని తాను ఆశించిన మాట వాస్తవమేనని అన్నారు. కానీ అదిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని చెప్పారు. కేంద్ర నాయకులు ఏ పదవి ఇచ్చినా నిబద్ధతో పనిచేస్తాను స్పష్టం చేశారు. ఒక ప్రభుత్వంలో అందరికి పదవులు దక్కవడం సాధ్యం కాదని అన్నారు. డిప్యూటి సిఎంగా ప్రమాణస్వీకారం చేయడానికి ముందు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి నివాళ్ళు అర్పించారు. ఆయన పూజా మందిరంలోని వైఎస్ చిత్రపటంకు పూలమాల వేసి అభిమానం చాటుకున్నారు.

## రాజీనామా ఆమోదించొద్దు

విద్యుత్ సంక్షభం అంశాన్ని సీరియస్ తీసుకున్నారు. శుక్రవారంలోగా పూర్తి వివరాలతో రావాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం సిఎం రేవంత్ రెడ్డి విద్యుత్ సమస్యలపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించనున్నారు. గతంలో విద్యుత్ బోర్డుకు సిఎండిగా పనిచేసిన ప్రభాకర్‌రావు రాజీనామాను ఆమోదించవద్దని, ఆయన్ను కూడా శుక్రవారం నాటి సమావేశానికి రప్పించాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశానికి నూతన మంత్రులతో పాటు సిఎస్ శాంతికుమారి, వివిధ శాఖల కార్యదర్శిలు హాజరయ్యారు. తెలంగాణ సచివాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి కోసం అధికారులు ప్రత్యేక ఛాంబర్‌ను సిద్ధం చేశారు. అరో అంతస్తులో సిఎం ఛాంబర్ ముందు నేమ్ బోర్డు ఏర్పాటు చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 08-12-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
ఏకాదశి పూర్తి, హస్త ఉ.8.53,
వ.సా.5.30-7.13, దు.ఉ.8.38-9.23,
2) మ.12.21-1.06
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం ఉ10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** అవసరాలను పరిగణలోనికి తీసుకుని ఇష్టం లేకపోయినా కొన్ని కార్యక్రమాలను చేపడతారు.

**వృషభం :** చెవి, ముక్కు ,గొంతు సంబంధిత ఇబ్బందులను ఎదుర్కొన వలసి వస్తుంది. దైవదర్శనం.

**మిథునం :** వృత్తి, ఉద్యోగాలపరంగా ఆధిక్యతను కలిగి ఉంటారు. ఉన్నతాధికారుల మెప్పును సాధిస్తారు.

**కర్కాటకం :** కుటుంబ వాతావరణం అనుకూలంగా ఉంటుంది. సంతాన విషయమై సుదీర్ఘ ఆలోచనలు చేస్తారు.

**సింహం :** ప్రజా సంబంధాలు పెంచుకొనడానికి గాను చేసే ప్రయత్నాలు సూత్రప్రాయంగా ఉంటాయి.

**కన్య :** సామాజిక సేవలో పాల్గొని ఔదార్యం కలిగిన వ్యక్తిగా పేరు తెచ్చుకుంటారు. వాహన యోగం.

**తుల :** విద్యార్థులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. బ్యాంక్ లావాదేవీల పైన ప్రత్యేక దృష్టిని సారిస్తారు.

**వృశ్చికం :** బాధ్యతల నిర్వహణలో ఏ మాత్రం వెనుకడుగు వేయకుండా నిబ్బరంగా వ్యవహరిస్తారు.

**ధనుస్సు :** మీరంటే ఇష్టం లేని వారు మిమ్మల్ని నిందారోపణలకు గురి చేస్తారు. వస్తు లాభాలు.

**మకరం :** దైనందిన కార్యక్రమాలలో స్వల్పమైన మార్పులను చేస్తారు. దైవ సందర్శనం చేసుకుంటారు.

**కుంభం :** వివాదాలు, కోపతాపాలతో కాలహరణం కానివ్వకుండా జాగ్రత్తలు తీసుతోగలుగుతారు. ధనలాభం.

**మీనం :** పెట్టుబడులు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి. అపాత్రదానం కూడదన్న సత్యాన్ని తెలుసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోలి, హైదరాబాద్

## కొత్త సర్కార్ కొలువుదీరడంతో..

# బదలీలు షురూ

## సిఎం ముఖ్య కార్యదర్శిగా శేషాద్రి

## ఇంటెలిజెన్స్ డిజిగా శివధర్ రెడ్డి



సిఎం ముఖ్య కార్యదర్శిగా శేషాద్రి



ఇంటెలిజెన్స్ డిజిగా శివధర్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 07 , ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గురువారం కొలువుతీరిన తర్వాత బదలీలు షురూ అయ్యాయి. గత ప్రభుత్వంలో ముఖ్య అధికారులుగా బాధ్యతలు నిర్వహించిన వారిని ప్రభుత్వం తప్పిస్తోంది, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కేసిఆర్ ముఖ్య కార్యదర్శిగా ఉన్న నర్సింగరావును తప్పించి ఆయన స్థానంలో రేవంత్ రెడ్డి ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఎఎస్ అధికారి శేషాద్రిని నియమించారు. సమర్థుడైన అధికారిగా శేషాద్రికి పేరుంది. అందుకే ఆయన సేవలను వినియోగించుకునేందుకు సిఎం తన ముఖ్య అధికారిగా నియమించుకున్నారు. అదే విధంగా ఇంటలిజెన్ ్స డిజిగా బి శివధర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఇద్దరు అధికారుల నియామకాలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒకట్రెండు రోజుల్లో పెద్దయెత్తున బదలీలు ఉండే అవకాశం ఉంది.

# సెక్రటేరియట్‌లో బాధ్యతలు స్వీకారం

అభినందించారు. అనంతరం పోలీసులు బ్యాండ్‌తో స్వాగతం పలుకగా ప్రోటోకాల్ ప్రకారం గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుంచి సచివాలయంలోని 6వ ఫ్లోర్‌కు రేవంత్ రెడ్డి వెళ్లారు. అక్కడ ఆయనను వేద పండితులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సతీమణి గీతతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 6వ అంతస్తులో ముందుగా నిర్ణయించిన ముహూర్తం ప్రకారం 4.46 గంటలకు ముఖ్యమంత్రి చాంబర్‌లో సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. మరోవైపు, తెలంగాణ సచివాలయంలో సందడి వాతావరణం నెలకొంది. ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారం అనంతరం సీఎం హోదాలో రేవంత్ రెడ్డి సచివాలయానికి వస్తున్నారన్న సమాచారంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నేతలు, కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. దీనికి తోడు మంత్రివర్గ సమావేశం కూడా ఉండటంతో మంత్రులకు స్వాగతం పలికేందుకు తరలి వచ్చిన వారి అనుచరులతో సచివాలయంలో సందడి వాతావరణం నెలకొంది. కేబినెట్ సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అనుచరులు స్వాగతం పలికారు. తొలిసారిగా తెలంగాణ సచివాలయంలోకి ప్రవేశించిన చాలా మంది సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. తెలంగాణ సచివాలయానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల రాక సందర్భంగా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

# పాలకులం కాదు.. మీ సేవకులం

ప్రకటించారు.కాంగ్రెస్ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని ధీమాఇచ్చారు. గత పదేళ్ళ నిరంకుశ పాలన చవిచూసిన ప్రజల, అదే విధంగా పదేళ్ళుగా కాంగ్రెస్ జెండాను మోస్తూ కష్టపడిన కార్యకర్తల హృదయాలను స్పృశిస్తూ రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. జై సోనియమ్మ జై సోనియమ్మ అంటూ రేవంత్‌రెడ్డి ప్రసంగం మొదలు పెట్టారు. తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలకు స్వేచ్ఛను ఇవ్వాలని సమాజిక నాయం చేయాలని ఆసిఫాబాద్ నుంచి మొదలు కొని ఆలంపూర్ వరకు ఖమ్మం నుంచి మొదలు కొని కొడంగల్ వరకు సమానమైన అభివృద్ధి చేయాలన్న ఉక్కుసంకల్పంతో సోనియాగాంధీ తెలంగాణ ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు. దశాబ్దకాలంగా తెలంగాణలో ప్రజాస్వామ్యం హత్యకు లోనై మానవ హక్కులకు భంగం కలిగింది. ప్రజల కష్టనష్టాలు చెప్పుకుందామంటే ప్రభుత్వం నుంచి వినేవాళ్ళు లేకుండా పోయారు. నాలుగు కోట్ల ప్రజలు తమ రక్తాన్నిచెమటగ మార్చి కాంగ్రెస్ జెండాలను భుజాలపై మోస్తూ ఇందిరమ్మరాజ్యం తేవడానికి ప్రతినభూనిన ఫలితంగానేడు ఇక్కడకాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసింది. తెలంగాణ రైతాంగం, విద్యార్థులు,నిరుద్యోగులు,ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబల యొక్క ఆకాంక్షలు నెరవేర్చుతామని తెలిపారు. తెలంగాణ ప్రజలకు సామాజిక న్యాయం చేస్తాం అని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంను దేశంలోని మిగితా రాష్ట్రాలతో కాకుండా ప్రపంచంతోనే పోటీ పడేలా అభివృద్దిని ముందుకు తీసుకెళ్ళుతాను. పేదలకు నిస్సహాయులు సహాయకారిగా వుంటూ వారి బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తాను. ఇందిరమ్మరాజ్యంను సోనియాగాంధీ అండతో మల్లికార్జున ఖర్గే ,రాహుల్‌సూచనలతో స్థాపిస్తానని ఆయన హామి ఇచ్చారు. మేం పాలకులం కాదు సేవకులం మీకు సేవచేయడానికి ఈ అవకాశాన్ని మీకు ఈ ప్రాంతం అభివృద్ధికి వినియోగిస్తామని అన్నారు. ఈ రోజు ఈ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి లక్షల మంది కార్యకర్తలు తమ ప్రాణాలను సైతం త్యాగంచేయడానికి సిద్ధమయ్యారు.మువ్వన్నెల జెండాను వదలకుండా పట్టుకున్న ప్రతికార్యకర్తను ఆదుకుంటాం, ప్రియాంక,రాహుల్‌గాంధీ ఇండియా కూటమి పార్టీల నాయకులు ఇందిరమ్మ రాజ్యస్థాపన కోసం ఇక్కడికి వచ్చారని ఆయన తెలిపారు. అమరవీరుల ఆశయాలు కొనసాగించడంతోపాటు ఆ అమరుల కుటుంబాలకు న్యాయం చేయడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుంది. విద్యార్థులకు నిరుద్యోగులకు న్యాయం చేయడానికి ఈరోజు నుంచి ఈ ప్రభుత్వం పనిచేస్తుంది అని ఆయన తెలిపారు. జైకాంగ్రెస్, జైజై కాంగ్రెస్, జై సోనియమ్మ, జై సోనియమ్మ అంటూ తన ప్రసంగం ముగించారు.

# ప్రగతి భవన్ వద్ద ఆంక్షలు ఎత్తివేత

## యుద్ధ ప్రాతిపదికన బారికేడ్లు గ్రిల్స్ తొలగింపు

**హైదరాబాద్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో ప్రగతి భవన్ దగ్గర ఇప్పటి వరకు అమలులో ఉన్న ఆంక్షలు ఎత్తివేశారు. దీంతో పదేళ్లుగా అక్కడ ఉన్న ముళ్ల కంచెలను యుద్ధ ప్రాతిపదికన తొలగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుపై స్పష్టత రాగానే తెలంగాణ సచివాలయం, ప్రగతి భవన్‌లో ఉన్న ఆంక్షలను ఎత్తి వేయడంతో పాటు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు రేవంత్ రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో సచివాలయం, ప్రగతి భవన్ తలుపులు ప్రజల కోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయని ప్రకటించారు. ప్రగతి భవన్ పేరును డా.అంబేద్కర్ ప్రజా భవన్‌గా పేరు మారుస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగా గురువారం సీఎంగా రేవంత ప్రమాణం చేస్తున్న సమయంలోనే ఆదిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. తెలంగాణ ఏర్పాటు తరువాత కేసీఆర్ సీఎంగా ఉన్న సమ యంలో ఆయనఅధికార నివాసమైన ప్రగతిభవన్ ఎదుట దాదాపు ఆరు అడుగుల ఎత్తులో కంచెను ఏర్పాటు చేశారు. ధర్నాలు, ఆందోళనలు అడ్డుకునేందుకు ఈ కంచెను ఏర్పాటు చేశారని అప్పట్లో ప్రతిపక్షాలు, ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రజా భవన్‌కు ప్రజలు ఎప్పుడైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చని సీఎంరేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలోగురువారం పోలీసుల అదేశాలతో సిబ్బంది ఆ కంచెను తొలగించారు. గ్యాస్ కట్టర్లు ఉపయోగించి కార్మికులు దాదాపు రెండు గంటల పాటు శ్రమించిన కార్మికులు ప్రగతి భవన్ ముందున్న బారికేడ్లు, గ్రిల్స్‌ను తొలగించారు.



గురువారం హైదరాబాద్‌లో ప్రగతిభవన్ వద్ద కంచెను తొలగిస్తున్న దృశ్యం

# మంత్రులు.. శాఖలు!

## భట్టి విక్రమార్క-రెవెన్యూ, ఉత్తమ్-హోం శాఖ, శ్రీధర్‌బాబు-ఆర్థికం, తుమ్మల-రోడ్లు భవనాలు, జూపల్లి- పౌర సరఫరాలు, రాజ నర్సింహ-ఆరోగ్య, పొన్నం-బీసీ, సీతక్క-గిరిజన శాఖ, కొండా సురేఖ-స్త్రీ,శిశు సంక్షేమం,వెంకటర్‌రెడ్డి-మున్సిపల్ , పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి-నీటిపారుదల శాఖ

## అధికారికంగా వెల్లడి కాని సమాచారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్7:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ దాదాపు దశాబ్ద కాలం పాటు అధికారం కోసం వేచి చూడాల్సి వచ్చింది. పార్టీని అధికారంలోకి తేవడంలో కీలక పాత్ర పోషించిన రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సిఎంగా ప్రకటించింది. దీంతో గురువారం ఆయన ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రేవంత్ తర్వాత మరో 11 మంది అమాత్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రుల కూర్పులో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన వారికి అధిష్ఠానం పెద్ద పీఠ వేసింది. ఈ క్రమంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క(ఎస్సీ), ఉత్తమ్‌కుమార్‌రెడ్డి(రెడ్డి), జూపల్లి కృష్ణారావు(వెలమ), దామోదర రాజనర్సింహ(ఎస్సీ), దుద్దిళ్ల శ్రీధర్‌బాబు(బ్రాహ్మణ),పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి(రెడ్డి), తుమ్మల నాగేశ్వరరావు(కమ్మ), సీతక్క(ఎస్టీ),కొండా సురేఖ(బీసీ), పొన్నం ప్రభాకర్(బీసీ) మొదలగు వారు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వారికి శాఖల కేటాయింపులు జరిగినట్లు సమాచారం ఉన్నప్పటికీ కేటాయింపును అధికారికంగా ప్రకటించలేదు. భట్టి విక్రమార్క-రెవెన్యూ శాఖ,. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి-హోమ్ శాఖ, శ్రీధర్‌బాబు-ఆర్థిక శాఖ, తుమ్మల నాగేశ్వరరావు-రోడ్లు భవనాల శాఖ, జూపల్లి కృష్ణారావు-పౌర సరఫరాల శాఖ, దామోదర రాజ నర్సింహ-ఆరోగ్య శాఖ, పొన్నం ప్రభాకర్-బీసీ సంక్షేమ శాఖ, సీతక్క-గిరిజన సంక్షేమ శాఖ, కొండా సురేఖ-స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, కోమటిరెడ్డి వెంకటర్‌రెడ్డి-మున్సిపల్ శాఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి-నీటిపారుదల శాఖ కేటాయించారని సమాచారం. ఐటీ శాఖ ఎవరికి ఇస్తున్నారని చర్చోపచర్చలు జరిగాయి. గతంలో ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డికే ఐటీ మంత్రిత్వ శాఖను ఇవ్వవచ్చునని ప్రచారం జరుగుతోంది. శాఖల కేటాయింపు అంశం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఐటీ అంశంలో మంచి పట్టు ఉన్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు ఇవ్వవచ్చునని ప్రచారం కూడా ఉంది. అయితే తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఉండకపోవచ్చునని తెలుస్తోంది.

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
8-12-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 308 పేజీలు : 8+16 వెల : 6.50
ఖమ్మం : fb.com/vaartha

# పాలకులం కాదు.. మీ సేవకులం

## ఇది సామాజిక న్యాయంతో కూడిన ప్రజా ప్రభుత్వం
## ప్రగతిభవన్ గడి ఇనుప కంచెలు బద్దలు కొట్టాం
## ప్రజాదర్బార్ ప్రారంభిస్తున్నాం
## సిఎం రేవంత్ తొలి ప్రసంగం

**హైదరాబాద్.డిసెంబర్7,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలకు ఇవ్వాళే స్వేచ్ఛ లభించిందని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి అన్నారు. ఎల్‌బి స్టేడియంలో ముఖ్యమంత్రిగా గురువారం ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ఆయన ఆయన ప్రజలను ఉద్దేశించి తొలిసారి మట్లాడినారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటుతోనే ఇక అంతటా సమానాభివృద్ధి సాధ్యమవతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆశామాషీగా ఏర్పడిన రాష్ట్రం కాదు పోరాటాలతో త్యాగాలే పునాదులుగా ఏర్పడినదని పదేళ్ళుగా నిరంకుశత్వాన్ని రాష్ట్ర ప్రజలు మౌనంగా భరించారని ఆయన అన్నారు. ఇప్పటికే ప్రగతిభవన్ ముందున్న ఇనుపకంచెలను బద్ద లు కొట్టించాం. సంక్షేమం అభివృద్ధి రాష్ట్రంగా తెలంగాణను తీర్చి దిద్దుతాం. శుక్రవారం ఉదయం 10గంట లకు జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ప్రజాదర్భర్ నిర్వహిస్తాం. మీరదందరు పెద్ద ఎత్తున ఆమోదం తెల పాలని ఆయన కోరారు. తెలంగాణకు పట్టిన చీడ పీడను వదలించాం. మీ బిడ్డగా మీ సోదరుడిగా మీ బాధ్యతలను ఇక నేను నిర్వహిస్తాను. మేం పాలకులంకాదు మీ సేవకులం అని ఆయన ≫2



సిఎం, డిప్యూటీ సిఎంగా ప్రమాణం చేసిన అనంతరం అభివాదం చేస్తున్న రేవంత్, భట్టి

### తెలంగాణ ప్రభుత్వానికి సహకరిస్తాం..



తెలంగాణ సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి అభినందనలు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి సాధ్యమైనంత మద్దతు ఉంటుంది. ప్రజల సంక్షేమానికి సహాయ, సహకారాలు అందిస్తాం.

–ప్రధాని మోడీ

### హామీల అమలు దిశగా పనిచేయాలి..

సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి, మంత్రులుగా ప్రమాణం చేసిన వారందరికి శుభాకాంక్షలు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయాలని ఆకాంక్షిస్తున్నా.

–హరీష్ రావు





ఎల్బీస్టేడియంలో రేవంత్ చేత సిఎంగా ప్రమాణం చేయిస్తున్న గవర్నర్ తమిళిసై

# కొలువు దీరిన కాంగ్రెస్ సర్కార్

## సెక్రటేరియట్‌లో బాధ్యతలు స్వీకారం

### స్వాగతం పలికిన సిఎస్, డిజిపి

**హైదరాబాద్, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరగానే పరిపాలన కార్యక్ర మాలు ప్రారంభమయ్యాయి. గురువారం ఎల్బీ స్టేడియం లో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సీఎం హోదాలో రేవంత్ రెడ్డి తొలిసారిగా తెలంగాణ సచివాలయానికి వెళ్లారు. సాయంత్రం 4.20 గంటలకు సచివాలయానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి శాంతికుమారి, డీజీపీ రవిగుప్త పుష్ప గుచ్ఛం అం దించి ఘనస్వాగతం పలికారు. వారితో పాటు సచివాలయ ఉద్యోగులు,అధికారులు ఆయనను ≫2



సెక్రటేరియట్‌లో సిఎంగా బాధ్యతలు స్వీకరిస్తున్న రేవంత్

## వేలాది ప్రజల సమక్షంలో సిఎంగా రేవంత్ ప్రమాణం
## డిప్యూటీ సిఎం భట్టి సహా 11 మంది మంత్రులు కూడా
## ప్రమాణం చేయించిన గవర్నర్ తమిళిసై
## హాజరైన సోనియా, ఖర్గే, రాహుల్, ప్రియాంక,
## సిద్దరామయ్య, డికె, సుఖ్విందర్‌సింగ్ తదితరులు
## ప్రజల హర్షధ్వానాలతో దద్దరిల్లిన ఎల్బీ స్టేడియం
## పవిత్ర హృదయం సాక్షిగా సీతక్క, ఆంగ్లంలో దామోదర ప్రమాణం

**హైదరాబాద్, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** జనం..ఎటు చూస్తే అటు జనం.. వేలాదిమంది ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు సబ్బండ వర్గాల హర్షధ్వానాలు,కేరింతలు, కాంగ్రెస్ పార్టీజెండాల రెపరెపలు, ఆనందోత్సాహాల మధ్య తెలంగాణ రాష్ట్ర రెండోముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. లాల్ బహదూర్ స్టేడియం (ఎల్‌బి స్టేడియం)లో గురువారం జరిగిన ప్రమాణ స్వీకార కార్య క్రమం అట్టహాసంగా జరిగింది. జనంలోజోష్ నింపిం ది. ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణాన్ని తలపించింది. మహిళలు, యువకులు, వృద్ధులు అనే తారతమ్యం లేకుండా వేలాది మంది ఈ కార్యక్రమానికి రావడంతో స్టేడియం లోప ల, బయట కార్యకర్తలు, ప్రజలతో నిండిపోయింది. స్టేడియం నలువైపుల ఉన్న రోడ్లపై కూడా నిలబడేందుకు కూడా వీలు కానంతగా జనం అశేష సంఖ్యలో తరలి వచ్చారు. రాష్ట్రం నుంచే గాక, ఎపి, కర్నాటక, మహారాష్ట్ర నుంచి కూడా కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చారు. మధ్యాహ్నం ≫2

## అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్?



**వికారాబాద్ - వార్త ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంత్రివర్గ సమీకరణల్లో భాగంగా వికారాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు ప్రతిష్టాత్మకమైన అసెంబ్లీ స్పీకర్ హోదా లభించనుంది. ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ వచ్చినప్పటికీ ఆయన నియామకం లాంఛనప్రాయమే. దీనితో ఆయన వర్గీయుల్లో ఆనందోత్సవాలు వెల్లివిరుస్తున్నాయి. వికారాబాద్ జిల్లా తాండూరు మండలం బెల్కటూరు గ్రామంలో ప్రసాద్‌కుమార్ 1964లో జన్మించారు. దళిత వర్గం ఎస్సీ మాలకు చెందిన ప్రసాద్‌కుమార్ ఇంటర్మీడియట్ వరకు చదువుకుని 1999 నుంచి 2003 వరకు మర్పల్లి ఎంపిపిగా కొనసాగారు. 2008 ఉప ఎన్నికలలోను, 2009లో జరిగిన సాధారణ ఎన్నికల్లో వికారాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై విజయం సాధించారు. 2012లో ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కేబినెట్‌లో చేనేత. జౌళి శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2014, 12018 ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. 2022లో డిసెంబరు 10న తెలంగాణ ప్రదేశ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో మళ్లీ వికారాబాద్ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కాంగ్రెస్ సర్కార్‌లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో 11 మంది ప్రమాణస్వీకారం చేశారు. గడ్డం ప్రసాద్‌కుమార్‌కు కూడా మంత్రి పదవి లభిస్తుందని ముందు నుంచే ఊహాగానాలు వెలువడ్డాయి. దానికి అనుగుణంగానే స్పీకర్ పదవిలో కొనసాగే అవకాశాన్ని రేవంత్‌రెడ్డి ఇచ్చారు. గడ్డం ప్రసాద్‌కుమార్ స్పీకర్ ఎన్నిక లాంఛనప్రాయంగా జరగాల్సి ఉంది.

## ప్రభాకర్‌రావు రాజీనామా ఆమోదించొద్దు: ముఖ్యమంత్రి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్7:** తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎంగా మల్లు భట్టి విక్రమార్కతో పాటు 11 మంది మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత సాయంత్రం సిఎం హోదాలో తొలిసారి సచివాలయానికి రేవంత్ చేరుకున్నారు. ఆయన అధ్యక్షథణ రాష్ట్ర సచివాలయంలో తొలి కేబినెట్ సమావేశం జరిగింది.సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కేబినెట్ సమావేశం హాట్ హాట్‌గా జరిగినట్లు సమాచారం. ముఖ్యంగా విద్యుత్ శాఖపై సీరియస్ సమీక్ష జరిగినట్లు తెలిసింది. విద్యుత్ శాఖ ముఖ్యకార్యదర్శిపై సిఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారని తెలుస్తోంది. విద్యుత్ శాఖలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను దాచి పెట్టడంపై సిఎం సీరియస్ అయ్యారు. విద్యుత్ సంక్షోభం తెచ్చేలా కుట్ర జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కెసిఆర్ కుట్ర చేశారని సిఎం రేవంత్ ఆరోపించినట్లు సమాచారం. విద్యుత్ శాఖలో ఇప్పటి వరకు రూ. 85వేల కోట్ల అప్పు ఉన్నట్లు సిఎంకు అధికారులు సమాచారం ఇచ్చారు. దీంతో ఆగ్రహంతో ఉన్న సిఎం రేవంత్ ≫2



సెక్రటేరియట్‌లో గురువారం జరిగిన తొలి కేబినెట్ సమావేశంలో పాల్గొన్న కొత్త మంత్రులు

# రేపటి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

## రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం రూ.10లక్షలకు పెంపు
## రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై శ్వేతపత్రం ఇస్తాం
## సాగుకు, పరిశ్రమలకు 24 గంటలు కరెంట్
## 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై త్వరలో నిర్ణయం
## రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు
### తొలికేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్



కేబినెట్ భేటీలో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్7:** కాంగ్రెస్ అగ్రనేతి సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా డిసెంబర్ 9 నుంచి రెండు గ్యారం టీలను అమలు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటిం చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ తొలి భేటీ ముగిసిన అనంతరం మంత్రి మీడియాతో కేబినెట్ నిర్ణయాలను మీడి యాకు వివరించారు. రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సాయాన్ని రూ.10లక్షల వరకు పెంపు హామీలను సోనియా పుట్టిన రోజు సందర్భంగా అమల్లోకి తీసుకొస్తామని వెల్లడించారు. మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం,రాజీవ్ ఆరోగ్య శ్రీలో భాగంగా పది లక్షల వరకూ పెంపు గ్యారంటీలను ముందుగా అమలు చేయాలని నిర్ణయించామని ఆయన తెలిపారు. ఈ రెండు గ్యారంటీలపై ఆయా శాఖల అధికారులతో శుక్ర వారం సిఎం మరోసారి చర్చిస్తారని వెల్లడించారు. సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా డిసెంబర్ 9 నుంచి ఆ ఒరెండు గ్యారంటీలను అమలు చేయాలని నిర్ణయించినట్లు శ్రీధర్‌బాబు తెలిపారు. 2014 నుంచి 2023 డిసెంబర్ 7 వరకు ఏ శాఖలో ఎన్ని నిధులు ఖర్చు పెట్టారు. దేనికి ఖర్చు చేశారు. వాటి ప్రయోజనాలు ప్రజలకు ఎంత వరకు చేరవయ్యాయనే దానిపై శ్వేతపత్రం విడుదల చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తెలంగాణ ప్రజలకు తెలియజేసే విధంగా అన్ని వివరాలతో కూడిన అన్ని అంశాలు తెలి యజేయాలని అధికారులను కోరామని తెలిపారు. ఆరుగ్యారంటీలకు సంబంధిం చి మంత్రివర్గ భేటీలో సుదీర్ఘంగా చర్చించామన్నారు. ప్రతిగ్యారంటీ విషయంలో సుదీర్ఘంగా చర్చ జరుగుతుందని, అందులో భాగంగా తొలుత రెండు గ్యారంటీ లను అమలు చేయాలని నిర్ణయించామన్నారు. శుక్రవారం ఆయా శాఖల అధికారులతో చర్చించి 9వ తేదీన వాటిని అమలు చేసే కార్యక్రమ చేపడతామన్నారు. దీనికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ≫7

## ఆరు గ్యారంటీలపై తొలి సంతకం

### దివ్యాంగురాలు రజని నియామక పత్రంపై రెండో సంతకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్7:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనుముల రేవంత్‌రెడ్డి తొలి సంతకం ఆరు గ్యారంటీల అమలుకు సంబంధించిన ఫైల్‌పై సంతకం చేశారు. ఆరు గ్యారెంటీల ఫైలుపై సంతకం చేసిన అనంతరం దివ్యాంగురాలు రజిని నియామక పత్రంపై రెండో సంతకం చేశారు. ఎల్బీస్టేడియంలో జరిగిన బహిరంగ సభలో ముందుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనం తరం తొలి సంతకం ఆరు గ్యారెంటీలపైనే చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఇవే... మహాలక్ష్మి పథకం-మహిళకు ప్రతి నెలా రూ.2500తో పాటు రూ.500కేగ్యాస్ సిలిం డర్,ఆర్టీసీ బస్సులో ఉచితప్రయాణం కల్పిం చేలా దీనిని రూపొందించారు. రైతు భరో సా-ముఖ్యంగా రైతులకు లబ్ది చేకూర్చేందుకు రైతులు,కౌలు రైతులకు ప్రతి ఏటా రూ.15,000,వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12,000 తమ ఖాతాల్లో జమ చేసేలా గ్యారెంటీని ఏర్పాటు చేసింది. దీంతో పాటు వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించింది. గృహ జ్యోతి పథకం- తెలంగాణ కోసం పోరాడిన వారికి 200 గజాల ఇంటి స్థలం ఇస్తామన్నారు. అలాగే 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం-ఇళ్లు నిర్మించుకంటామనే ప్రతి పేదవాడికి రూ.5లక్షల ఆర్థిక సాయం చేయనున్నట్లు తెలిపారు. యువ వికాసం- యువతీ,యువకులకు ఆకర్శించే ప్రయత్నం చేశారు. విద్యార్థులకు రూ.5లక్షలతో విద్యా భరోసా కార్డు అందజేస్తామన్నారు. దీని ద్వారా కాలేజీ విద్య పూర్తి ≫7

వార్త

మనిషి మనసులో మెరుస్తున్న లక్షణాలు అనేకం ఉన్నాయి. వాటిలో విచక్షణ కన్నా ఉపయోగకరమైంది మరొకటి లేదు.

-ఎడిసన్

# సూత్రధారులే మూలం!

ఎన్ని చట్టాలు చేసినా ఎంతమంది అధికారులను నియమించినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎర్రచందనం తరలిపోతూనే ఉంది. పట్టుబడిన స్మగ్లర్లపై కేసు నమోదు చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. కొన్ని సందర్భాల్లో కాల్పులకు వెనుకాడదంలేదు. అయినా ఇవేమీ ఈ స్మగ్లింగ్‌ను కనీసం నియంత్రించలేకపోతున్నాయి. అరుదైన ఎర్రచందనం వృక్షసంపదను కాపాడేందుకు ప్రత్యేక ట్రాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. అవసరమైన హంగులన్నీ కల్పించారు. ప్రాణాలకు తెగించి ఆ సిబ్బంది కూడా రాత్రింబవళ్లు శక్తిమేరకు ఎర్రచందనాన్ని కాపాడేందుకు కృషి చేస్తూనే ఉన్నారు. ఏకంగా పదుల సంఖ్యలో స్మగ్లర్లు ట్రాస్క్‌ఫోర్స్ సిబ్బంది చేతిలో మరణించినా ఏమాత్రం వెరవడం లేదు. అప్పుడప్పుడు తాత్కాలికంగా ఇది ఆగినట్లు కన్పించినా ఏదో ఒక దారిలో కళ్లుగప్పి తరలిపోతూనే ఉంది. ఇటీవల దాడుల్లో బయటపడుతున్న కోట్లాది రూపాయల విలువైన ఎర్రచందనం దుంగలు పట్టుబడుతున్న స్మగ్లర్లు ఈ విషయాన్ని చెప్పకనే చెబుతున్నాయి. గత నెలలో కూడా పెద్ద ఎత్తున ఎర్రచందనందుంగలు పట్టుబడ్డాయి. వాస్తవంగా చూస్తే స్మగ్లింగ్ అవుతున్న ఎర్రచందనం వృక్షసంపదలో పట్టుబడుతున్నది పదిశాతం కూడా ఉండకపోవచ్చునని అంచనాలు వెలువడుతున్నాయి. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా అత్యంత విలువైన ఈ వృక్షసంపద ఏదో ఒకదారిలో కళ్లుగప్పి తరలిపోతూనే ఉంది. అయితే పొట్టకూటికోసం నాలుగు కూలిడబ్బుల ఆశతో ఎర్రచందనం చెట్లను కూలగొట్టి రవాణాచేస్తున్న తమిళనాడుకు చెందిన కూలీలే పట్టుబడుతున్నారు తప్ప వారివెనుక ఉన్న పెద్దల హస్తం వెలుగుచూడడం లేదు. కానీ ఆప్రాంతంలో ఎవరిని అడిగినా ఈ ఎర్రచందం స్మగ్లింగ్ వెనుకపాత్ర ఎవరికి ఉందో కథలుకథలుగా చెప్తున్నారు. అయినా ఆవైపు దృష్టి సారించకుండా మూలాల్లోకి వెళ్లకుండా ఈ అక్రమ స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు ప్రయత్నాలుచేయడం ప్రయోజనం లేకుండాపోతున్నది. ఆంధ్రప్రదేశ్, కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశంజిల్లాల్లో మాత్రమే ఈ ఎర్రచందనం వృక్షాలు విస్తరించి ఉన్నాయి. వీటిని 1973లో అరుదైన వృక్షజాతుల జాబితా సైట్స్ (కన్వెన్షన్‌ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఎన్‌డేంజర్డ్ స్పైసీస్)లోకి చేర్చారు. దీనివల్ల ఎర్రచందనం దుంగల ఎగుమతిపై నిషేధం అమలులోకివచ్చింది. కొన్ని ప్రాంతాల్లోనే పరిమితంగా ఉన్న ఈవృక్షాలను సంరక్షించేందుకు వెసులుబాటు కల్పించారు. వాస్తవంగా చూస్తే ఈ ఎర్రచందనానికి దేశంలో పెద్దగా గిరాకీ లేదు. మార్కెట్ కూడా లేదనిచెప్పాలి. కానీ చైనా, జపాన్ దేశాల్లో మాత్రం ఊహించనిరీతిలో డిమాండ్ ఉంది. అది అంతకంతకు పెరుగుతుండడంతో కోట్లాది రూపాయల ఆదాయం వస్తుండడంతోఎర్రచందనం దుంగలను స్మగ్లర్లు అక్రమంగా విదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సముద్ర మార్గాల ద్వారా దేశసరిహద్దులు దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్తకొత్త వ్యూహాలను అనుసరిస్తున్నారు. అయితే వ్యవసాయోత్పత్తుల పేరుతో బోగస్ అనుమతులు కూడా పొందుతున్నారు. చెన్నై, ముంబయి, కొచ్చిన్ తదితర రేవుల నుండి ఒడలమార్గం ద్వారా తరలిపోతున్నది. రోడ్డుమార్గాలను కూడా వదిలిపెట్టడం లేదు. అంచలంచెలుగా ఢిల్లీ, ఛండీగఢ్‌లోని గోదాముల్లోకి చేర్చి ఒక వ్యూహం ప్రకారం నేపాల్‌కు తరలిస్తున్నారు. అక్కడి నుండి చైనాకు రవాణా చేస్తున్నారు. అయితే ఈచెట్లు కేవలం శేషాచలం, ఎలుగొండల అడవుల్లో మాత్రమే పెరగడానికి కారణాలు ఏవో ఇప్పటికీ మనశాస్త్రజ్ఞులు కనుగొనలేకపోతున్నారు. కొన్నివందల సంవత్సరాలుగాశాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతున్నా తెలియడంలేదు. పదిహేడు వందల సంవత్సరంలో బ్రిటీష్ శాస్త్రవేత్తలు ఎర్రచందనం మొక్కలనుదేశంలోని వివిధ ప్రాంతాలకేకాక తమ దేశానికి కూడా తీసుకువెళ్లి పెంచేందుకు ప్రయత్నంచేశారు. పరీక్షలు జరిపారు. అక్కడ సత్ఫలితాలు ఇవ్వలేదు. చెట్లు పెరగలేదు. పెరిగినా అందులో కావాల్సిన నాణ్యత లభించడం లేదు. ఈ చెట్లకు ఇంతవిలువ ఎందుకు వస్తుంది? ఎందుకు ఉపయోగిస్తున్నారు? అన్నప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానం లేదు. సంగీత పరికరాలకు, ఆటంబాంబుల కోసం జపాన్ వీటిని కొంటున్నదని ప్రచారం జరిగినా ఆతర్వాత అది సరికాదని బయటపడింది. అణుఇంధనం తయారీలోనూ, శృంగారసామర్థ్యం పెంచే మందుల్లోనూ వీటిని వాడుతున్నారని ఊహాగానాలు వెలువడ్డాయి. జపాన్‌కానీ, చైనాకానీ వీటిని తాముఎందుకు కొంటున్నారో? ఎందుకు ఉపయోగిస్తున్నారో అనేది ఏమాత్రం బయటపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. అంతర్జాతీయ బయోడైవర్సిటీ సంస్థ అంచనాప్రకారం ఒక టన్ను ఎర్రచందనం ఏడెనిమిది కోట్ల రూపాయల వరకు ఉంటుందని చెప్తారు. అందుకే రాయలసీమలోని మాఫీయా ముఠాలు, కొందరు ఫ్యాక్షన్ నేతలు ఇంకొందరు రాజకీయవాదులు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను తమ వ్యాపకంగా మార్చుకున్నారు. చట్టాల్లోని లొసుగులు కూడా స్మగ్లర్లపాలిట వరాలుగా మారుతున్నాయి. మరొకపక్క కేవలం ఎర్రచందనంఅక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రత్యేకంగా తిరుపతి కేంద్రంగా ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ విభాగం రకరకాల సమస్యలతో కుదేలవుతూ నామమాత్రంగా మిగిలిపోయింది. ప్రారంభం దశలో ఇచ్చిన ప్రాధాన్యత నేడు కన్పించడం లేదు. ఇప్పటికైనా పాలకులు అరుదైన ఈ వృక్షసంపదను సంరక్షించేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. ప్రధానంగా పాత్రధారులైన కూలీలతో కేసులను ముగించకుండా సూత్రధారులను వెలికితీసి శిక్షలు వేయించగలిగితే ఈ స్మగ్లింగ్ ఆగే అవకాశాలున్నాయి.

సర్వశక్తినీలో నిగూఢమై ఉంది,
నీవు ఏదైనా చేయగలవు,
అన్నీ చేయగలవు.



స్వామి వివేకానంద

పరిశుద్ధ హృదయం నుండి
వెలువడిన మాట ఎప్పటికీ
నిష్ఫలం కాదు.



గాంధీజీ

# ప్రజావాక్కు



## ఉపాధి హామీ కల్పించాలి

ఉపాధిహామీ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇప్పుడు కేంద్రం ఆధీనంలోని ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్‌లో వ్యక్తిగత చేపల చెరువులను తీసుకునే సదుపాయం లేకుండా ఉంది. ఉపాధిహామీలో తీసుకురావాల్సిన మార్పుల గురించి నియమించిన ప్రొఫెసర్ అశోక్ పంకజ్ కమిటీ ఈ రకమైనమార్పులు సూచించాల్సిన అవసరండుంది. అంతే కాదు ఉపాధిహామీని పూలసాగుకు కూడా విస్తరించాల్సిన అవసరండున్నది. ఈ రెండు సూచనలు తెలంగాణ మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ లాంటి ల్యాండ్ స్టేట్స్‌కి ఉపయోగకరంగా ఉండడంతోపాటు చేపల ఉత్పత్తి పెరిగి రాష్ట్ర జిడిపిలో మృత్యరంగం వాటా పెరుగుతుంది. కాబట్టి ఆదిశగా చర్యలు తీసుకోవాలి.

-భారత్ అవినాష్, జనగామ

## బస్సుల సంఖ్యను పెంచాలి

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రతి డిపోకు కొత్త బస్సులను మంజూరు చేయాలి. ఇప్పటికీ చాలా బస్సుల కాలం చెల్లిపోయింది. పాతకాలం చెల్లిన బస్సులలో ప్రయాణం చేయాలంటే ప్రయాణికులకు ప్రాణంపైకి వస్తుంది. కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులను ప్రవేశపెడితే ప్రయాణికులు సౌకర్యవంత ప్రయాణం చేస్తారు. అలాగే ప్రతి డిపోకు కొన్ని నూతన బస్సులను మంజూరు చేస్తే వివిధ పనులలో నిమిత్తం సుదూర ప్రాంతాలకు వెళ్లి వారు సకాలంలో తమ సొంత ఊరికి చేరుకుంటారు.

-అరుణసాగర్, జోగుళాంబ గద్వాల

## చర్యలు తీసుకోవాలి

సమాజంలో అక్రమాలు, అవినీతి వంటి పనులు జరగకుండాచూడాల్సిన పోలీసుఅధికారులే అక్రమాలకు పాల్పడితే ఇక సమాజంలో ఉంటున్న ప్రజలు వారికి జరుగుతున్న అన్యాయాలను ఎవరితో చెప్పుకోవాలి. పోలీసు వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో అన్ని పోలీసు స్టేషన్‌లలో సరైన సదుపాయాలు కల్పించింది. కానీ పోలీసు అధికారులు మాత్రం విధి నిర్వహణలో చేతివాటం ప్రదర్శిస్తున్నారు. దీంతో సామాన్య ప్రజలకు న్యాయం జరగడం లేదు.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## ఆహార సంక్షోభాన్ని నివారించాలి

రెండేళ్ల క్రితం వచ్చిన కొవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని గడగడలాడించింది. అయితే ఇటువంటివి వందేళ్లకోసారి అవకాశం ఉంటుంది. దీనికంటే భయంకరమైన ఆకలి దారిద్ర్యం పెరుగుతున్న జనాభా, తగ్గుతున్న వ్యవసాయం తదితర కారణాల్లో రోజు రోజుకూ ఆహారపు కొరత పెరుగుతుంది. ప్రపంచంలో ఆకలితో ఉన్నవారిలో 60శాతంమంది మహిళలే ఉన్నారు. ప్రతి సంవత్సరం దాదాపు 20 మిలియన్ల మంది పిల్లలు తక్కువ బరువుతో పుడుతున్నారు ఇందులో కూడా 96.5 శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఉన్నారు. జనాభా 2050 నాటికి ప్రపంచ జనాభా 9.6బిలియన్లకు చేరుకుంటుందని అంచనా. ఈ పరిస్థితుల్లో ఆహార ఉత్పత్తిని పెంచడం అంటే తక్కువ ప్రాంతంలో ఎక్కువ ఆహారాన్ని ఉత్పిత్తి చేసి కొంతలో కొంత ఆహార సంక్షోభాన్ని నివారించవచ్చు.

-యం.ప్రదీప్, తిరువూరు

## ప్రశ్నార్థకంగా మహిళల భద్రత

ఈమధ్యకాలంలో కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా నిలుస్తున్నాయి. ఒక విధం గా చెప్పాలంటే ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అమానుష దుర్ఘటనలు, లైంగిక వేధింపులు చూస్తుంటే కేంద్ర, రాష్ట్ర వ్యాప్తంగా మహిళల భద్రత ఇక ప్రశ్నార్థకమేనా అనే అనుమానం పెనుభూతమవుతుంది. ప్రతి ఒక్కరు మహిళలపై జరుగుతున్న అమానుష అత్యాచారాలు, లైంగిక దాడులను నియంత్రించే విషయంలో తమవంతుగా భాగస్వాములై మహిళల మానప్రాణాలకు రక్షణగా నిలవాలి.

-బి.మధు, నంద్యాలజిల్లా

## అతివేగం పనికిరాదు

వాహనదారులు అతివేగంగా డ్రైవింగ్ చేయడం వలన అనర్థాలు అనుకోని సంఘటనలు జరుగుతున్నాయి. మరీ ముఖ్యంగా మైనర్ బాలురు రోడ్లపై విపరీతమైన వేగంతో వెళ్తున్నారు. నగరాలు, పట్టణాలతోపాటుగా పెద్దపెద్ద గ్రామాల్లో కూడా మండల కేంద్రాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి. విద్య, వైద్య, వ్యాపారసంస్థలు, కార్యాలయాలు, దేవాలయాలప్రాంతాల్లో ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి.

-ఇ.వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# తుఫాన్ నష్టానికి కారకులెవరు?

**మిచాంగ్ తుఫాన్‌సృష్టించిన బీభత్సాన్ని దృష్టిలో పెట్టుకుని పంట నష్టపోయిన రైతాంగానికి, గుర్తించిన నష్టం మేర పూర్తి నష్టపరిహారం ఇవ్వాలని, రెండవ పంటకు విత్తనాలు ఉచి తంగా ఇవ్వాలని, తడిసిన ధాన్యాన్ని ఎటువంటి ఆంక్షలు, నిబంధనలు పెట్టకుండా మద్దతు ధరఇచ్చి ప్రభుత్వ సంస్థలే కొనుగోలు చేయాలని, ఇళ్లుపడిపోయిన వారికి 50వేలు ఉచిత సహాయం అందించాలని, గ్రామీణ, పట్టణపేదలకు 10వేల ఆర్థికసహాయం, నెలరోజులకు సరిపడా నిత్యావసర వస్తువులు ఇవ్వాలని రైతాంగం, గ్రామీణ, పట్టణ పేదలు సమైక్యంగా ఉద్యమించాలి.**

బొల్లిముంత సాంబశివరావు

మిచాంగ్ తుఫాన్ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలను అతలాకుతలం చేసింది. అనేక ప్రాంతాలు జలమయమైనాయి. లక్షలాది ఎకరాల్లో పంటనష్టం జరిగింది. చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. ఇళ్లలోకి వర్షపు నీరుచేరింది. కొన్ని ప్రాంతాల్లో రాకపోకలు ఆగిపోయాయి. తుఫాన్‌ల వల్ల రెండు రాష్ట్రాల్లో తీవ్రమైన నష్టం జరిగింది. రెండు రాష్ట్రాలు ప్రతి సంవత్సరం తుఫాన్ తాకిడికి గురవుతున్నాయి. భారతదేశ తీరప్రాంతం, ప్రపంచంలోనే ఎక్కువగా తుఫాన్‌ల తాకిడి కలిగిన ప్రాంతంగా గుర్తింపు పొందింది. ప్రపంచంలో యేటా సంభవించే తుఫాన్లలో ఎనిమిది శాతం భారతదేశంలోనే సంభవిస్తున్నాయి. ఎక్కువగా అక్టోబరు, డిసెంబర్‌లలో వస్తున్నాయి. భారతదేశం మొత్తం వైశాల్యంలో ఎనిమిది శాతం ప్రాంతానికి తుఫాన్‌ల ముప్పు పొంచి ఉంది. విపత్తుల కారణంగా భారతదేశ జీడిపిలో రెండు నుంచి 2.5శాతం నష్టం జరుగుతున్నట్లు ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. ప్రపంచంలో అత్యంత విపత్తుల ముప్పు కలిగిన మొదటి పదిదేశాల్లో భారతదేశం ఒకటి. దేశంలో అనేక తీవ్ర తుఫాన్లు సంభవించాయి. 1970లో పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్‌లో వచ్చిన తుఫాన్‌ల తాకిడికి ఐదు లక్షల మంది మరణించారు. 1977 నవంబరులో వచ్చిన దివిసీమ ఉప్పెనలో 9,941 మంది మరణించారు. 34 లక్షల మందిపైగా నిరాశ్రయులైనారు. 33,35,000 ఎకరాల్లో పంటనష్టం జరిగింది. 1999ల సంభవించిన సూపర్సైక్లోన్లో 10వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ఒడిశాలోనే ఆ తర్వాత వచ్చిన ఫైలిన్‌తుఫాన్ ఒక్క ఒడిశా రాష్ట్రంలోని 18 జిల్లాల్లో కోటి 33 లక్షల మందిపై ప్రభావం చూపింది. తుఫాన్ సృష్టించిన వరదల్లో రెండు లక్షలకుపైగా ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. 4,200 కోట్లు నష్టం సంభవించింది. ఆంధ్రప్రదేశ్, ఒడిశాలో 5.5 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించబడ్డారు. 2013 మే నుంచి సెప్టెంబర్ మధ్యలో తూర్పు తీరంలో ఐదుసార్లు తుఫాన్లు సంభవించాయి. అవి మహాసేన (1913మే), ఫైలిన్ (2013 అక్టోబరు) హెలెన్ (2013 నవంబరు) కెహర్ (2013 నవంబర్) మాది (2013 డిసెంబర్). 2019-2023 మధ్య కూడా అనేక తుఫాన్లు సంభవించాయి. 2021లో రెండు తుఫాన్లు సంభవించాయి. మొదటిది తాక్టే తుఫాన్, రెండవది తీవ్ర తుఫాన్, దీనివలన గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటకలలో ఆస్తినష్టంతో పాటు ప్రాణనష్టాన్ని కలిగించింది. 2022లో సంభవించిన అసిని తుఫాన్ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో తీవ్ర నష్టం సృష్టించింది. ఈ సంవత్సరంలోనే జావద్, తాక్టే, చిత్రంగ్, మాండేస్తు తుఫాన్లు సంభవించాయి. ఆంధ్రప్రదేశ్‌లో 2014లో వచ్చిన సరిహద్దు తుఫాన్ విశాఖ, విజయనగరం జిల్లాల్లో బీభత్సం సృష్టించింది. ఈ తుఫాన్‌ల వలన కైలాస్గిరి కొండపూర్తిగా పాడైంది. వరిపంట నీట మునిగింది. విశాఖలో 18వేలు, విజయనగరంలో 20వేలు కరెంటు స్తంభాలు నేలకొరిగాయి. బొప్పాయి, అరటితోటలు పడిపోయాయి. పరిశ్రమలకు వెయ్యి కోట్లు నష్టం జరిగింది. వేలాది ఇళ్లు కూలిపోయాయి. మంచినీటి కోసం ప్రజలు అల్లాడిపోయారు. తిత్లీ తుఫాన్ శ్రీకాకుళం జిల్లాను అతలాకుతలం చేసింది. ఇప్పుడు మిచాంగ్ తుఫాన్. దేశంలో, రాష్ట్రంలో తుఫాన్లు, వరదలు వలన సంభవిస్తున్న నష్టాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై తీవ్ర విమర్శలు రావడంతో, తుఫాన్లను ఎదుర్కోవడానికి కొన్ని చర్యలు తీసుకుంది. 2009-10లో జాతీయ తుఫాను ముప్పు ఉపశమన ప్రాజెక్టు కేంద్రహోంమంత్రిత్వశాఖ ప్రారంభించి దాన్ని ఐదు సంవత్సరాలు కొనసాగిస్తానని ప్రకటించింది. సముద్ర తీరగ్రామాల్లో తుఫాన్ కల్టర్లు నిర్మించింది.



తీర ప్రాంతంలో పక్కా గృహాలు నిర్మిస్తున్నట్లు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలద్వారా తన ఏజెంట్లను ఏర్పాటు చేసుకున్నది. ప్రజలను తనచుట్టు తిప్పుకుంది. సహాయ చర్యల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం, దేశంలోని అనేకరాష్ట్రాల్లో అనేక తుఫాన్లు సంభవించాయి. సంభవిస్తూనే ఉన్నాయి. ప్రతి తుఫాన్‌లోనూ వేలాది కోట్ల ఆస్తి నష్టం జరుగుతూనే ఉంది. రాష్ట్రాలు తుఫాన్ సహాయక చర్యల నిమిత్తం కేంద్రాన్ని సహాయం కోరుతూనే ఉంది. నష్ట అంచనాని కేంద్ర బృందాలు వస్తూనే ఉన్నాయి. నివేదికలు ఇస్తూనే ఉన్నాయి. కేంద్రం మాత్రం రాష్ట్రాలు కోరినదాంట్లో పావువంతు కూడా నిధులు ప్రకటించలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు తుఫాన్ సందర్భంగా కన్నీటి తుడుపుకు కూడా సరిపోని సహాయం చేసి చేతులు దులుపుకుంటున్నాయి. తుఫాన్‌బాధితులు పడరాని పాట్లుపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో హుదూద్ తుఫాన్‌వల్ల 10వేలకోట్లు నష్టం జరిగితే మోడీప్రభుత్వం వెయ్యి కోట్లు ప్రకటించి 630కోట్లు మాత్రమే ఇచ్చింది. తన ఖజానా నుండి డబ్బులు తీయకుండా కేంద్రం ఇచ్చిన నిధులతోనే చంద్రబాబు ప్రభుత్వం సరిపెట్టింది. తిత్లీ తుఫాన్ సహాయక చర్యలకు మోడీ ప్రభుత్వం ఎటువంటి సహాయం చేయలేదు. 2021లో భారీ వర్షాల వలన వరదలకు సంబంధించి లక్షలాది ఎకరాల్లో పంటనష్టంతోపాటు వేలాది ఇళ్లు కూలిపోయాయి. వేలకోట్లలో నష్టం జరిగింది. సహాయక చర్యల కోసం కేంద్రం నిధుల కేటాయింపు నిరుత్సాహానికి గురి చేసింది. ఇప్పుడు జరిగిన మిచాంగ్ తుఫాన్‌వల్ల పంట నష్టం వేలకోట్లలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం 600 కోట్ల తక్షణ సహాయం కోరింది. కేంద్రం నుంచి ఇంకా ఎటువంటిస్పందన రాలేదు. జగన్ ప్రభుత్వం కూలిపోయిన ఇండ్లకు తక్షణ సహాయం 10వేలు, పునరావాసం నుంచి వెళ్లేవారికి 2,500 రూపాయలతోపాటు 25 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు ఇస్తున్నట్లు ప్రకటించింది. పంటనష్ట అంచనాకు తక్షణమే చేపడతామని ప్రకటించింది. ఇది రైతాంగానికి ఏమాత్రం ఊరట కల్పించదు. రాష్ట్రాల్లో బలమైన తుఫాన్ హెచ్చరికల కేంద్రాలు ఉన్నాయని చెప్పుకుంటున్న దేశీయ పాలకులు తుఫాన్ల నష్టాలను ఎందుకు తగ్గించలేకపోతున్నారు. ప్రకృతి దయాదాక్షిణ్యాలకే ప్రజలను ఎందుకు వదిలిపెడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి సంవత్సరం తుఫాన్లు, భారీ వర్షాల వలన పంటనష్టం, ఆస్తినష్టం జరుగుతూనే ఉంది. ప్రకృతి వైపరీత్యాలను నివారించడం సాధ్యంకానప్పటికీ నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చు. భారీ వర్షాలు, వరదల వలన వచ్చే నీటిని నదుల్లో నిల్వ చేసే విధంగా ప్రాజెక్టులు, రిజర్వాయర్లు నిర్మించడం, చెరువులకు మళ్లించడం వలన పంట, ఆస్తి నష్టాలను తగ్గించవచ్చు. మడ అడవుల అభివృద్ధి చేయడం ద్వారా తుఫాన్‌ఉధృతి తగ్గి నష్టం తగ్గే అవకాశం ఉంది. ప్రభుత్వం మాత్రం అలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రాజెక్టులు శంకుస్థాపనలకు, అరకొర పనులకు మాత్రమే రాష్ట్రంలో ప్రాజెక్టులు పరిమితమైనాయి. అనేక గ్రామాల చెరువులు ఆక్రమణకు గురై వాటి రూపం కోల్పోయాయి. అనేక పెద్ద చెరువులు పూడికలతో నిండిపోయి ఉన్నాయి. వీటి ఆక్రమణకు బడాబాబులు కుట్ర పన్నుతున్నారు. పాలకులు ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే, చెరువులను కాపాడి ఉంటే తుఫాన్, వరద నష్టాలు చాలా వరకు తగ్గేవి. అందువలన తుఫాన్ల వలన సంభవించే భారీ నష్టాలకు పాలకులే కారణం. ప్రస్తుత మిచాంగ్ భారీ నష్టానికి కూడా రాష్ట్రప్రభుత్వాలే కారణం. మిచాంగ్ తుఫాన్ సృష్టించిన బీభత్సాన్ని దృష్టిలో పెట్టుకుని పంట నష్టపోయిన రైతాంగానికి, గుర్తించిన నష్టం మేర పూర్తి నష్టపరిహారం ఇవ్వాలని, రెండవ పంటకు విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని, తడిసిన ధాన్యాన్ని ఎటువంటి ఆంక్షలు, నిబంధనలు పెట్టకుండా మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వ సంస్థలే కొనుగోలు చేయాలని, ఇళ్లుపడిపోయిన వారికి 50వేలు ఉచితసహాయం అందించాలని, గ్రామీణ, పట్టణ పేదలకు 10వేల ఆర్థికసహాయం, నెల రోజులకు సరిపడా నిత్యావసర వస్తువులు ఇవ్వాలని రైతాంగం, గ్రామీణ, పట్టణ పేదలు సమైక్యంగా ఉద్యమించాలి. •

# జనాభా కొరతలో రష్యా, ఉత్తరకొరియా

కనుమ ఎల్లారెడ్డి

రెండు అగ్ర దేశాలు జనాభా లేమితో కనిపిస్తున్నాయి. ఈదిశలో రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ తమ దేశప్రజలకు ఎక్కువ మంది పిల్లలను కనాలని పిలుపు నిచ్చారు. గతంలో రష్యాలో మహిళలు ఎక్కువ మంది పిల్లలను కంటే ఓ బిరుదు ఇచ్చేది. ప్రస్తుతం ఉక్రెయిన్‌తో యుద్ధంలో తలమునకలుగా ఉన్న రష్యాలో జనాభా గణనీయంగా తగ్గిపోయిందని, దేశ జనాభా పెంచుకోవాలనే తలంపు రష్యాలో బలంగా కనిపిస్తోందని భోగట్టా. పిల్లలు ఉంటే దేశ రక్షణకు, భద్రతకు ముప్పు ఉండదు అని పుతిన్ అభిప్రాయంగా ఉంది. అదే అనుసరిస్తోంది ఉత్తర కొరియా. ఉత్తర కొరియాలో గత పది సంవత్సరాలుగా జనాభా రేటు తీవ్రంగా తగ్గిపోయిందని, పొరుగు దేశం దక్షిణ కొరియా చెబుతోంది. దీనికి స్పందించి ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ దేశం దృఢంగా ఉండాలంటే జననాలను పెంచడం ప్రతి మహిళ విధి అని చెప్పారు. ఆ దేశంలో గత ఆదివారం జరిగిన నేషనల్ మదర్స్ సమావేశంలో కిమ్ ప్రసంగిస్తు దేశం బలోపేతం కావాలి అంటే మహిళలు ఎక్కువ మంది పిల్లలను కంటే దేశ భద్రత పెరుగుతుందని, పిల్లల సంరక్షణ వారి విద్య, వారి సామర్థ్యం తల్లులతోనే సాధ్యం అవుతుందని ఉత్తర కొరియా వాంచిస్తోంది. అయితే ఉత్తర కొరియా తమ దేశ జనాభా ఎంత ఉండేది తెలపడం లేదు. పిల్లలకు చదువు చెప్పించడం వారి ఆలనా, పాలనా అనేవి చాలా వ్యయ, ప్రయాసలతో కూడుకున్న వ్యవహారమని, ఉత్తర కొరియా దేశంలో అనేక



కుటుంబాలు ఒకరి కంటే ఎక్కువ మంది పిల్లలను కనేందుకు సిద్ధంగా లేరని కొంత మంది వాదన. ఉత్తర కొరియా ఎక్కువగా కార్మికులపై ఆధారపడిందనేది సత్యం. ఆర్థిక వ్యవస్థ కూడా కాస్త దెబ్బతినింది. అందు నిమిత్తమే అది జనాభా పెరుగుదలపై ఎక్కువగా దృష్టిపెట్టలేదని తెలుస్తోంది. ఎప్పుడైతే దక్షిణ కొరియా, ఉత్తర కొరియాలో జననాల సంఖ్య తగ్గిపోయింది అని బహిర్గతం చేసిందో ఉత్తర కొరియా ఉలిక్కిపడి జనాభా పెంచాలి అని నిర్ణయం తీసుకుంది. ఈ రెండు దేశాల మధ్య అనేక అభిప్రాయ బేధాలు ఉన్నాయి. అందుకు ఉత్తరకొరియా స్పందించి మహిళలకు ఎక్కువ మంది పిల్లలను కనాలి అని పిలుపు నిచ్చింది. ఇప్పుడు జనాభా పెంచే దిశలో ఉత్తర కొరియా ఉంది. అయితే ఎక్కువ మందిని కంటే ఆయా కుటుంబాలకు ఏమి ప్రయోజనం ఉంటుందో కిమ్ చెప్పలేదు. కేవలం దేశం బలోపేతమే అన్న అంశం తీసుకున్నారు. రష్యా కూడా కేవలం ఎక్కువ మంది పిల్లలను కనండి అని మాత్రమే పిలుపు నిచ్చింది. ఇక్కడ రష్యా, ఉత్తరకొరియా దేశాలు ఎక్కువ మంది పిల్లలను కంటే ఆయా కుటుంబాలకు ఏ ప్రయోజనాలు ఉంటాయో తెలుపవలసి ఉంది. ఆ దేశాలు కుటుంబాలకుతగిన భరోసా ఇస్తేనే జనాభా పెరగడానికి అవకాశం ఉంటుంది. తద్వారా జనాభా లేమి కూడా ఆ దేశాలకు ఉండకపోవచ్చు. తగిన భరోసా ఇవ్వకపోతే ఎట్టి పరిస్థితుల్లోనూ జనాభా పెరగదు. మహిళలు కూడా పిల్లలను కనడానికి ఆసక్తి చూపరు. ఈ విషయం రెండు దేశాలు గ్రహిస్తే చాలు. పిల్లల చదువు, వారికి వికాసానికి తగిన వనరులు ఆ దేశాలు కల్పించాలి. అప్పుడే జనాభా పరిపుష్టిగా ఉంటుంది. •

# సంచలన రాజకీయ కెరటం 'రేవంత్'


సుంకవల్లి సత్తిరాజు

అసాధ్యమనుకున్న కార్యం సుసాధ్యమైనది. కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలంగాణా రాష్ట్రానికి శాశ్వత పాలకుడనే ప్రచారానికి ముగింపు జరిగింది. వద్దనుకున్న ప్రజలే ముద్దనుకుని, కాంగ్రెస్ దగ్గరకు చేరిన వైనం తెలంగాణ రాజకీయాల్లో సాకారమైంది. స్వతంత్ర తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పదేళ్ల సుదీర్ఘ రాజకీయ నిరీక్షణ ఫలించింది. మినీ సార్వత్రిక ఎన్నికలుగా భావించిన ఐదురాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో అధికారాన్ని కోల్పోయి, దిగాలుపడ్డ కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు ఊపిరి పోశారు. ఎగ్జిట్‌పోల్ అంచనాలు తెలంగాణ కాంగ్రెస్‌కు అనుకూలంగా వచ్చినా, ఎక్కడో చిన్న అనుమానం ఆవహించింది. అయితే ఈ అనుమానం పటాపంచలై కాంగ్రెస్‌ను విజయం వరించింది. తెలంగాణ కాంగ్రెస్ విజయానికి కారణాలెన్నో ఉన్నాయి. రాహుల్‌గాంధీ జోడోయాత్ర తెలంగాణ జనవాహినిలో చైతన్యం నింపింది. రేవంత్‌రెడ్డి మనోధైర్యం, పట్టుదల నీరసించిన కాంగ్రెస్‌లో జవసత్వాలు కల్పించింది. కెసిఆర్ లాంటి ఉద్దండ రాజకీయ నాయకుడిని నిశ్చేష్ట పరిచింది. కల్వకుట్ల కుటుంబ పరివారాన్ని రాజకీయంగా కకావికలం చేసింది. వారి రాజకీయ చాకచక్యాన్ని, వ్యూహా లను, ముచ్చెమటలు పట్టించే మాటలను చేధించుకుని, ఆర్థిక, అంగబలాన్ని మొండి ధైర్యంతో ఎదుర్కొని రాజకీయ రణరంగంలో ధీరత్వం ప్రదర్శించి అతి తక్కువ కాలంలోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన రేవంత్‌లోని రాజ కీయ పటిమను రాజకీయాలకు అతీతంగా ప్రశంసించవలసిం దే. కెసిఆర్, కెటిఆర్, కవిత వంటి వాక్పటిమ గల బిఆర్ ఎస్ నాయకత్వంలో ఇన్నాళ్లు తెలంగాణ ఇతర పార్టీల ఉనికి ప్రశ్నార్థకమైంది. కెసిఆర్ రాజకీయ వ్యూహాలు ముందు తెలంగాణలోని ఇతర రాజకీయ పక్షాల పాత్ర కేవలం నామమాత్రంగా మారిన నేపథ్యంలో రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ రాజకీయ అరంగేట్రం నిస్తేజమై, నైరాశ్యంలో ఉన్న కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. చిన్న వయసు లోనే ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని తెలంగాణ రాజకీయ రణక్షేత్రంలో విజయుడై, రాజకీయ విశ్లేషకులను అబ్బురపరిచారు. జీవితం నేర్పిన పాఠాలే రేవంత్ రాజకీయ ఎదుగు దలకు మూలకారణం. జెడ్‌పిటిసి సభ్యుడిగా, ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించడంతో పలుపార్టీలు రేవంత్‌లోని నాయకత్వ లక్షణాలను గుర్తించ డం జరిగింది. అదే ఆయన రాజకీయ ప్రస్థానంలో పెద్ద మలుపు. కె.చంద్రశేఖర్ రావు నాయకత్వంలోని అప్పటి టిఆర్‌ఎస్‌లో చేరి తర్వాత రాజీనామా చేసి, తెలుగుదేశం పార్టీలోచేరి, రెండు సార్లు కొడంగల్ నియోజకవర్గం శాసన సభ్యుడిగా పనిచేసి,



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

తెలుగుదేశం తెలంగాణ శాఖ వర్కింగ్ ప్రసిడెంట్‌గా పనిచేసి, తెలంగాణలో తెలుగుదేశం కనుమరుగుకావడంతో తన రాజకీయ జీవితాన్ని మలుపు తిప్పిన చంద్రబాబుని గౌరవిస్తూనే, మారిన పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్‌లో చేరి, కొడంగల్ శాసన సభ్యుడిగా ఓటిమిపాలై, తర్వాత మల్కాజ్‌గిరి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించాడు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, తెలం గాణ పిసిసి అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించారు. తన పాదయాత్రతో ప్రజానీకంలోను, పార్టీ కార్యకర్తల్లోనూ ఉత్తేజం నింపాడు. పార్టీలోని అసంతృప్తనాయకులను, సీనియర్లను ఒప్పించి, మెప్పించి కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకురావడంలో కృతకృత్యుడై పార్టీని విజయ తీరాలవైపు నడిపించి, తెలంగాణ మూడవ శాసనసభలో ప్రవేశించడం, చిన్న వయసులోనే తెలంగాణ ముఖ్యమంత్రి కావడం విశేషం. ముప్పై, నలభై సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న నాయకులకు సాధ్యంకాని పని, కేవలం కాంగ్రెస్‌లో చేరిన ఆరు సంవత్సరాల వ్యవధిలో పిపిసి పగ్గాలు చేపట్టిన కేవలం రెండున్నర సంవత్సరాలకే తెలంగాణకు ముఖ్యమంత్రి కావడం రేవంత్‌రెడ్డి జీవితంలో సాధించిన ఘనవిజయంగా పేర్కొనవచ్చు. ఇటీవల జరిగిన కర్ణాటక, తెలంగాణ ఎన్నికల ఫలితాలు కొంతవరకు కాంగ్రెస్‌కు జవసత్వాలు కల్పించినా, ఇంకా పలురాష్ట్రాల్లో కాంగ్రెస్ బలోపేతం కావలసి ఉంది. కాంగ్రెస్‌ను ఐక్యంగా ముందుకు నడిపించడంలో యువనాయకత్వాన్ని ప్రోత్సహించాలి. కాంగ్రెస్‌లోని అతి స్వేచ్ఛ గ్రూపు రాజకీయాలకు పురిగొల్పడం ప్రమాదకరం. అలాగే పదేపదే ముఖ్యమంత్రులను మార్చే సంస్కృతికి కాంగ్రెస్ స్వస్తి చెప్పాలి. ప్రజా స్వామ్యంతోపాటు క్రమశిక్షణ కూడా ముఖ్యం. తెలంగాణలో 'వన్ మ్యాన్ షో'కు అనుమతించబోమని కాంగ్రెస్ అధిష్టా నం ప్రకటించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమైనప్ప టికీ, అది ముఖ్యమంత్రి స్వేచ్ఛను హరించే విధంగా ఉండ కూడదు. కాంగ్రెస్ తన పాతపద్ధతులకు స్వస్తి చెప్పాలి. బుజ్జగింపు ధోరణులను విడనాడాలి. గెలుపు గుర్రాలను గుర్తించాలి. అసంతృప్తి పేరుతో పదే పదే ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసే పద్ధతులను ప్రోత్సహిం చకూడదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా, తెలంగాణకు రెండవ ముఖ్య మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ మేనిఫెస్టోను ఎంతవరకు అమలు చేస్తారో చూడాలి. ఆరు గ్యారెంటీల అమలు కత్తిమీద సాము లాంటిది. ఈ గ్యారంటీలు అమలు చేయడానికి ఐదు సంవత్సరాల కాలపరిమితికి గాను ఐదు లక్షల కోట్ల రూపాయలు అవసరం. ఇప్పటికే ఐదు లక్షల కోట్లకుపైగా అప్పులతో సతమతమవుతున్న రాష్ట్రానికి ఇంతపెద్ద మొత్తం ఆదాయం సమకూర్చడం సాధ్యమా? ఎన్నో ప్రశ్నలు, మరెన్నో సమస్యలు. నిరుద్యోగ తెలంగాణ యువతకు ఉద్యోగాల కల్పన అత్యంతావశ్యకం. నిధులు సమకూర్చుకోవడం మరోసవాల్. అప్పులతో నెట్టుకురావడం ఎల్లకాలం కుదరదు. ప్రజల మీద పన్నుల మోపితే ప్రజలు సహిస్తారా? ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల మధ్య ముఖ్య మంత్రిగా రేవంత్‌రెడ్డి ఎంతవరకు సఫలీకృతుడు కాగలడో కాలమే నిర్ణయిస్తుంది. •




# అమెరికాలో మరోసారి కాల్పుల మోత.. ముగ్గురు మృతి

**వాషింగ్టన్, డిసెంబరు 7:** అమెరికాలోమళ్లీ కాల్పుల మోత మోగింది. గుర్తు తెలియని వ్యక్తి ఓ విశ్వ విద్యాలయంలో కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటన లాస్ వేగాస్‌లో బుధవారం చోటుచేసుకొంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం నెవాడా విశ్వవిద్యాల యంలో మధ్యాహ్నం ఓ ఆగంతకుడు కాల్పులు జరి పాడు. ఈఘటనలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందగా, మరొకరు తీవ్రంగాగాయపడ్డారు. కాల్పుల నుంచి తమ ప్రాణాలు కాపాడుకునేందుకు విద్యా ర్థులు పరుగులు తీసి సమీపగదుల్లో దాక్కొ న్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. అయితే చనిపోయిన వారిలో అనుమానితుడు కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

# బిజెపి ఎమ్మెల్యేల్లో 205 మంది కరోడ్‌పతీలు

**భోపాల్, డిసెంబరు 7:** మధ్యప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికయిన ఎమ్మెల్యేల్లో 205 మంది ఎమ్మెల్యేలు కరోడ్‌పతిలుగా ఉన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కమల్ నాథ్ కూడా ముగ్గురు సంపన్న ప్రజాప్రతినిధుల్లో ఒకరిగా నమోదయ్యారు. ఆయన సంపద 134కోట్ల విలువైనదిగా ఆయన అఫిడవిట్లలోచూపించారు. కొత్తగా ఎన్నికయిన రత్లామ్ సిటీ నియోజకవర్గ ఎమ్మెల్యే చైతన్యకశ్యప్ ఈ కోట ీశ్వరుల్లో అగ్రస్థానంలో ఉన్నారు. ఆయన ఆస్తులను 296 కోట్లుగా చూపించారు. అదే పార్టీ సహచరుడు సంజయ్ సత్యేంద్రపాఠక్ విజయరాఘవఘర్‌నుంచి పోటీచేసిన ఆయన ఆస్తులు 242 కోట్లుగాచూపించారు. ప్రజాస్వామ్య సంస్క రణల వేదిక (ఎడిఆర్)ఈమేరకు వివరాలనుప్రకటించింది. మొత్తం కోటిరూపా యలు అంతకుమించి ఆస్తులున్న ఎమ్మెల్యేలు 205 మందివరకూ ఉన్నారు. అదే 2018 ఎన్నికలపుడు కేవలం 187 మంది మాత్రమే ఉన్నట్లు ఎడిఆర్ వివరిం చింది. సగటున ఎమ్మెల్యేల ఆస్తులు 11.77 కోట్లుగా ఉన్నట్లు తేలింది. ఈ ఎమ్మెల్యేల్లో 144 మంది బిజెపినుంచి ఎన్నిక కాగా 61 మంది కాంగ్రెస్‌నుంచి ఎన్నికయ్యారు.

## స్కూటర్స్ ఇండియా లిమిటెడ్

పబ్లిక్ షేర్ హోల్డర్‌ల యొక్క గమనిక నిమిత్తం

CIN : L25111UP1972GOI003599

నమోదిత కార్యాలయం : 3/481, 1వ అంతస్తు, వికల్ప ఖండ్, గోమ్తి నగర్, లక్నో, ఉత్తర ప్రదేశ్-226010, ఇండియా; టెలి.నం.: 0522-3178490; వెబ్‌సైట్ : www.scootersindialimited.com; ఇమెయిల్ Id: csscootersindia@gmail.com; కంప్లైయన్స్ అధికారి : శ్రీ రాజ్ శేఖర్ తివారీ

భారత రాష్ట్రపతి తరపున, భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం న్యూఢిల్లీ ద్వారా కంపెనీ యొక్క ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్ (CMD) శ్రీ అమిత్ శ్రీవాత్సవ్ ప్రాతినిధ్యంతో కార్పొరేట్ ప్రొఫెషనల్స్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్, ఆఫర్ కొరకు మేనేజర్ (మేనేజర్)చే ఈ ప్రకటన జారీ చేయబడుతోంది. కంపెనీ (ఇకపైన "ఎక్వైరర్"గా రిఫర్ చేబడును) పబ్లిక్ షేర్ హోల్డర్స్ ఆఫ్ స్కూటర్స్ ఇండియా లిమిటెడ్ (ది కంపెనీ) వారికి తెలిపే ఉద్దేశంతో : (ఎ) పబ్లిక్ షేర్ హోల్డర్‌లు కలిగివున్న ఈక్విటీ షేర్‌లు ఎక్వైర్ చేసుకోండి మరియు బి) BSE లిమిటెడ్ (BSE)/ "స్టాక్ ఎక్స్ఛేంజ్") ఏకైక స్టాక్ ఎక్స్ఛేంజ్ ఏదైతే కంపెనీ యొక్క ఈ క్విటీ షేర్‌లు ప్రస్తుతం లిస్టెడ్ అయివున్నాయో దాని నుండి డీలిస్టింగ్ ఆఫర్ చేసుకొని సెక్యూరిటీలు మరియు క్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా లెటర్ నం. SEBI/HO/CFD/DCR3/P/OW/2021/26908/1 అక్టోబరు 04, 2021 ("మినహాయింపు ఉత్తరం1") ఉత్తరం నం. SEBI/HO/CFD/DCR3/P/OW/2023/2508/1 తేదీ జనవరి 18, 2023 ("మినహాయింపు ఉత్తరం 2") ఉత్తరం నం. SEBI/HO/CFD/RAC/DCR2/P/OW/2023/1786/1 తేదీ మే 02, 2023 ("మినహాయింపు ఉత్తరం 3") మరియు మున్ముందు SEBI నుంచి వచ్చే మినహాయింపులు (మినహాయింపు ఉత్తరాలు) మరియు సెక్యూరిటీస్ మరియు ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా యొక్క వర్తించే ఏర్పాట్లు (ఈక్విటీ షేర్‌ల యొక్క డీలిస్టింగ్) నిబంధనలు 2021 "డీలిస్టింగ్ నిబంధనలు") ('డీలిస్టింగ్ ప్రతిపాదన" లేదా "డీలిస్టింగ్ ఆఫర్") ద్వారా స్వచ్ఛందంగా ఈక్విటీ షేర్‌ల డీలిస్ట్ చేసుకోండి.

**1. డీలిస్టింగ్ ప్రతిపాదనల నేపథ్యం**

1.1. డీలిస్టింగ్ నిబంధనల ఛాప్టర్ VI అనుసరించి పబ్లిక్ షేర్ హోల్డర్‌లు నుండి కంపెనీ యొక్క పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ కేపిటల్ యొక్క 6.13% ప్రాతినిధ్యం ("ఆఫర్ షేర్‌లు") 53,48,226 ఈక్విటీ షేర్‌ల వరకు ఎక్వైర్‌కు, ఎక్వైరర్, ఈ డీలిస్టింగ్ ఆఫర్ చేస్తున్నారు.

1.2. భారత ప్రభుత్వం (GOI) భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ వారి లెటర్ నం. F.No.3 (1)/2020-PE-VI తేదీ జనవరి 28,2021 ప్రకారం కంపెనీ మూసివేత మరియు కంపెనీ ప్లాంట్/యూనిట్‌ల ఆపరేషన్‌లను షట్ డౌన్‌చేసే నిర్ణయాన్ని తెలియపరిచింది. తదుపరి సదరు ఉత్తరంలో డీలిస్టింగ్ నిబంధనల నిర్దేశ విధానం ప్రకారం భారత ప్రభుత్వంచే పబ్లిక్ షేర్ హోల్డర్‌లకు ఈక్విటీ షేర్‌లను పబ్లిక్‌తో ఎక్వైర్ చేసుకొని అవుట్ చేయవలసినదిగా మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ నుండి కంపెనీ యొక్క ఈక్విటీ షేర్స్‌ను డీలిస్ట్ చేయాలని, 2013 కంపెనీల చట్టం 248(2) సెక్షన్ క్రింద కంపెనీ మూసివేతకు ముందే తెలియపరిచింది. ఈ విషయంలో కంపెనీ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్ ("CMD") శ్రీ అమిత్ శ్రీవాత్సవ్ ఎక్వైరర్‌గా అధీకృతం చేసి, ఎక్వైరర్ తరపున ప్రతిపాదిత స్వచ్ఛంద డీలిస్టింగ్ కొరకు అవసరమైన చర్యలు చేపట్టవలసినదిగా ఆదేశించింది.

1.3. ఆ ప్రకారం, కంపెనీ జూలై 05, 2021న ప్రతిపాదిత డీలిస్టింగ్ ప్రతిపాదనకు ఒక మెర్చంట్ బ్యాంకర్‌ను నియమించడానికి టెండర్‌కు పిలుపు ఇచ్చింది. పై ఆదేశాల ప్రకారం మరియు డీలిస్టింగ్ నిబంధనలు యొక్క నిబంధన 9 యొక్క ఏర్పాట్లు అనుసరించి, ఎక్వైరర్, ప్రతిపాదిత డీలిస్టింగ్ ప్రతిపాదనకు మేనేజర్‌గా వ్యవహరించడానికి కార్పొరేట్ ప్రొఫెషనల్స్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్‌ను నియమించారు.

1.4. ఎక్వైరర్ తరపున CMD, మే 03, 2023 ఉత్తరం ప్రకారం ప్రత్యామ్నాయంగా డీలిస్టింగ్ నిబంధనలను అనుసరించి కంపెనీ యొక్క ఈక్విటీ షేర్స్‌ను స్వచ్ఛందంగా డీలిస్ట్ చేసే ఉద్దేశాన్ని కంపెనీ యొక్క పబ్లిక్ షేర్ హోల్డర్‌లు కలిగి వున్న ఈక్విటీ షేర్‌లు ఎక్వైర్ చేయడం ద్వారా వ్యక్తపరిచారు.

1.5. పై వాటి దృష్ట్యా, డీలిస్టింగ్ నిబంధనలు యొక్క నిబంధన 8 ఏర్పాట్లు ప్రకారం ఎక్వైరర్ తరపున మేనేజర్ తొలి బహిరంగ ప్రకటనను ("IPA") మే 03, 2023న డీలిస్టింగ్ ప్రతిపాదన చేపట్టే ఉద్దేశం వర్తించే చట్టం మరియు డీలిస్టింగ్ నిబంధనలు మరియు మినహాయింపు పత్రాల ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజ్ నుండి కంపెనీ యొక్క ఈక్విటీ షేర్‌లు స్వచ్ఛంధంగా డీలిస్ట్‌కు ఆఫర్ చేసారు.

1.6. IPAను స్వీకరించిన తరువాత, కంపెనీ మే 17, 2023న స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు మే 22, 2023న బోర్డు మీటింగ్ నిర్వహిస్తున్నట్లో ప్రకటించింది. ఆపైన బోర్డ్ సమావేశం మే 24, 2023కు బోర్డ్ మీటింగ్ వాయిదా పడింది. సమావేశంలో డీలిస్టింగ్ ప్రతిపాదన పరిగణింపబడి మరియు ఆమోదింపబడింది.

1.7. డీలిస్టింగ్ నిబంధనలు యొక్క నిబంధన 10(2) ప్రకారం ఒక పీర్-రెవ్యూడ్ కంపెనీ సెక్రటరీగా, ప్రాక్టీసింగ్ కంపెనీ కార్యదర్శి CS అమిత్ గుప్తాను కంపెనీ నియమించింది.

1.8. మినహాయింపు పత్రాలు మరియు సెక్యూరిటీస్ మరియు ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (దృఢమైన ఎక్విజిషన్ ఆఫ్ షేర్ & టేక్ ఓవర్స్) నిబంధన 2011 (టేక్ ఓవర్ నిబంధనలు) యొక్క నిబంధన 8తో చదువబడే డీలిస్టింగ్ నిబంధనలు యొక్క నిబంధన 20 ప్రకారం మరియు మినహాయింపు పత్రాలలో పేర్కొన్న షరతుల ప్రకారం, కంపెనీ యొక్క ఫెయిర్ విలువ కంప్యూటింగ్‌కు ఫ్లోర్ ప్రైస్, షేర్ ఒక్కంటికి INR 31.78/- వద్ద కంప్యూటెడ్ చేయబడింది. ఆపైన ఎక్వైరర్ తరపున CMD, భారత ప్రభుత్వం భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీకు ప్రతిపాదిత స్వచ్ఛంద డీలిస్టింగ్‌కు ఫ్లోర్ ప్రైస్ ఆమోదం కోరుతూ దరఖాస్తు పెట్టారు. మంత్రివర్గం, ఫిబ్రవరి 9, 2023 ఉత్తరం ప్రకారం, ఒక్కొక్క షేర్‌కు INR 31.78/- ఫ్లోర్ ప్రైస్ ఆమోదిస్తూ మంజూరు ఇచ్చింది.

1.9. కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరక్టర్లు మే 24, 2023న వారి సమావేశంలో ఈ క్రింది అంశాలు రికార్డు పూర్వకంగా ప్రకటించారు.

i) వారి మినహాయింపు పత్రాల ద్వారా SEBI గ్రాంట్ చేసిన విధంగా మినహాయింపులు.

ii) పీర్ రివ్యూకంపెనీ కార్యదర్శి అమిత్‌గుప్తా & అసోసియేట్స్ సమర్పించిన మే 24, 2023 నాటి డ్యూ డిలిజన్స్ నివేదిక

iii) డీలిస్టింగ్ యొక్క వివిధ అనుకూలతలు, ప్రయోజనాలు పరిగణించి, బోర్డ్ నిబంధనలు 10(4) డీలిస్టింగ్ నిబంధనల క్రింద స్వచ్ఛందంగా కంపెనీ ఈ క్విటీ షేర్‌ల స్వచ్ఛంద డీలిస్ట్ ప్రతిపాదన సిఫార్సు చేసింది స్టాక్ ఎక్స్ఛేంజ్ నుండి కంపెనీ ఈ క్విటీ షేర్‌ల డీలిస్ట్‌కు పోస్టల్ బ్యాలట్ ద్వారా షేర్ హోల్డర్‌ల ఆమోదం లభించింది, బోర్డ్ దానిని ధృవీకరించింది.

(ఎ) సెక్యూరిటీ చట్టాల వర్తింపులో నిబంధన 17(1), నిబంధన 31, నిబంధన 38, నిబంధన 107, నిబంధన 108, మరియు సెక్యూరిటీస్ & ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా నిబంధన 6 తప్పు కంపెనీ వర్తింపు ఆమోదించింది (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) నిబంధనలు 2015 ("లిస్టింగ్ రెగ్యులేషన్స్").

(బి) డీలిస్టింగ్ నిబంధనలు యొక్క 4(5) నిబంధనలతో ఎక్వైరర్ ఏకీభవించారు.

(సి) ప్రతిపాదిత డీలిస్టింగ్ కంపెనీ షేర్ హోల్డర్‌ల ప్రయోజనం కోసం.

1.10. జూన్ 05, 2023న ఇ-ఓటింగ్ మరియు పోస్టల్ బ్యాలట్ ద్వారా షేర్ హోల్డర్‌ల ఆమోదం పొందడానికి కంపెనీ పోస్టల్ బ్యాలట్ ప్రకటన విడుదల చేసింది.

1.11. జూలై 07, 2023న పోస్టల్ బ్యాలట్ ఫలితాలు ప్రకటించబడ్డాయి. ఆపైన BSE, డీలిస్టింగ్ నిబంధనలు 12 నిబంధన ప్రకారం అక్టోబర్ 30, 2023 తేదీ పత్రం ప్రకారం డీలిస్టింగ్ ఆఫర్, ఇన్ ప్రిన్స్‌పుల్ ఆమోదం జారీ చేసింది.

1.12. బహిరంగ ప్రకటన రోజున, ఎక్వైరర్ 93.87% పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ ప్రాతినిధ్యంగల 8,19,24,029 ఈక్విటీ షేర్ కలిగి వున్నారు మరియు కంపెనీ పబ్లిక్ షేర్ హోల్డర్ 53,48,226 6.13% పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ ప్రాతినిధ్యంతో కలిగి ఉన్నారు.

1.13. డీలిస్టింగ్ నిబంధనలను అనుసరించి ప్రామోటర్ & ప్రామోటర్ గ్రూప్ తప్ప కంపెనీ షేర్ హోల్డర్‌లు కావడంతో పబ్లిక్ షేర్ హోల్డర్‌ల నుండి పెయిడ్ అప్ ఈ క్విటీ షేర్ క్యాపిటల్ యొక్క 6.13% బ్యాలన్స్ ప్రాతినిధ్యంతో 53,48,226 ఈక్విటీ షేర్‌ల ఎక్వైర్ చేయడానికి ఎక్వైరర్‌కు ఆఫర్ అనుసరించారు.

1.14. ఆఫర్ ఫలితంగా, డీలిస్టింగ్ నిబంధనల ఏర్పాట్లు ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజ్ నుండి ఈక్విటీ షేర్‌ల డీలిస్టింగ్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మరియు లెటర్ ఆఫ్ ఆఫర్‌లో వున్న నియమ నిబంధనలు, మరియు డీలిస్టింగ్ ఆఫర్‌కు సంబంధించిన ఏ ఇతర డాక్యుమెంట్‌ల తత్ఫలితంగా స్టాక్ ఎక్స్ఛేంజ్ నుండి ఈక్విటీ షేర్లు స్వచ్ఛందంగా డీలిస్ట్ అవుతాయి.

1.15. మినహాయింపు పత్రం 1 మరియు డీలిస్టింగ్ నిబంధనల క్రింద కావలసినట్టుగా ఈ క్రింది వార్తా పత్రికలలో ఈ బహిరంగ ప్రకటన (PA) జారీ చేయబడుతోంది.

| వార్తాపత్రికలు | భాష | ఎడిషన్లు |
|---|---|---|
| ది ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ | ఇంగ్లీష్ | ఆల్ ఇండియా |
| జనసత్తా | హిందీ | ఆల్ ఇండియా |
| డైలీ ఎక్సెల్షియర్ | ఇంగ్లీష్ | జమ్ము & శ్రీనగర్ |
| డైలీ అఫ్తాబ్ | ఉర్దూ | శ్రీనగర్ |
| దైనిక్ జాగరణ్ | హిందీ | All UP & ఉత్తరాఖండ్ |
| విజయవాణి | కన్నడ | కర్ణాటక |
| సందేశ్ | గుజరాతీ | గుజరాత్ |
| దైనిక్ భాస్కర్ | హిందీ | ఎంపి & చత్తీస్‌గఢ్, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, చండీఘర్ + హిమాచల్‌ప్రదేశ్, బీహార్ + జార్ఖండ్ |
| లోక్‌సత్తా | మరాఠీ | మహారాష్ట్ర |
| పుణ్యనగరి | మరాఠీ | మహారాష్ట్ర |
| బర్తమాన్ | బెంగాలీ | వెస్ట్ బెంగాల్ |
| తెలుగు జె.డి.వార్త | తెలుగు | ఆంధ్రప్రదేశ్ + తెలంగాణ |
| ది హిందూ | తమిళం | తమిళనాడు |
| కేరళ కౌముది | మలయాళం | కేరళ |
| విజయవాణి | కన్నడ | కర్ణాటక |

**2.** ప్రతిపాదిత తొలగింపు యొక్క హేతుబద్ధత మరియు లక్ష్యం

ప్రారంభ పబ్లిక్ అనౌన్స్‌మెంట్‌లో, డీలిస్టింగ్ ఆఫర్‌కు హేతుబద్ధంగా అక్వైరర్ క్రింది వాటిని పేర్కొన్నాడు.

2.1 భారత ప్రభుత్వం, భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ ("MHI") న్యూఢిల్లీ ప్రకారం లెటర్ నెం. జనవరి 28,2021 నాటి F.No.3(1)/2020-PE-VI కంపెనీ ప్లాంట్/యూనిట్ కార్యకలాపాలను మూసివేయాలని మరియు కంపెనీని మూసివేయాలని నిర్ణయించింది.

2.2 అలాగే, అదే లేఖను పరిశీలిస్తే, 2013లోని సెక్షన్ 248(2) ప్రకారం కంపెనీని మూసివేయడానికి ముందు, BSE లిమిటెడ్ నుండి కంపెనీ యొక్క ఈక్విటీ షేర్లను తొలగించడాన్ని MHI ఆమోదించింది.

2.3 దానికి అనుగుణంగా, కంపెనీ ఆందోళనను నిలిపివేసింది మరియు పైన పేర్కొన్న లేఖ ప్రకారం అవసరమైన చర్యలు ప్రారంభించబడ్డాయి.

2.4 MHI తీసుకున్న నిర్ణయం ప్రకారం, కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 248(2) నిబంధనల ప్రకారం కంపెనీ రద్దు చేయబడాలి.

2.5 అలాగే, కంపెనీ INR 87,27,38,188 యొక్క పెయిడ్-అప్ క్యాపిటల్‌ను కలిగి ఉంది, ఒక్కొక్కటి INR 10% ముఖ విలువ యొక్క 8,72,79,255 ఈక్విటీ షేర్‌లుగా విభజించబడింది. కంపెనీలో ప్రమోటర్ల వాటా 93.87% మరియు పబ్లిక్ హోల్డింగ్ కేవలం 6.13% కంపెనీ షేర్లలో చాలా మైనస్ ట్రేడింగ్ ఉంది మరియు బిఎస్ఇ లిమిటెడ్‌లో లిస్ట్ కావడం వల్ల ఎటువంటి ప్రయోజనం పొందడం లేదు. కంపెనీ యొక్క ఈక్విటీ షేర్లు ప్రస్తుతం చాలా అరుదుగా వర్తకం చేయబడ్డాయి. గత 12 నెలల్లో కేవలం 1.79 శాతం ట్రేడింగ్ మాత్రమే జరిగింది.

2.6. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఈక్విటీ షేర్ల పరిమిత లిక్విడిటీ దృష్ట్యా, ప్రతిపాదిత డీలిస్టింగ్ పబ్లిక్ షేర్‌హోల్డర్‌లకు డీలిస్టింగ్ నిబంధనలకు అనుగుణంగా నిర్ణయించబడిన ధరతో కంపెనీ నుండి నిష్క్రమించే అవకాశాన్ని అందిస్తుంది.

**3.** సెబీ మినహాయింపు లేఖ

కొనుగోలుదారు కోరిన సెబీ మినహాయింపు క్రింది విధంగా ఉన్నాయి:

3.1. సెబీ మినహాయింపు లేఖ నం. **SEBI/HO/CFD/DCR3/P/0W/2021/26908/1** తేదీ అక్టోబర్ 04,2021 నాటి **SEBI/HO/CFD/DCR3/P/0W/2023/2508/1** తేదీ జనవరి **18, 2023** మరియు మే 02,2023 నాటి SEBI/HO/CFD/RAC/DCR2/P/0W/2023/1786/1 ప్రతిపాదిత డీలిస్టింగ్ కోసం వివిధ మినహాయింపులను మంజూరు చేసింది. ఈ లేఖల ద్వారా మంజూరు చేయబడిన మినహాయింపుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

3.1.1. SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("**LORD** రెగ్యులేషన్స్") నిబంధనలను పాటించడం తప్పనిసరి చేస్తూ, డీలిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్స్ 12(4)(డి) నిబంధనల **SEBI/** నుండి మినహాయింపులు పొందిన **LORD** నిబంధనల యొక్క వివిధ నిబంధనలను లెక్కించబడ్డాయి.

క్రింద:

3.1.1.1. **LORD** రెగ్యులేషన్స్,2015 యొక్క రెగ్యులేషన్ (1) సంస్థ యొక్క డైరెక్టర్ల బోర్డులో కనీసం సగం మంది స్వతంత్ర డైరెక్టర్లను కలిగి ఉండాలి.

3.1.1.2. **LORD** రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 31, ప్రమోటర్(లు) మరియు ప్రమోటర్ గ్రూప్ యొక్క వంద శాతం వాటాను కంపెనీలో ఉండేలా చూసుకోవాలి.

డీమెటీరియలైజ్డ్ రూపం మరియు అదే పద్ధతిలో నిరంతర ప్రాతిపదికన నిర్వహించబడుతుంది.

3.1.1.3. **LORD** రెగ్యులేషన్స్ 38, 2015 రూల్ 19(2) మరియు రూల్ 19 ఏ ఆఫ్ సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (రెగ్యులేషన్స్) రూల్స్, 1957తో పాటు కంపెనీ ఎప్పటికప్పుడు సెబీ పేర్కొన్న విధంగా కనీస పబ్లిక్ షేర్ హోల్డింగ్ అవసరాలను పాటించాలని కోరింది.

3.1.1.4. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో సెక్యూరిటీల జాబితాపై **LORD** రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 107 మరియు 108.

3.1.1.5. **LORD** రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 6, 2015 ప్రకారం కంపెనీకి అర్హత కలిగిన కంపెనీ సెక్రటరీని కంప్లైయెన్స్ ఆఫీసర్‌గా నియమించాలి.

3.1.2 ఇంకా, మార్చి 31, 2021 నాటికి కంపెనీ నికర విలువ **INR 50.24** లక్షలుగా ఉన్నందున, డీలిస్టింగ్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 35(1) క్రింద పేర్కొన్న చిన్న కంపెనీల అర్హత ప్రమాణాల నుండి సడలింపు కోరబడింది, అయితే ఇది చెల్లించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉంది. వాటా మూలధనం **INR 87.27** కోట్లు, ఇది డీలిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యలేషన్స్ 35(1) క్రింద పేర్కొన్న పరిమితిని మించిపోయింది.

3.1.3. వాలంటరీ డీలిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయడం కోసం గడువును డిసెంబర్ 31, 2023 వరకు పొడిగించడం కోసం డీలిస్టింగ్ నిబంధనల యొక్క రెగ్యులేషన్ 42 క్రింద మినహాయింపు.

3.1.4. పబ్లిక్ షేర్ హోల్డర్‌ల నుండి సూచిక ధర కోరడం నుండి మినహాయింపు మరియు పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌లో 90% లేదా అంతకంటే ఎక్కువ కలిగి ఉన్న పబ్లిక్ షేర్‌హోల్డర్ల సమ్మతి.

క్రింది షరతులు:

3.1.4.1 అక్వైరర్ ఆఫర్‌కు మేనేజర్‌ని నియమించాలి మరియు సంప్రదింపుల తర్వాత నిష్క్రమణ ధరను నిర్ణయిస్తారు. పబ్లిక్ షేర్ హోల్డర్‌లకు అందించే నిష్క్రమణ ధర, టేకోవర్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 8లోని సబ్-రెగ్యులేషన్ (2) క్లాజ్ (ఇ) ప్రకారం నిర్ణయించబడిన ఫ్లోర్ ధర కంటే తక్కువగా ఉండకూడదు.

3.1.4.2. ఈక్విటీ షేర్లను డీలిస్ట్ చేయాలనే ఉద్దేశ్యం, నిష్క్రమణ ధరతో పాటు దాని జస్టిఫికేషన్ మరియు డీలిస్టింగ్ ప్రతిపాదనకు వారి సమ్మతిని కోరుతూ అక్వైరర్ కంపెనీ పబ్లిక్ షేర్ హోల్డర్‌లకు వ్యక్తిగతంగా వ్రాస్తుంది.

3.1.4.3. పబ్లిక్ షేర్ హోల్డర్‌లకు చేసిన కమ్యూనికేషన్‌లో వర్తించే పారామీటర్‌లకు నిర్దిష్ట సూచనలో ఆఫర్ ధరకే జస్టిఫికేషన్ ఉంటుంది. ప్రతిపాదన కోసం సమ్మతి రివర్స్ బుక్-బిల్డింగ్ పద్ధతి ద్వారా నిష్క్రమణ ధర ఆవిష్కరణతో పంపిణీ చేయడానికి సమ్మతిని కలిగి ఉంటుంది.

3.1.4.4. దాని ఈక్విటీ షేర్ల తొలగింపుకు అనుగుణంగా, ప్రమోటర్లు అటువంటి ఈక్విటీ షేర్లను కలిగి ఉన్న మిగిలిన పబ్లిక్ షేర్‌హోల్డర్ ద్వారా టెండర్ చేసిన షేర్లను అంగీకరించడం కొనసాగిస్తారు. డీలిస్టింగ్ తేదీ నుండి 2 సంవత్సరాల వ్యవధి వరకు, ఇంతకు ముందు షేర్ల ఆమోదం పొందిన అదే ధరకు.

3.1.4.5. ఆఫర్‌కు మేనేజర్, కొనుగోలుదారుతో సమన్వయంతో, మిగిలిన పబ్లిక్ షేర్‌హోల్డర్‌ల హక్కులు రక్షించబడతాయని నిర్ధారిస్తారు మరియు దాని కొనసాగింపులో.

3.1.4.5.1. త్రైమాసిక ప్రాతిపదికన అదే వార్తాపత్రికలలో ఈక్విటీ షేర్ల డీలిస్టింగ్ ఆఫర్ యొక్క పబ్లిక్ ప్రకటన ప్రచురించబడిన ఒక ప్రకటనను ప్రచురించండి, మిగిలిన పబ్లిక్ షేర్ హోల్డర్‌లను షేర్లను తొలగించిన తర్వాత రెండు సంవత్సరాల నిష్క్రమణ విండోలో నిష్క్రమణ అవకాశాన్ని పొందేందుకు ఆహ్వానిస్తుంది.

3.1.4.5.2. త్రైమాసిక ప్రాతిపదికన మిగిలిన పబ్లిక్ షేర్ హోల్డర్‌లకు ఫాలో-అప్ కమ్యూనికేషన్‌లను పంపండి మరియు

3.1.4.5.3. స్టాక్ ఎక్స్ఛేంజ్(ల)కి త్రైమాసిక పురోగతి నివేదికను ఫైల్ చేయండి, ఆ తర్వాత స్టాక్ ఎక్స్ఛేంజ్(లు) ద్వారా ప్రజలకు పంపిణీ చేయబడుతుంది. ఈ క్రింది వాటిని వెల్లడిస్తుంది.

ఎ) త్రైమాసిక ప్రారంభంలో మరియు చివరిలో మిగిలిన పబ్లిక్ వాటాదారుల సంఖ్య: మరియు

బి) త్రైమాసికంలో నిష్క్రమణ అవకాశాన్ని వినియోగించుకున్న పబ్లిక్ వాటాదారుల వివరాలు.

4. కంపెనీ యొక్క ప్రస్తుత మరియు ఆశించిన మూలధన నిర్మాణం మరియు షేర్ హోల్డింగ్ నమూనా.

4.1. ఈ వార్తాపత్రిక ప్రచురణ తేదీ నాటికి, కంపెనీ యొక్క అధీకృత వాటా మూలధనం **INR 25,00,00,000** ఒక్కొక్కటి **INR 10%** ముఖ విలువ కలిగిన 25,00,00,000 ఈక్విటీ షేర్‌లుగా విభజించబడింది. కంపెనీ జారీ చేసిన ఈక్విటీ షేర్ క్యాపిటల్ **INR 87,27,38,188,** ఒక్కొక్కటి **INR 10/-** ముఖ విలువ కలిగిన 8,72,72,255 ఈక్విటీ షేర్‌లుగా విభజించబడింది.

4.2. ఈ పబ్లిక్ ప్రకటన తేదీ నాటికి షేర్ హోల్డింగ్ నిర్మాణం క్రింది విధంగా ఉంది.

| | ముందు | | పోస్ట్‌లు | |
|---|---|---|---|---|
| **విశేషాలు** | **షేర్ల సంఖ్య** | **%** | **షేర్ల సంఖ్య** | **%** |
| **ప్రమోటర్ మరియు ప్రమోటర్ గ్రూప్** | 8,19,24,029 | 93.87 | 8,72,72,255# | 100.00 |
| **మొత్తం ప్రమోటర్ హోల్డింగ్ (A)** | **8,19,24,029** | **93.87** | **8,72,72,255** | **100.00** |
| **మొత్తం పబ్లిక్ హోల్డింగ్ (B)** | 53,48,226 | 6.13 | Nil | 0.00 |
| **గ్రాండ్ టోటల్ (a+b)** | **8,72,72,255** | **100.00** | **8,72,72,255** | **100.00** |

\# ప్రతిపాదిత డీలిస్టింగ్ ఆఫర్‌లో 100% టెండరింగ్ జరిగినట్లు భావించడం

4.3. 8,72,72,255 ఈక్విటీ షేర్ల మొత్తం పెయిడ్ అప్ షేర్ క్యాపిటల్లో, 19,90,010 ఈక్విటీ షేర్లు BSEలో జాబితా చేయబడ్డాయి, 8,19,24,029 షేర్లు అక్వైరర్ కేటాయించబడ్డాయి మరియు 33,61,461 ఈక్విటీ షేర్లు స్పెషల్ నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ కలిగి ఉన్నాయి. జాబితా చేయబడనివి మరియు SBEI, దాని మినహాయింపు లేఖ 1 ప్రకారం దానికి మినహాయింపును మంజూరు చేసింది.

**5. ఫ్లోర్ ధర మరియు నిష్క్రమణ ధర యొక్క నిర్ణయం**

5.1. మినహాయింపు లేఖలలో పేర్కొన్న షరతుల ప్రకారం, అక్వైరర్ ఇద్దరు స్వతంత్ర పీర్ సమీక్షించిన చార్టర్డ్ అకౌంటెంట్ల నుండి కంపెనీ యొక్క ఈక్విటీ షేర్ల వాల్యుయేషన్‌ను పొందవలసి ఉంటుంది మరియు డీలిస్టింగ్ కోసం ఫ్లోర్ ప్రైస్ ఎట్టి పరిస్థితుల్లోనూ అధికం కంటే తక్కువగా ఉండకూడదు. రెండవ విలువలు.

5.2. దీని ప్రకారం, అక్వైరర్ ఇద్దరు పీర్ సమీక్షించిన చార్టర్డ్ అకౌంటెంట్లను నియమించారు, అవి M/s. సచిన్ & అసోసియేట్ (పీర్ రివ్యూ సర్టిఫికేట్ నం. 010929 మరియు FRN015090C మరియు M/s. ఓం రస్తోగి & కో. (పీర్ రివ్యూ సర్టిఫికేట్ నం. 011300. మరియు FRN: 002604C) 20 కంపెనీకి సంబంధించిన వాల్యూమెంట్ ఆఫ్ ది ఫేయిర్ రివ్యూతో కంప్యూటింగ్ సెప్టెంబర్ 19, 2022 మరియు అక్టోబర్ 03, 2022 నాటి తమ సర్టిఫికేట్లను టేకోవర్ రెగ్యులేషన్స్‌ని 8వ నిబంధనలతో చదువబడిన డీలిస్టింగ్ నిబంధనలు, ఒక్కో షేరుకు వరుసగా INR 31.78/- మరియు INR 28.35/- ఫ్లోర్ ధరను గణించారు.

5.3. ఆ తర్వాత, అక్వైరర్ తరపున CMD ప్రతిపాదిత స్వచ్ఛంద డీలిస్టింగ్ కోసం ఫ్లోర్ ధర ఆమోదం కోసం భారత ప్రభుత్వం భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీకి దరఖాస్తు చేసుకున్నారు మరియు మంత్రిత్వశాఖ ఫిబ్రవరి 09, 2023 నాటి వారి లేఖ ద్వారా ఫ్లోర్ ధరకు ఆమోదం తెలిపింది. ఒక్కో షేరుకు INR 31.78/-.

5.4. పైన పేర్కొన్న వాటికి సంబంధించి, డీలిస్టింగ్ ఆఫర్ యొక్క ఫ్లోర్ ధర 31.78/- (రూపాయలు ముప్పై ఒకటి మరియు డెబ్బై ఎనిమిది పైసాలు మాత్రమే) కంపెనీకి తెలియజేసేందుకు అక్వైరర్ నుండి మరియు కార్పొరేట్ ప్రొఫెషనల్స్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ నుండి డీలిస్టింగ్ ఆఫర్ నుండి అందుకున్న మే 24, 2023 నాటి లేఖను బోర్డు రికార్డ్ చేసింది. ప్రతి ఈక్విటీ షేర్, ఇది టేకోవర్ రెగ్యులేషన్స్‌ని రెగ్యులేషన్ 8 మరియు మినహాయింపు లేఖలతో చదివిన డీలిస్టింగ్ రెగ్యులేషన్స్‌ని రెగ్యులేషన్ 20(2) ప్రకారం నిర్ణయించబడుతుంది.

5.5. ఇంకా, డీలిస్టింగ్ రెగ్యులేషన్స్ మరియు SEBI ద్వారా మంజూరు చేయబడిన మినహాయింపు లేఖల యొక్క రెగ్యులేషన్ 35(2) నిబంధనల ప్రకారం మరియు పబ్లిక్ షేర్ హోల్డర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, అక్వైరర్ నిష్క్రమణ ధర రూ.31.78/- ఈక్విటీ షేరుకు మేనేజర్‌తో సంప్రదించిన తర్వాత, ఇది టేకోవర్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 8(2)(ఇ) ప్రకారం నిర్ణయించబడిన ఫ్లోర్ ధర కంటే తక్కువ కాదు.

5.6. మే 24, 2023న జరిగిన బోర్డు సమావేశం ఫలితాల్లో భాగంగా ఫ్లోర్ ధర మరియు నిష్క్రమణ ధరను కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తెలియజేసింది.

**6. డీలిస్టింగ్ ఆఫర్ చెల్లుబాటు అయ్యే కాలం**

6.1. మినహాయింపు లేఖల ప్రకారం, అక్వైరర్ మిగిలిన పబ్లిక్ షేర్‌హోల్డర్ల ద్వారా టెండర్ చేయబడిన షేర్లను డీలిస్ట్ చేసిన తేదీ నుండి రెండేళ్ల వరకు అదే ధరకు షేర్లను అంగీకరించడం కొనసాగించాలి.

6.2. మిగిలిన షేర్ హోల్డర్ల హక్కులు రక్షించబడుతున్నాయని మరియు డీలిస్టింగ్ రెగ్యులేషన్స్ మరియు ఎక్సెంప్షన్ లెటర్స్‌ని రెగ్యులేషన్ 27కి అనుగుణంగా బాధ్యత వహించాలని అక్వైరర్ నిర్ధారిస్తారు మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ దాని సమ్మతిని పర్యవేక్షిస్తుంది.

**7. ఎస్క్రో ఖాతా వివరాలు మరియు అందులో జమ చేసిన మొత్తం**

7.1. ఈక్విటీ షేరు ఆఫర్ షేర్ల సంఖ్యతో గుణిస్తే అంటే 53,48,226 INR ఈక్విటీ షేర్ల నిష్క్రమణ ధర INR 31.78/- (భారతీయ రూపాయలు ముప్పై ఒకటి మరియు డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే) డీలిస్టింగ్ నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన పరిగణన. 16,99,66,622.28/- (భారత రూపాయలు పదహారు కోట్ల తొంబై తొమ్మిది లక్షల అరవై ఆరు వేల ఆరు వందల ఇరవై రెండు మరియు ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) **("ఎస్క్రో అమౌంట్").**

7.2. డీలిస్టింగ్ నిబంధనలు మరిము మినహాయింపు లేఖలకు అనుగుణంగా, అక్వైరర్, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ **("ఎస్క్రోబ్యాంక్")** మరియు ఆఫర్ మేనేజర్ జూలై 13, 2023 నాటి ఎస్క్రో ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు, దీని ప్రకారం అక్వైరర్ ఎస్క్రోను తెరిచారు లక్నోలోని వారి శాఖలో ఎస్క్రో బ్యాంక్ "స్కూటర్స్ ఇండియా లిమిటెడ్ డీలిస్టింగ్ ఎస్క్రో ఖాతా" పేరుతో ఖాతా. ఎస్క్రో ఖాతాకు సంబంధించిన 100% పరిగణనను ఆర్జితుడు జమ చేశారు, మొత్తం INR 16,99,66,622.28/- (భారత రూపాయలు పదహారు కోట్ల తొంబై తొమ్మిది లక్షల అరవై ఆరు వేల ఆరు వందల ఇరవై రెండు మరియు ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) జూలై 24, 2023న.

**8. స్వచ్ఛంద డీలిస్టింగ్ కింద ఈక్విటీ షేర్లను టెండర్ చేసే విధానం**

డీమెటీరియలైజ్డ్ ఫారమ్లో ఈక్విటీ షేర్లను కలిగి ఉన్న పబ్లిక్ వాటాదారుల కోసం ప్రక్రియ :

8.1. డీలిస్టింగ్ ఆఫర్లు తమ ఈక్విటీ షేర్లను టెండర్ చేయాలనుకునే డీమెటీరియలైజ్డ్ రూపంలో ఈక్విటీ షేర్లను కలిగి ఉన్న పబ్లిక్ షేర్ హోల్డర్లు ఈ క్రింది పత్రాలను ఇమెయిల్ లేదా హ్యాండ్ డెలివరీ ద్వారా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించాలి (తమ స్వంత పూచీ మరియు ఖర్చుతో) "స్కూటర్స్ ఇండియా లిమిటెడ్ డీలిస్టింగ్ ఆఫర్" అని గుర్తించబడిన కవరుతో, డీలిస్టింగ్ ఆఫర్కు రిజిస్ట్రారుకు చేరుకోవడానికి, స్కైలైన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, చిరునామా : D-153-A, 1వ అంతస్తు, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఏరియా-ఫేజ్-1, న్యూఢిల్లీ, 110020, భారత దేశం: టెలి నంబర్: 011-26812682/83 శుక్రవారం, ఏప్రిల్ 05, 2024 (అంటే ఆఫర్ వ్యవధి చివరి రోజు) :

8.1.1. దరఖాస్తు ఫారమ్, లెటర్ ఆఫ్ ఆఫర్‌తో జతచేయబడి, వర్తించే విధంగా, అవసరమైన పత్రాలతో సక్రమంగా నింపి సంతకం చేయబడింది; మరియు.

8.1.2. ఇక్కడ వివరించిన విధంగా డీమెటీరియలైజ్డ్ ఈక్విటీ షేర్‌లను డీమ్యాట్ ఎస్క్రో ఖాతాకు బదిలీ చేయడానికి రుజువు చేసే వారి డిపాజిటరీ పార్టిసిపెంట్ సూచనల కౌంటర్ ఫాయిల్/ఫోటో కాపీ :

i. డీలిస్టింగ్ ఆఫర్‌కి రిజిస్ట్రార్ పైన జాబితా చేయబడిన డాక్యుమెంట్‌లను స్వీకరించకపోయినా, డీమ్యాట్ ఎస్క్రోఖాతాలో ఈక్విటీ షేర్‌లను పొందినట్లయితే (క్రింద నిర్వచించినట్లుగా), అప్పుడు కొనుగోలుదారు ఆఫర్‌ను అటువంటి పబ్లిక్ షేర్ హోల్డర్‌లు ఆమోదించినట్లు భావించవచ్చు.

ii. పబ్లిక్ షేర్ హోల్డర్‌లు తమ డీమెటీరియలైజ్డ్ ఈక్విటీ షేర్‌లను వారి సంబంధిత డిపాజిటరీ ఖాతా నుండి ఆఫ్-మార్కెట్ మోడ్‌లో డీమ్యాట్ ఎస్క్రో ఖాతాకు బదిలీ చేయాలి, వాటి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి :

| | |
|---|---|
| **ఎస్క్రో ఖాతాదారుని పేరు** | **స్కూటర్ ఇండియా లిమిటెడ్- డీలిస్టింగ్** |
| **డిపాజిటరీ** | **జాతీయ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (NSDL)** |
| **డిపాజిటరీ పార్టిసిపెంట్ పేరు** | **నికుంజ్ స్టాక్ బ్రోకర్స్ లిమిటెడ్** |
| **DP ID/ క్లయింట్ ID :** | **IN302994/ 10111316** |
| **కంపెనీకి చెందిన ISIN** | **INE959E01011** |

**అటువంటి బదిలీలన్నీ ఆఫ్-మార్కెట్ మోడ్‌లో ఉండాలని దయచేసి గమనించండి. డీమ్యాట్ ఎస్క్రో ఖాతాలో మీ డీమెటీరియలైజ్డ్ ఈక్విటీ షేర్లను క్రెడిట్ చేయడంలో విఫలమైతే మీ టెండర్ చెల్లదు.**

iii. ఒకవేళ మీ డిపాజిటరీ పార్టిసిపెంట్ ఈక్విటీ షేర్ల ఆన్‌లైన్ బదిలీ సౌకర్యాన్ని అందిస్తే అంగీకరించబడిన డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ యొక్క ఫోటోకాపీకి బదులుగా మీరు ఈక్విటీ షేర్ల బదిలీకి సంబంధించిన కంప్యూటర్‌లో రూపొందించిన నిర్ధారణ యొక్క ప్రింట్ అవుట్‌ను జతచేయవచ్చు. బదిలీని ఆఫ్-మార్కెట్ మోడ్‌లో చేయాలని గుర్తుంచుకోండి.

iv. పైన పేర్కొన్న విధంగా వారి ఈక్విటీ షేర్లు డీమ్యాట్ ఎస్క్రో ఖాతాలో జమ చేయబడతాయని మరియు ఆఫర్ వ్యవధి ముగిసేలోపు వారి దరఖాస్తు ఫారమ్ డీలిస్టింగ్ ఆఫర్‌కు రిజిస్ట్రార్‌కు చేరుతుందని నిర్ధారించుకోవడం పబ్లిక్ షేర్‌హోల్డర్‌ల బాధ్యత.

v. ఈక్విటీ షేర్లు సంబంధిత వాటాదారులకు చెల్లించాల్సిన/చెల్లించబడే వరకు డీమ్యాట్ ఎస్క్రో ఖాతాలో ఉంచబడతాయి. ఏదైనా సందర్భంలో, ఈక్విటీ షేర్లు ఆమెదించబడకపోతే, ఆమోదించబడని ఈక్విటీ షేర్లు పబ్లిక్ షేర్‌హోల్డర్ల డిపాజిటరీ ఖాతాకు తిరిగి జమ చేయబడతాయి.

vi. డీలిస్టింగ్ ఆఫర్‌లో టెండరింగ్ చేయడానికి ముందు అవసరమైన అన్ని అనుమతులను (కార్పొరేట్, చట్టబద్ధమైన లేదా రెగ్యులేటరీ ఆమోదాలతో సహా) పొందడం డీలిస్టింగ్ ఆఫర్‌లో టెండర్ చేసే వాటాదారుల బాధ్యత.

vii. డీలిస్టింగ్ ఆఫర్ కింద పొందే ఈక్విటీ షేర్‌లు అన్ని తాత్కాలిక హక్కులు, ఛార్జీలు మరియు భారాల నుండి ఉచితంగా పొందబడతాయి మరియు వాటికి జోడించబడిన అన్ని హక్కులతో కలిపి ఉంటాయి.

viii. కొంతమంది పబ్లిక్ షేర్‌హోల్డర్‌లు తమ ఆఫర్ లెటర్‌ను అందుకోకపోయినా లేదా తప్పుగా ఉంచిన సందర్భంలో, వారు రిజిస్ట్రార్ ది డీలిస్టింగ్ ఆఫర్‌కి వ్రాయడం ద్వారా కాపీని పొందవచ్చు. స్కైలైన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, చిరునామా : D-153-A, 1వ అంతస్తు, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఏరియా, ఫేజ్-1, న్యూ ఢిల్లీ-110020, భారతదేశం, 'స్కూటర్స్ ఇండియా లిమిటెడ్-డీలిస్టింగ్ ఆఫర్' అనే కవరును స్పష్టంగా సూచిస్తుంది. ఇంకా, పబ్లిక్ షేర్ హోల్డర్‌లు రిజిస్ట్రార్ ది డీలిస్టింగ్ ఆఫర్ వెబ్‌సైట్ నుండి ఆఫర్ లెటర్ యొక్క సాఫ్ట్ కాపీని పొందవచ్చు అంటే www.skylinerta.com లేదా మేనేజర్ యొక్క వెబ్‌సైట్ నుండి డీలిస్టింగ్ ఆఫర్‌ని పొందవచ్చు అంటే www.cornoratenrofessionals.com.

ix. మీ ఈక్విటీ షేర్‌లను అందించే విధానానికి సంబంధించి మీకు ఏదైనా స్పష్టత అవసరమైతే, దయచేసి డీలిస్టింగ్ ఆఫర్‌కు రిజిస్ట్రార్‌ను సంప్రదించండి లేదా డీలిస్టింగ్ ఆఫర్‌ను నిర్వహించండి.

**8.2. భౌతిక రూపంలో ఈక్విటీ షేర్లను కలిగి ఉన్న పబ్లిక్ వాటాదారుల కోసం ప్రక్రియ :**

8.2.1. జూలై 31, 2020 నాటి SEBI సర్క్యులర్ నంబర్. SEBI/HO/CFD/CMD1/CIR/P/2020/144 ప్రకారం, ఫిజికల్ ఫారమ్‌లో షేర్‌లను కలిగి ఉన్న పబ్లిక్ షేర్ హోల్డర్‌లు తమ ఈక్విటీ షేర్‌లను డీలిస్టింగ్ ఆఫర్ కింద పాల్గొనడానికి/టెండర్ చేయడానికి అనుమతించబడతారు. నిష్క్రమణ అవకాశాన్ని పొందాలనుకునే పబ్లిక్ షేర్ హోల్డర్‌లు మరియు డీలిస్టింగ్ ఆఫర్‌లో పాల్గొనాలని భావిస్తున్న వారు ధృవీకరణ ప్రక్రియల కోసం క్రింది పత్రాన్ని పంపవలసి ఉంటుంది:

i. ఒరిజినల్ షేర్ సర్టిఫికేట్ (లు) :

ii. చెల్లుబాటు అయ్యే షేర్ ట్రాన్స్‌ఫర్ ఫారమ్(లు) బదిలీదారులు (అంటే, అన్ని నమోదిత షేర్ హోల్డర్‌లు ఒకే క్రమంలో మరియు కంపెనీలో రిజిస్టర్ చేయబడిన నమూనా సంతకాల ప్రకారం) పూరించి సంతకం చేసి, బదిలీకి అధికారం ఇచ్చే సముచిత స్థలంలో తగిన సాక్ష్యమివ్వాలి. ధృవీకరణ, అవసరమైన చోట, (బొటనవేలు ముద్రలు, సంతకం వ్యత్యాసం మొదలైనవి) వారి అధికారిక ముద్ర క్రింద మేజిస్ట్రేట్/నోటరీ పబ్లిక్/బ్యాంక్ మేనేజర్ ద్వారా చేయాలి.

iii. స్వీయ-ధృవీకరించబడిన PAN కార్డ్ కాపీ (జాయింట్ హోల్డర్ల విషయంలో, అన్ని బదిలీదారుల PAN కార్డ్ కాపీలు) :

iv. వారు ఆఫర్ షేర్లను కలిగి ఉన్న క్రమంలోనే (ఆఫర్ షేర్లు ఉమ్మడి షేర్లలో ఉన్న సందర్భాలలో పబ్లిక్ షేర్ హోల్డర్లందరూ) సక్రమంగా సంతకం చేసిన దరఖాస్తు ఫారమ్ :

v. పవర్ ఆఫ్ అటార్నీ, కార్పొరేట్ ఆథరైజేషన్ (బోర్డు రిజల్యూషన్/నమూనా సంతకంతో సహా), మరణ ధృవీకరణ పత్రం మరియు వారసత్వ ధృవీకరణ పత్రం యొక్క నోటరీ చేయబడిన కాపీ లేదా అసలు వాటాదారు మరణించినట్లయితే, వర్తించే వీలునామా వంటి ఏవైనా ఇతర సంబంధిత పత్రాలు. అదనంగా, పబ్లిక్ షేర్ హోల్డర్ యొక్క చిరునామా కంపెనీ సభ్యుల రిజిస్టర్‌లో నమోదు చేయబడిన చిరునామా నుండి మార్పుకు గురైతే, పబ్లిక్ షేర్ హోల్డర్ ఏదైనా ఒక దానితో కూడిన చిరునామా రుజువు యొక్క స్వీయ-ధృవీకరించబడిన కాపీని సమర్పించవలసి ఉంటుంది. క్రింది పత్రాలు: చెల్లుబాటు అయ్యే ఆధార్ కార్డ్, ఓటరు గుర్తింపు కార్డు లేదా పాస్‌పోర్ట్ :

vi. డీలిస్టింగ్ ఆఫర్‌లో టెండర్ ఆఫర్ షేర్‌లకు సమ్మతిస్తూ జాయింట్ హోల్డర్‌ల ప్రకటన, వర్తిస్తే మరియు.

vii. వ్యక్తిగత/వ్యక్తిగతేతర వాటాదారుల కోసం FATCA మరియు CRS ఫారమ్‌లు.

8.2.2. ఈక్విటీ షేర్లను భౌతిక రూపంలో కలిగి ఉన్న పబ్లిక్ షేర్ హోల్డర్‌లు పూర్తి పత్రాల సెట్‌ను సమర్పించకపోతే ఈక్విటీ షేర్‌లు అంగీకరించబడవని గమనించాలి. అక్వైరర్ ద్వారా ఆఫర్ షేర్ల అంగీకారం పత్రాల ధృవీకరణకు లోబడి ఉంటుంది. డీలిస్టింగ్ ఆఫర్‌కి రిజిస్ట్రార్ ఈక్విటీ షేర్‌లు/షేర్ సర్టిఫికేట్‌లు మరియు బదిలీ ఫారమ్(లు)ను డీలిస్టింగ్ నిబంధనలకు అనుగుణంగా డీలిస్టింగ్ ఆఫర్ కింద తన బాధ్యతలను పూర్తి చేసే వరకు విశ్వసిస్తారు.

8.2.3. ఏదైనా పబ్లిక్ షేర్ హోల్డర్ ఆఫర్ లెటర్‌ను స్వీకరించడంలో విఫలమైతే లేదా తప్పుగా ఉంచినట్లయితే, కంపెనీ లేదా రిజిస్ట్రార్‌కు ఆఫర్‌కు వారి చిరునామాలో రాయడం ద్వారా కాపీని పొందవచ్చు, **"స్కూటర్స్ ఇండియా లిమిటెడ్-డీలిస్టింగ్ ఆఫర్"** అని స్పష్టంగా గుర్తు పెట్టండి.

8.2.4. ఈ డీలిస్టింగ్ ఆఫర్ కింద పొందే ఈక్విటీ షేర్‌లు అన్ని తాత్కాలిక హక్కులు, ఛార్జీలు మరియు భారాల నుండి ఉచితంగా పొందబడతాయి మరియు వాటికి జోడించబడిన అన్ని హక్కులతో కలిపి ఉంటాయి. ఏదైనా ఛార్జ్, తాత్కాలిక హక్కు లేదా భారానికి లోబడి ఉన్న ఈక్విటీ షేర్లు తిరస్కరించబడటానికి బాధ్యత వహిస్తాయి.

8.2.5. ఆఫర్‌లో టెండరింగ్ చేయడానికి ముందు అవసరమైన అన్ని ఆమోదాలు (కార్పొరేట్, చట్టబద్ధమైన లేదా నియంత్రణ ఆమోదాలతో సహా) పొందడం తమ షేర్‌లను టెండర్ చేసే పబ్లిక్ షేర్‌హోల్డర్‌లందరి బాధ్యత, వాటాదారు దరఖాస్తుకు అటువంటి అన్ని ఆమోదాల కాపీని జతచేయాలి.

8.2.6. నాన్-రెసిడెంట్ షేర్‌హోల్డర్‌లు తాము టెండర్ చేసిన షేర్ల కొనుగోలుకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) నుండి పొందిన అసలు అనుమతి కాపీని కూడా జతచేయాలి. ఒకవేళ అవసరమైన RBI అనుమతిని సమర్పించనట్లయితే, ఆఫర్‌లో టెండర్ చేయబడిన అటువంటి ఈక్విటీ షేర్లను తిరస్కరించే హక్కు అక్వైరర్‌కు ఉంది.

8.3. పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్స్ ("PoA హోల్డర్స్") ద్వారా పబ్లిక్ షేర్‌హోల్డర్ల తరపున ఈక్విటీ షేర్లు టెండర్ చేయబడిన సందర్భంలో, అప్లికేషన్ ఫారమ్‌లపై PoA హోల్డర్లు సంతకం చేయాలి. ఇంకా, PoA హోల్డర్‌లకు అనుకూలంగా అమలు చేయబడిన పవర్ ఆఫ్ అటార్నీ కాపీని కూడా అందించాలి, అలాంటి పవర్ ఆఫ్ అటార్నీ వారి డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో సక్రమంగా నమోదు చేయబడలేదు.

8.4. పబ్లిక్ షేర్ హోల్డర్‌లు దరఖాస్తు ఫారమ్‌తో పాటు వర్తించే విధంగా దిగువ పేర్కొన్న పత్రాలను సమర్పించవలసిందిగా అభ్యర్థించబడ్డారు :

| వర్గం | విధానం/సమర్పించాల్సిపత్రాలు |
|---|---|
| వ్యక్తిగత/HUF | 1. దరఖాస్తు ఫారమ్ సక్రమంగా పూరించి, నమోదిత వాటాదారు(లు)చే సంతకం చేయబడింది.<br>2. డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ యొక్క సక్రమంగా అమలు చేయబడిన/అంగీకరింపబడిన కాపీ/కంప్యూటర్ యొక్క ప్రింటవుట్ షేర్ల బదిలీ యొక్క నిర్ధారణ (షేర్ల యొక్క ఆన్‌లైన్ బదిలీ విషయంలో). |
| కార్పొరేట్ | 1. బోర్డు రిజల్యూషన్ ద్వారా అధికారికంగా అధికారం పొందిన అధీకృత సంతకం ద్వారా కార్పొరేట్ లా దరఖాస్తు ఫారమ్ సక్రమంగా నింపబడి సంతకం చేయబడింది.<br>2. డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ యొక్క సక్రమంగా అమలు చేయబడిన/అంగీకరింపబడిన కాపీ/కంప్యూటర్ యొక్క ప్రింట్ అవుట్ షేర్ల బదిలీ యొక్క నిర్ధారణ (షేర్ల యొక్క ఆన్‌లైన్ బదిలీ విషయంలో).<br>3. కార్పొరేట్ ఆథరైజేషన్/బోర్డ్ రిజల్యూషన్. |
| పవర్ ఆఫ్ అటార్నీ ("POA") ద్వారా సమర్పించబడిన బిడ్స్ | 1. POA హోల్డర్(లు) ద్వారా పూరించి, సంతకం చేసిన దరఖాస్తు ఫారమ్.<br>2. డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ యొక్క సక్రమంగా అమలు చేయబడిన/అంగీకరింపబడిన కాపీ/కంప్యూటర్ యొక్క ప్రింట్ అవుట్ షేర్ల బదిలీ యొక్క నిర్ధారణ (షేర్ల యొక్క ఆన్‌లైన్ బదిలీ విషయంలో).<br>3. డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో POA రిజిస్టర్ చేయకుంటే, PoA హోల్డర్‌లకు అనుకూలంగా PoA కాపీ సక్రమంగా అమలు చేయబడుతుంది. |
| సంరక్షకుడు | 1. సంరక్షకుడు/అప్లికేషన్ ఫారమ్ సక్రమంగా నింపబడి, అధీకృత సంతకందారుచే సంతకం చేయబడింది.<br>2. డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ యొక్క సక్రమంగా అమలు చేయబడిన/అంగీకరింపబడిన కాపీ/కంప్యూటర్ యొక్క ప్రింట్ అవుట్ ఉత్పత్తి చేయబడిన షేర్ల బదిలీ యొక్క నిర్ధారణ (షేర్ల యొక్క ఆన్‌లైన్ బదిలీ విషయంలో).<br>3. కార్పొరేట్ ఆథరైజేషన్/బోర్డ్ రిజల్యూషన్. |

**9.** కార్యాచరణ షెడ్యూల్

| Particulars | రోజు మరియు తేదీ |
|---|---|
| ప్రారంభ పబ్లిక్ ప్రకటన | బుధవారం, మే 03, 2023 |
| కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఆమోదించిన డీలిస్టింగ్ ఆఫర్ ఆమోదం కోసం రిజల్యూషన్. | బుధవారం, మే 24, 2023 |
| కంపెనీ వాటాదారులు ఆమోదించిన డీలిస్టింగ్ ఆఫర్ ఆమోదం కోసం తీర్మానం. | బుధవారం, జూలై 05, 2023 |
| BSE నుండి సూత్రప్రాయ ఆమోదం పొందిన తేదీ. | సోమవారం, అక్టోబర్ 30, 2023 |
| పేర్కొన్న తేదీ లేదా *లెటర్ ఆఫ్ ఆఫర్ పంపబడే వాటాదారుల పేర్లను నిర్ణయించడం. | గురువారం, డిసెంబర్ 07,2023 |
| వార్తాపత్రిక ప్రకటన ప్రచురణ తేదీ | శుక్రవారం, డిసెంబర్ 08, 2023 & శనివారం డిసెంబర్ 09,2023 |
| ఆఫర్ లేటర్ పంపాడానికి చివరి తేది | గురువారం, డిసెంబర్ 21, 2023 |
| ఆఫర్ ప్రారంభ తేదీ | మంగళవారం, డిసెంబర్ 26, 2023 |
| ఆఫర్ ముగింపు తేదీ | శుక్రవారం, ఏప్రిల్ 05,2024 |
| కొనుగోలుదారు ద్వారా షేర్ల ధృవీకరణ మరియు ఆమోదం కోసం చివరి తేదీ. | శుక్రవారం, ఏప్రిల్ 26, 2024 |
| పరిశీలన చెల్లింపు కోసం ప్రతిపాదిత తేదీ. | మంగళవారం, ఏప్రిల్ 30, 2024 |

గమనిక: SEBI ద్వారా 2024 సంవత్సరానికి పబ్లిక్ సెలవుల ప్రకటనపై ఆధారపడి పై షెడ్యూల్ మారవచ్చు.

(☆) పేర్కొన్న తేదీ పబ్లిక్ షేర్ హోల్డర్‌ల పేరును నిర్ణయించడం కోసం మాత్రమే, ఆఫర్ లెటర్ ఎవరికి పంపబడుతుందో. అయితే, కంపెనీకి చెందిన పబ్లిక్ షేర్ హోల్డర్లందరూ డీలిస్టింగ్ ఆఫర్‌లో పాల్గొనడానికి అర్హులు.

**10. సమ్మతి అధికారి**

10.1. కంప్లయన్స్ఆఫీసర్ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

**పేరు: మిస్టర్ రాజ్ శేఖర్ తివారీ చిరునామా:** 3/481, 1వ అంతస్తు, వికల్ప ఖండ్, గోమ్తి నగర్, లక్నో, ఉత్తరప్రదేశ్-226010 ఇ.మెయిల్: **cssootersindia@gmail.com.**

**ఫోన్ నంబర్: 0522-3178490.**

10.2. పబ్లిక్ షేర్ హోల్డర్‌లకు క్రెడిట్ రాకపోవడం లేదా ఆఫర్ షేర్‌ల చెల్లింపు లేదా డీలిస్టింగ్ ప్రాసెస్ మరియు ప్రొసీజర్ గురించి ఏవైనా సందేహాలు ఉంటే, వారు ఆఫర్‌కు రిజిస్ట్రార్‌కు లేదా ఆఫర్ మేనేజర్‌కి వాటిని పరిష్కరించవచ్చు.

| Corporate Professionals | Skyline Financial Services Pvt. Ltd. |
|---|---|
| కార్పొరేట్ ప్రొఫెషనల్స్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ | స్కైలైన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| **D-28, సౌత్ ఎక్స్‌టెన్షన్ పార్ట్-1, న్యూఢిల్లీ-110049, ఇండియా** | **D-153-A, 1వ అంతస్తు, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఏరియా, ఫేజ్-1,న్యూఢిల్లీ-110020,ఇండియా** |
| సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీమతి.అంజలి అగర్వాల్, ఫోన్: **011-40622230/40622209** | సంప్రదింపు వ్యక్తి: శ్రీ పవన్‌సింగ్ బిష్ట్: ఫోన్: **011-26812682/83 & 40450193 నుండి 97** |
| ఇ-మెయిల్: **mb@indiacp.com;** వెబ్‌సైట్: **www.corporateprofessionals.com** | ఇ-మెయిల్: **admin@skylinerta.com;** వెబ్‌సైట్: **www.skylinerta.com** |
| **SEBI** రిజిస్ట్రేషన్ నంబర్: **INM000011435** | **SEBI** రిజిస్ట్రేషన్ నంబర్: **INR000003241** |
| చెల్లుబాటు వ్యవధి:శాశ్వతం | చెల్లుబాటు వ్యవధి:శాశ్వతం |
| కార్పొరేట్ గుర్తింపు సంఖ్య: **U74899DL2000PTC104508** | కార్పొరేట్ గుర్తింపు సంఖ్య: **U74899DL1995PTC071324** |

అక్వైరర్ కోసం మరియు తరపున

సం/- అమిత్ శ్రీవాత్సవ్

ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**తేది : 06.12.2023**

ప్రదేశం : జగదీష్‌పూర్

# కొత్త మంత్రుల జీవిత విశేషాలు

## రేవంత్ ప్రస్థానం ఇలా..

### జెడ్‌పిసి నుంచి సిఎం వరకు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఎల్‌బిస్టేడియంలో అట్టహాసంగా జరిగింది. జెడ్‌పిటిసి నుంచి సిఎంగా అంచలంచెలుగా రేవంత్‌రెడ్డి ఎదిగారు. రేవంత్ రాజకీయ ప్రస్థావం వివిధ దశలలో కొనసాగింది. అనుముల రేవంత్‌రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో 1968 నవంబరు 8న జన్మించారు. తల్లిదండ్రులు నర్సింహారెడ్డి, రామచంద్రమ్మ. వనపర్తిలో పాలిటెక్నిక్ చదివారు. ఆయన ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గ్రాడ్యుయేషన్ పట్టా తీసుకున్నారు. రేవంత్‌రెడ్డి మొదటి ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదు. మొదట 2002లో టిఆర్ఎస్(ప్రస్తుతం బిఆర్ఎస్)లో చేరారు. ఆ పార్టీలో కొంత కాలమే కొనసాగి, ఆ తరువాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. మొదటిసారిగా 2006లో జెడ్‌పిటిసి స్థానానికి స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీచేశారు. అక్కడ గెలుపొందారు. తన సొంతూరైన కొండా రెడ్డిపల్లి అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న కల్వకుర్తి నియోజకవర్గంలో మిడ్జిల్ మండంలోని అధికార కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలను కూడాగట్టి స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అనంతరం 2007లో స్థానిక సంస్థల ఎమ్మె ల్సీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్‌లో గెలుపొందారు. ఆ తరువాత 2008లో రేవంత్‌రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేశారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి బరిలో దిగారు. కాంగ్రెస్ అభ్యర్థి గురునాథ్‌రెడ్డిపై 6989 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. 2014 ఎన్నికలో 14,614 ఓట్ల ఆధిక్యంతో రెండోసారి అక్కడే ఎమ్మెల్యే విజయంసాధించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్‌గా, శాసనసభ పక్ష నేతగా తెలంగాణ అసెంబ్లీలో బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఉన్నారు. 2017లో కాంగ్రెస్‌లో చేరారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొండగల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2019 మే నెలలో జరిగిన లోకసభ ఎన్నికల్లో మల్కాజిగిరి స్థానం నుంచి ఎంపిగా విజయం సాధించారు. 2021లో పిసిసి అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టి కొత్త ఊపును తీసుకుని వచ్చి శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేసి 83 ప్రచార సభలో పాల్గొన్నారు. మూడేళ్లలో ఎవరికి దక్కని హోదాతో కాంగ్రెస్ అధిష్టానం ఆయనకి కీలక బాధ్యతలు అప్పగించింది.



అనుముల రేవంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి

## భట్టిని వరించిన ఉపముఖ్యమంత్రి పదవి



మల్లు భట్టి విక్రమార్క, డిప్యూటీ సిఎం

మల్లు భట్టి విక్రమార్క 1961 జూన్ 15న మణిమ్మ, అఖిలాండ దంపతులకు జన్మించారు. రాజనీతి శాస్త్రంలో పోస్టు గ్రాడ్యుయేషన్ చేశారు. ఆయన భార్య మల్లు నందిని, ఇద్దరు కుమారులు సూర్య విక్రమాదిత్య, సహేంద్రవిక్రమాదిత్య ఉన్నారు. విద్యార్థిదశ నుండి తన సోదరుడు మాజీ పిసిసి అధ్యక్షుడు మల్లు అనంత రాములు ద్వారా రాజకీయ ఓనమాలు నేర్చుకున్న మల్లుభట్టివిక్రమార్క ఎన్ఎస్‌యూఐ కార్యకర్త నుండి పిసిసి కార్యదర్శిగా పార్టీ పదవుల్లో ఎదిగారు. నిబద్ధత కలిగిన కార్యకర్తగా పార్టీకి విధేయునిగా ఉంటూ తన ప్రజాప్రతినిధిగా జీవితాన్ని ఆరంభించేందుకు అనేక ఒడిదొడుగులు ఎదుర్కొన్నారు. స్వర్గీయ సిఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆశీస్సులతో 2007లో ఎమ్మెల్సీగా గెలిచి రెండేళ్ళు కొనసాగారు. ఈప్రాంతానికి ప్రాతినిధ్యంవహించి మంత్రిగా పనిచేసిన శీలంసిద్దారెడ్డి తదనంతరం సుధీర్ఘకాలం కమ్యూనిష్టుల ఏలుబడిలో కొనసాగిన మధిరస్థానానికి ఆయనకు డిలిమిటేషన్ ప్రక్రియతో మధిర ఎస్సీ రిజర్వ్‌కాబడిన స్థానానికి 2009లో శాసనసభ్యునిగా కాంగ్రెస్‌పార్టీ టిక్కెట్‌తో గెలుపొందారు.అప్పటినుండి 2014,2018తోపాటు ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో గెలుపొందారు. 1990-92వరకు పిసిసి ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా, 2000-03వరకు పిసిసి కార్యదర్శిగా వ్యవహరించారు. అంతకుముందు ఆంధ్రాబ్యాంకు డైరెక్టర్‌గా 1994-2000వరకు సేవలం దించారు. 2007-2009వరకు శాసనమండలి సభ్యునిగా, 2009 ఎన్నికల్లో మధిర శాసనసభ్యునిగా ఎన్నిక వైఎస్ ప్రభుత్వంలో ఛీఫ్‌విప్‌గా, ఆ తరువాత డిప్యూటీస్పీకర్‌గా పదవులు చేపట్టారు. 2014లో కూడా రెండవసారి ఎమ్మెల్యేగా గెలిచారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసారు. 2018ఎన్నికల్లో పార్టీ ప్రచారకమిటిభాద్యతలు నిర్వహించారు.మూడోసారి గెలిచిన ఈయన సిఎల్‌పి లీడర్‌గా కొనసాగారు.

## సూర్యాపేట జిల్లా నుంచి ఉత్తమ్

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ముందుగా ఊహించి నట్లుగానే సూర్యాపేట జిల్లాకు కీలక మంత్రి పదవి కేటాయించారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి హోంశాఖ ఇచ్చారు. 1994లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. పార్టీని అంటిపెట్టుకుని ఎమ్మెల్యే, మంత్రి, టిపిసిసి అధ్యక్షుడిగా పలు పదవులను నిర్వహించి ప్రజల, కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. అధిష్టానానికి విధేయుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కోదాడ, హుజూర్‌నగర్ నియోజక వర్గాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి త ల్లిదండ్రులు నలమాద పురుషోత్తంరెడ్డి, ఉషాదేవి. భార్య పద్మావతిరెడ్డి. ఆమె కోదాడ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 1962, జూన్ 20న తాటిపాముల, తొండ తిరుమలగిరి మండలం, సూర్యాపేట జిల్లాలో జన్మించారు. నేషనల్ డిఫెన్స్ నుండి గ్రాడ్యుయేట్ అకాడమీ పొందారు. సీనియర్ కమర్షియల్ పైలెట్ హోల్డర్ లైసెన్స్, ఐఎఎఫ్‌లో ఫైటర్ పైలట్‌గా పనిచేశారు. ఫ్రంట్ లైన్ ఫైటర్ స్క్వాడ్రన్‌లలో ఎంఐజి-21, ఎంఐజి - 23, విమానాలను నడిపారు. పాకిస్తాన్‌లో భారత వైమానిక దళంలో పనిచేశారు. రాష్ట్రపతి భవన్‌లో కంట్రోలర్‌గా పనిచేశారు. 1994లో కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ తరపున రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 2018లో హుజూర్‌నగర్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది ఆ తరువాత రాజీనామాచేసి నల్లగొండ ఎంపిగా గెలుపొందారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2019లో నల్లగొండ నుండి ఎంపిగా గెలుపొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 610 జీవో చైర్మన్‌గా, కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేశారు. తెలంగాణ ఆవిర్భవించిన అనంతరం టిపిసిసి అధ్యక్షుడిగా నియామకమై ఏడు సంవత్సరాల పాటు పనిచేశారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు. ప్రస్తుతం ఎఐసిసి స్క్రీనింగ్ కమిటీ సభ్యుడిగా, అదే విధంగా పిసిసి స్క్రీనింగ్ కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. మొదటి నుండి పార్టీలో క్రియాశీలకంగా పనిచేసు_న్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సేవలను గుర్తించి రాష్ట్ర హోంశాఖ మంత్రిగా కీలక పదవిని అప్పగించారు.



నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,

## అందోలుకు అందలం..మళ్లీ మంత్రిగా రాజనర్సింహ



దామోదర్ రాజనర్సింహ,

**జోగిపేట, డిసెంబరు 7, ప్రభాతవార్త:** అందోలు నియోజకవర్గానికి అందలం దక్కింది. తాజాగా జరిగిన ఎన్నికల్లో ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ గెలుపొందటం, మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ గెలుపొంది అధికారం చేపట్టడం జరిగింది. అయితే నూతనంగా ఏర్పాటుచేసిన కేబినెట్‌లో రాజనర్సింహకు చోటుకల్పించి కీలకశాఖ అయిన ఆరోగ్య శాఖను కేటాయించారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం అనంతరం మంత్రిగా దామోదర్ రాజనర్సింహ ప్రమాణం చేశారు. ఆయనకు ఆరోగ్యశాఖను కేటాయించారు. దామోదర్ రాజనర్సింహకు మంత్రి పదవి దక్కటం ఇది మూడోసారి 1989లో అందోలు నుంచి రాజకీయ అరంగేట్రం చేసిన రాజనర్సింహ ఇక్కడి నుంచి నాలుగుసార్లు గెలుపొందారు. 2004, 2009లో గెలుపొందిన రెండుసార్లు రాజనర్సింహకు కేబినెట్‌లో చోటుదక్కింది. ఆయన ప్రాథమిక విద్యాశాఖ మంత్రిగా, ఉన్నతవిద్య, మార్కెటింగ్‌శాఖ మంత్రిగా పనిచేయటంతో పాటుగా ఉమ్మడి రాష్ట్రంలో నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉపముఖ్యమంత్రిగా కూడా ఆయన పనిచేశారు. తాజాగా ఈ సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందిన రాజనర్సింహకు ఆరోగ్య శాఖను కేటాయించారు.

### తండ్రికి వారసుడిగా రాజకీయాల్లోకి..

ఉమ్మడి రాష్ట్రంలో దామోదర్ రాజనర్సింహ తండ్రి రాజనర్సింహ అందోలు నియోజకవర్గంనుంచే శాసనసభ్యుడిగా గెలుపొంది మంత్రిగా పనిచేశారు. ఆయన మరణానతంరం అనూహ్యంగా రాజనర్సింహ రాజకీయ అరంగేట్రం చేశారు. 1989లో అందోలు నుంచి మొదటిసారిగా శాసనసభకు పోటీచేసి గెలుపొందారు. ఆ సమయంలో ఆయనకు ఎస్సీ కార్పొరేషన్ పదవిని కట్టబెట్టారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో వరుసగా ఓటమిపాలయ్యారు. తరువాత 2004, 2009లో గెలుపొంది మంత్రి వర్గంలో చోటుదక్కించుకున్నారు. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ అయిన రాజనర్సింహ రాజకీయాల్లో మంచి ప్రజ్ఞావంతుడు. అందోలుతో వారి కుటుంబానికి నాలుగుదశాబ్దాల అనుబంధం ఉండటంతో నియోజకవర్గంలో అందరితో సత్సంబంధాలు ఉండటంతోపాటు నియోజకవర్గంలో మంచి పట్టున్న నాయకుడిగా ఆయనకు పేరుంది. రాజకీయంలో సదీర్ఘమైన అనుభవం ఉన్న దామోదర్‌ది రాజకీయాల్లో మిగతా వారికి భిన్నంగా ఉంటారు.

## ఖమ్మం జిల్లా నుంచి తుమ్మల



తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో 1953 నవంబరు 15న తుమ్మల నాగేశ్వరరావు జన్మించారు. 1983లో రాజకీయ ప్రవేశం చేసిన బీకాం ఉత్తీర్ణులయ్యారు. ఆయనకు భార్య భ్రమరాంబ, ఇద్దరు కూతుళ్లు, మోహిని పోపూరి, చంద్రిక వల్లభనేని, కుమారుడు తుమ్మల యుగంధర్ ఉన్నారు. ఖమ్మం జిల్లా రాజకీయాల్లో తుమ్మలది విశిష్ట స్థానం.
రాష్ట్రంలోని ప్రధాన పార్టీని ఒంటి చేత్తో మూడు దశాబ్దాల పాటు ఆయన నడిపించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఆయన క్రియాశీలకంగా పనిచేశారు. తన అనుచరులను ఎందరినో నాయకులుగా తీర్చిదిద్దారు. 1982 సెప్టెంబర్‌లో చర్ల మండలం ఏటుపాక గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ సమక్షంలో ఆయన పార్టీ సభ్యత్వం తీసుకున్నారు.
1985,1994,1999,2009 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుండి, 2016లలో తెరాస పార్టీ నుండి అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. 2015లో మండలికి ఎన్నికయ్యారు. 1985 నుంచి 1988 వరకు ఎన్టీఆర్ మంత్రివర్గంలో చిన్న నీటిపారుదల శాఖ మంత్రిగా, 1994 నుంచి 1999 వరకు ఎన్టీఆర్, చంద్రబాబుల మంత్రివర్గంలో చిన్న నీటి పారుదల, ఎక్సైజ్ శాఖ మంత్రిగా, 1999 నుంచి 2004 వరకు చంద్రబాబు మంత్రి వర్గంలో భారీ నీటిపారుదల, రోడ్లు భవనాల శాఖల మంత్రిగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ మంత్రిర్గంలో 2015 నుంచి 2018 వరకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, రోడ్లు, భవనాల శాఖల మంత్రిగా పనిచేసారు.

## దనసరి సీతక్కకు మంత్రి పదవి



దనసరి అనసూయ (సీతక్క)

**ములుగు, డిసెంబరు 7, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీకి చెందిన జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి దనసరి అనసూయ (సీతక్క) ములుగు అసెంబ్లీ స్థానానికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగజ్యోతిపై పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఎన్నిక కావడంతో ఆయన కేబినెట్‌లో సీతక్కకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పదవి దక్కింది. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో సీతక్క గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసింది. ములుగు జిల్లా జగ్గన్నపేటకు చెందిన దనసరి సమ్మయ్య-సమ్మక్క దంపతులకు 9 జూలై, 1971లో జన్మించారు. జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉంటూ స్థానిక బాలికల పాఠశాలలో చదువుకుంది. 1988లో 10 వ తరగతి చదువుకుంటున్న సందర్భంలో పూలన్‌దేవి రచనల నుండి ప్రేరణ పొంది నక్సల్స్ సిద్దాంతాలపట్ల ఆకర్షితురాలై జనశక్తి సిపిఐ (ఎంఎల్) నక్సల్ గ్రుపులో చేరారు. పార్టీలో ఉన్నత స్థాయిలో ఉన్న కొత్తగూడ మండలానికి చెందిన తన మేనబావ కుంజ శ్రీరామును వివాహం చేసుకోగా వారికి కుమారుడు సూర్య జన్మించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతాల్లో అజ్ఞాత నక్సలైట్‌గా జనశక్తి పార్టీ కార్యకలాపాలు నిర్వహించారు. 1997లో అజ్ఞాత జీవితాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. పార్టీ నుండి బయటికి వచ్చాక మొదట న్యాయవాద విద్యను అభ్యసించి లా పట్టా పొందారు. 2022లో ఆదివాసీ గిరిజన తెగ అయిన గొత్తికోయ వెనుకబాటుపై ఉస్మానియా యూనివర్శిటీలో రీసెర్చ్ చేసి పీహెచ్‌డీ సాధించారు. 2004లో ములుగు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా, కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్యాపై పోటీ చేసి ఓటమి పాలైంది. 2009 ఎన్నికల్లో మహాకూటమి అభ్యర్థిగా టిడిపి తరపున పోటీ చేసిన సీతక్క పొదెం వీరయ్యాపై గెలిచి తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటం, 2014 లో జరిగిన ఎన్నికల్లో ములుగు అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి బిఆర్ఎస్ అభ్యర్థి అజ్మీర చందూలాల్ చేతిలో ఓడిపోయారు. సీతక్కకు అత్యంత సన్నిహితుడిగా రేవంత్‌రెడ్డితో కలిసి కాంగ్రేస్ పార్టీలో చేరి, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి అజ్మీర చందూలాల్‌పై పోటీచేసి 22,671 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆమె ఎమ్మెల్యేగా గెలుపొందడం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం, సీతక్కకు మంత్రి పదవి రావడంతో ములుగు నియోజకవర్గానికి చెందిన కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు, సీతక్క అభిమానులు, ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు ఆనందం చేస్తున్నారు.

## కేబినేట్‌లో 'కొండా'కు చోటు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** కాంగ్రెస్ అధిష్ఠానానికి విధేయులు.. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్‌కు, నేడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నమ్మకస్తులుగా తెలుగు రాష్ట్రాలకు సుపరిచితులుగా పేరున్న కొండా దంపతులు పట్టుదలకు మారుపేరు తెగించి కొట్లాడటమే వారి నైజం. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో పేరున్న కొండా సురేఖ మురళీధర్‌రావులకు సీఎం రేవంత్ కేబినెట్‌లో ఓరుగల్లు నుండి చోటుదక్కింది. కాంగ్రెస్ అధిష్టానం ఆశిస్సులతో గురువారం హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమ మంత్రిగా కొండా సురేఖ ప్రమాణ స్వీకారం చేశారు.
కొండా సురేఖ 1995లో భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ప్రోత్సాహంతో రాజకీయ అరంగ్రేటం చేసి మొట్టమొదటగా గీసుగొండ ఎంపిపిగా మొదలైన రాజకీయ ప్రస్థానం రెండు సార్లు శాయంపేట నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. మూడో సారి పరకాల శాసన సభ్యురాలిగా ఎన్నికై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా స్త్రీ శిశు శాఖామంత్రిగా వైఎస్ క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. అనంతరం 2014లో మారిన రాజకీయాల పరిణామాల నేపథ్యంలో వరంగల్ తూర్పునుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందారు. అనంతరం 2018లో టిఆర్ఎస్ అధినేత కేసిఆర్‌ను విభేదించి ఆ పార్టీకి రాజీనామా చేసి 2018లో కాంగ్రెస్ సొంతగూటికి చేరారు. నాడు అదిష్టానం పరకాల నుండి టిక్కెట్ కేటాయించగా పోటీ చేసి ఓడిపోయారు.
నాటి నుండి నేటి 2023 వరకు పదవి లేకున్నా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ టిపిసిసి అధ్యక్షులు ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డికి విధేయురాలుగా ఉంటూ కాంగ్రెస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వస్తున్నారు.పుట్టినతేది: 19-08- 1965 ఆగస్టు 19న ప్రస్తుత వరంగ్‌లో పుట్టిన కొండా సురేఖ బికాం విద్యాభ్యాసం చేశారు. పద్మశాలి సామాజికి వర్గానికి చెందిన తుమ్మ సురేఖ కొండా మురళిని ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి కూతురు సుస్మితపటేల్ ఉన్నారు. 1995లో గీసుగొండ మండలం నుండి ఎంపిపిగా ఎన్నికయ్యారు. 1999లో వరంగల్ జిల్లా శాయంపేట ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004లో మరోసారి శాయంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అయ్యారు. ప్రస్తుతం వరంగల్ తూర్పు నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.



కొండా సురేఖ

## కేబినెట్‌లోకి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**జననం:** 1965, అక్టోబర్ 28న రాఘవరెడ్డి, స్వరాజ్యం దంపతులకు ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని నారాయణపురంలో జన్మించారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన 1984లో కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఇంటర్ విద్యను, హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం దూరవిద్యలో బిఏ డిగ్రీని పూర్తి చేశారు. ఏలూరులోని సీఆర్‌రెడ్డి కళాశాలలో ఎల్‌ఎల్‌బీ విద్యను పూర్తి చేశారు. పొంగులేటికి 1992, మే 8న పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామానికి చెందిన మాధూరితో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు (హర్షారెడ్డి), ఒక కుమార్తె (స్వప్ని) ఉన్నారు.



పొంగులేటి శ్రీనివాసరెడ్డి,

**వ్యాపార జీవితం :** 1985లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామోదయ పథకంలో పేరువంచ మేజర్‌పై క్రాస్‌వాల్ నిర్మాణం చేశారు. ఆ క్రాస్‌వాల్ నిర్మాణం వల్ల 450 ఎకరాల భూమి సాగులోకి వచ్చింది. అలా కాంట్రాక్టర్‌గా మారి ప్రభుత్వం తరుపున అనేక నిర్మాణాలు చేశారు. అలా ఉన్నత స్థితికి ఎదుగుతూ వచ్చారు. తల్లిదండ్రుల పేరుతో పీఎస్ఆర్ ట్రస్టు పేరుతో అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. ఆయా గ్రామాల్లో మంచి నీటి ఎద్దటి సమయంలో ఉచితంగా తాగునీరు సరఫరా చేయడం, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, చదువుకునేందుకు స్థోమత లేని విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు అందించడం, క్రీడా పోటీలు నిర్వహించి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించారు.

**రాజకీయ ప్రస్థానం :** దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గారి మీద అభిమానంతో 2013 ఫిబ్రవరి 23న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014లో తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. 2014లో జరిగిన 16వ లోక్‌సభ ఎన్నికలలో ఆ పార్టీ తరుపున ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గం నుండి పోటీ చేసి టీడీపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావుపై 11,974 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. పాలేరు ఉప ఎన్నికల సమయంలో 2016 మే 3వ తేదీన సీఎం కేసీఆర్ ఆహ్వానం మేరకు టీఆర్ఎస్ ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2014 సెప్టెంబర్ 1 నుండి 2019 వరకు రవాణా, పర్యాటక, సాంస్కృతిక శాఖ స్టాండింగ్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఎనర్జీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన సంప్రదింపుల కమిటీలో సభ్యులుగా పనిచేశారు.ఏడేళ్లుగా పార్టీ విధేయతగా ఉంటూ పార్టీ అభివృద్ధితో పాటు ఆయా ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థుల గెలుపునకు తీవ్రంగా కృషి చేస్తున్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తనకు సముచితమైన ప్రాధాన్యత ఇవ్వలేదనే ఆవేదనతో 2033 జనవరి 1వ తేదీ నుంచి తనతో పాటు తన అనుచరులు కేసీఆర్‌పై తిరుగుబాటు జెండాను ఎగురవేశారు. ఈ నేపథ్యంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పేర్కొంటూ 10 ఏప్రిల్ 2023న బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కమిటీ నాయకత్వం పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది.

**నేడు మంత్రిగా :** కాంగ్రెస్ పార్టీలో చేరిన పొంగులేటికి పాలేరు సీటు కేటాయించిన అధిష్ఠానం ఆయన అనుచరులకు కూడా మరో మూడు స్థానాలలో టికెట్లు ఇచ్చింది. పాలేరు నుండి 56వేల భారీ మెజార్టీతో విజయం సాధించిన పొంగులేటికి తొలిసారిగా మంత్రి పదవి వరించింది.

## శ్రీధర్‌బాబుకు మంత్రివర్గంలో చోటు

**మంథని-ప్రభాతవార్త:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంథని నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఐదవ సారి ఎన్నికైన దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు కు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖను కేటాయించారు. గురువారం జరిగిన మంత్రివర్గ విస్తరణలో భాగంగా సీనియర్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు ప్రతిష్టాత్మకమైన ఆర్థిక శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించారు. కీలకమైన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖను శ్రీధర్‌బాబు కు కేటాయించడం పట్ల పలువూరు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్ కు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖను కేటాయించడం పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా కరీంనగర్ జిల్లా నుండి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్ కు రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం దక్కుతోందని వార్త పత్రిక ముందే తెలిపిన విషయం తెలిసిందే.



దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

### శ్రీధర్‌బాబు ప్రస్థానం

1969లో కాటారం మండలం ధన్వాడలో జననం
**తల్లిదండ్రులు :** దుద్దిళ్ల శ్రీపాదరావు, జయమ్మ
**భార్య పిల్లలు :** శైలజా రామయ్యార్ (సీనియర్ ఐఏఎస్) ఇద్దరు పిల్లలు
**విద్యాభ్యాసం :** న్యాయవాద విద య్‌లో ఉత్తీర్ణత ఉమ్మడి రాష్ట్ర హైకోర్టులో న్యాయవాది
**రాజకీయ అరంగేట్రం :** తండి దివంగత స్పీకర్ శ్రీపాదరావు హత్య అనంతరం రాజకీయ ప్రవేశం
**ఎమ్మెల్యేగా :** 1999 తొలిసారిగా మంథని ఎమ్మెల్యేగా ఎన్నికైనారు. వరుసగా 2004, 2009, 2018, 2023లో ఎమ్మెల్యేగా గెలుపొందారు.
**పదవులు :** 2004-06 వరకు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు
2004-08 వరకు ప్రభుత్వ విప్, 2009-14 వరకు ఉమ్మడి రాష్ట్రంలో మంత్రి, 2014లో తెలంగాణ ఉద్యమ సమయంలో మంథనిలో ఓటమి.
2018లో తిరిగి మంథని ఎమ్మెల్యేగా విజయం, 2023లో 5వ సారి మంథని ఎమ్మెల్యేగా ఎన్నిక మళ్లీ మంత్రి పదవి, 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో టిపిసిసి మ్యానిఫెస్టో కమిటి చైర్మన్‌గా శ్రీధర్‌బాబు వ్యవహరించారు.

## మెరుగైన పాలన అందిస్తాం: కోమటిరెడ్డి

**ప్రభాతవార్త, నల్లగొండ :** తెలంగాణ రాష్ట్ర మూడో ముఖ్యమంత్రిగా అనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూపుదిద్దుకుంది. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో నల్లగొండ జిల్లాకు చెందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురువారం పురపాలక శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారోత్వవంను చేపట్టారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లాలో అత్యంత ప్రజాదారణ పొందిన వ్యక్తి. నల్లగొండ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ బలమైన నాయకత్వంలో అనునిత్యం ప్రజలకు తోడుగా ఉంటూ అనునిత్యం పేద ప్రజల కోసం పరితపించే నాయకుడు. నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకొచ్చి కాంగ్రెస్ కంచుకోటగా నిలపారు. గతంలో కమ్యూనిస్టుల కంచుకోటను కాంగ్రెస్ కంచుకోటగా రూపుదిద్దారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 1963, మే 23న జన్మించాడు బ్రాహ్మణవెల్లంల గ్రామం, నార్కట్‌పల్లి మండలం నల్లగొండ జిల్లా. తల్లిదండ్రులు కోమటిరెడ్డి పాపిరెడ్డి, సుశీలమ్మ, ఐదుగురు సోదరులు, ముగ్గురు సోదరీమణులు ఉన్నారు. సతీమణి సబితరెడ్డి, కూతురు శ్రీనిధిరెడ్డి, అల్లుడు ప్రవీణ్‌రెడ్డిలు. ఈయన విద్యాభ్యాసం బీ.టెక్(బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్).



కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

### రాజకీయ రంగ ప్రవేశం

విద్యార్థి దశ నుండే రాజకీయాల్లో ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా, యువజన నాయకుడిగా కాంగ్రెస్ పార్టీకి కీలకంగా పనిచేశారు. 1991 నుండి చురుకైన పాత్ర పోషించారు. 1999లో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ నుండి టిక్కెట్ సాధించి శాసనసభకు ఎన్నికయ్యారు. వరుసగా 1999,2004, 2009,2014,2023 ఎన్నికల్లో విజయం సాదించారు. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి, రోశయ్యల మంత్రి వర్గంలో ఐటీ, యువజన సర్వీసుల శాఖ, కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రివర్గంలో మౌళిక వసతులు, పెట్టుబడులు, రేవుల శాఖ మంత్రిగా కొనసాగారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో 2011 అక్టోబర్ నెలలో తన మంత్రి పదవిని త్యాగం చేశారు. 2018లో కంచర్ల భూపాల్‌రెడ్డిపై అతి తక్కువ మెజార్టీతో ఓటమి చెందారు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేసి బూర నర్సయ్యగౌడ్‌పై విజయం సాధించారు. 2023 నవంబర్ 30న జరిగిన శాసనసభ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డిపై 54,342 ఓట్ల మెజార్టీతో ఐదవ సారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు.

## మంత్రివర్గంలో కొల్లాపూర్ బిడ్డ

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 7, ప్రభాతవార్త:** కొల్లాపూర్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావుకు రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో చోటు దక్కింది. తెలంగాణ నూతన రెండో సీఎంగా ఎనుముల రేవంత్‌రెడ్డి గురువారం ప్రమాణస్వీకారం చేయగా ఆయనతోపాటు 11మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. అందులో ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావుకు స్థానం దక్కింది. నూతన మంత్రివర్గంలో స్థానం లభించడంపై ఉమ్మడి జిల్లా నేతలు జూపల్లికి శుభాకాంక్షలు తెలిపారు. ఓసీ, వెలమ సామాజిక వర్గానికి చెందిన జూపల్లి కృష్ణారావు 1955 ఆగస్టు 10న ప్రస్తుతం నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దదగడలో జన్మించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఏ పూర్తి చేశారు. ఆయన భార్య సుజన, ఇద్దరు కుమారులు వరుణ్, అరుణ్ ఉన్నారు. జూపల్లి కృష్ణారావు బ్యాంక్ ఉద్యోగిగా తన కెరీర్ ప్రారంభించారు. అంచెలంచెలుగా ఎదిగి నిర్మాణ రంగంలోనూ ఎన్నో విజయాలు సాధించారు.
జూపల్లి కృష్ణారావు 1999,2004,2009, 2012,2014లో కొల్లాపూర్ ఎమ్మెల్యేగా గెలిచారు. కొల్లాపూర్ వరుసగా 5సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన చరిత్ర జూపల్లిది. వైస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన మంత్రివర్గంలో ఆహార, పౌరసరఫరాలు, లీగల్ కొలతలు వినిమయ వ్యవహారాల మంత్రిగా పనిచేశారు. తదనంతరం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రి వర్గంలో ఎండోమెంట్ శాఖ మంత్రిగా కూడా పని చేశారు.
2011అక్టోబర్‌లో కాంగ్రెస్ పార్టీని వీడి టీఆర్ఎస్‌లో చేరారు. 2011జూలై 4న తెలంగాణ ఉద్యమం సమయంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి 2012మార్చి 26న జరిగిన ఉప ఎన్నికలో తిరిగి ఎన్నికయ్యారు. 2014లో తెలంగాణ ప్రభుత్వంలో 72,741 ఓట్ల తేడాతో బీరం హర్షవర్ధన్‌రెడ్డిపై కొల్లాపూర్ శాసనసభ్యుడిగా గెలిచి సీఎం కేసీఆర్ కేసీఆర్ మంత్రివర్గంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2018లో జరిగి తెలంగాణ రెండో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. కొల్లాపూర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డిపై 28,961 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తెలంగాణ రాష్ట్ర మూడో అసెంబ్లీలో సివిల్‌సప్లై శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.



జూపల్లి కృష్ణారావు

## హుస్నాబాద్ నుంచి కేబినెట్‌లోకి పొన్నం



పొన్నం ప్రభాకర్

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజక వర్గం ఏర్పడినప్పటి నుండి ఈ ప్రాంతం తరపున ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారిలో ఒక్కరిని కూడా మంత్రి పదవి వరించలేదు. తాజాగా హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్‌కు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పదవి దక్కడంతో నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 1987, 1988 మధ్య కాలంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, విద్యార్థి ఉద్యమకారుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన పొన్నం ప్రభాకర్, 1989, 1991 మధ్య కాలంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శిగా, 1991, 1998 లో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్ష పదవిని కూడా చేపట్టారు. ఇక 2022 డిసెంబర్ 10న తెలంగాణ ప్రదేశ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. 2023లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ కమిటీ చైర్మన్‌గా 2023 ఆగస్ట్ 30న నిమమితులయ్యారు. 2009 నుండి 2014 వరకు భారత జాతీయ కాంగ్రెస్ తరపున కరీంనగర్ లోకసభ నియోజక వర్గం నుండి 15వ లోకసభకు పార్లమెంట్ సభ్యుడుగా ప్రాతినిథ్యం వహించారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ నుండి పోటీ చేసిన పొన్నం ఓడిపోయారు. ప్రస్తుత ఎన్నికల్లో సమీప బీఆర్ఎస్ అభ్యర్థి ఒడితెల సతీష్‌కుమార్‌పై 19344 ఓట్ల భారీ మెజారిటీతో పొన్నం ప్రభాకర్ గెలుపొందారు.
మొదటి నుండి ప్రజాసేవకై నిరంతరం ప్రజల్లో ఉండే ప్రజా నాయకులు పొన్నం ప్రభాకర్ తమ నియోజక వర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందడం, ఈ ప్రాంతానికి మంత్రి పదవిని కూడా తీసుకురావడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణమని నియోజక వర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాల నుండి నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి జరగలేదని, పొన్నం రాకతో ప్రజల్లో నూతన ఉత్తేజం నిండిందని అంటున్నారు.




# ఎల్ఐసీకి మెట్రో రైల్వే స్టేషన్ల బ్రాండింగ్ హక్కులు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త :** ఎల్ఐసీ మెట్రో రైల్వే స్టేషన్ల బ్రాండింగ్ హక్కులను సొంతం చేసుకుంది. ఒప్పందం ప్రకారం పెద్దమ్మగుడి, ఎంజీబీఎస్ స్టేషన్లలోని అన్ని ప్రదర్శన బోర్డులపై ఎల్ఐసీతో నిర్వహించబడతాయి. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో వీటి వివరాలను ఎల్ఐసీ తెలిపింది. ఇక నుండి మెట్రో రైళ్లలో రాకపోకల వివరాలను ప్రకటించనుంది. ఈ స్టేషన్లలో ఎల్ఐసీకి పెద్ద బ్రాండింగ్ స్పేస్ ఉంటుంది. దీన్ని పురస్కరించుకుని ఎల్ఐసీ జోనల్ మేనేజర్ ఎల్కె సోమసుందర్ పెద్దమ్మగుడి మెట్రో నస్టేషన్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు స్టేషన్ల బ్రాండింగ్ హక్కులపై లాంగ్ టర్మ్ కోసం ఎల్ అండ్ టితో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. ఇందువల్ల జీవిత బీమా పాలసీలను కోరుకునే వవారికి దగ్గరగా చేరుకునే వీలుంటుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో సచివాలయం సమీపంలో పైలాన్నడు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో ఉత్తప్ జోసెఫ్, ఎల్ అండ్ టి ఎండి కెవిబి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత ఆకాంక్షలకు అనుగుణంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

## నూతన ప్రభుత్వానికి డివైఎఫ్ఐ అభినందనలు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి, మంత్రులకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ అభినందనలు తెలిపింది. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగులు, యువత ఆకాంక్షలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో ఉద్యోగ నియామకాలు చేపట్టి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్‌లు కోరారు. ఎన్నికల్లో ప్రకటించిన మాదిరిగా రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి అతి త్వరలోనే చర్యలు చేపట్టాలని కోరారు. ఎన్నికల ముందు వాయిదా పడిన గ్రూప్-2 పరీక్షలను డీఎస్సీ తదితర పోటీ పరీక్షలను సత్వరమే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ప్రకటించిన దానికి అనుగుణంగా నోటిఫికేషన్లు ప్రకటించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. నూతన ప్రభుత్వం విద్యా, వైద్యం, ఉపాధి కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పాటుపడాలని, ప్రజాస్వామ్యబద్ధ పాలనకు కృషి చేయాలని వారు కోరారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

# ఆరు గ్యారంటీలపైనే దృష్టి.. కార్యాచరణకు కసరత్తు

## అదనపు భారంపై అంచనాలు
## శాఖల వారీగా వివరాల సేకరణ
## మార్గదర్శకాల్లో అధికారుల నిమగ్నం

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త :** రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నేపధ్యంలో ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు హామీలపై దృష్టిసారించింది. ఆరు హామీలను అమలను తొలి ప్రాధాన్యత కింద ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో ఈ నేపధ్యంలో ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన వెంటనే హామీల అమలుపై రేవంతర్‌రెడ్డి సంతకం చేశారు. అనంతరం మంత్రివర్గ సమావేశంలో ఆరు గ్యారంటీలకు అమోదం తెలిపింది. అనంతరం వీటి అమలుకు సంబంధించిన కసరత్తు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అర్హులకు సంబంధించిన విధివిధానాలను ఖరారు చేసిన తర్వాత ఈ గ్యారంటీ పధకాలకు ఎంత వ్యయం అవుతుందన్న విషయంలో స్పష్టత రానుంది. గ్యారంటీలకు చట్ట రూపం కల్పిస్తే వాటి అమలును ప్రశ్నించే హక్కు ప్రజలకు లభిస్తుంది. దీంతో అధికారులు ఆయా పధకాల అమలుకు అవసరమయ్యే నిధులు, మార్గదర్శకాలు తదితర వాటిపై కసరత్తు చేసే దిశగా చర్యలు చేపట్టారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, చేయూత పధకాలకు సంబంధించి గ్యారెంటీల అమలుకు దస్త్రాలను సిద్ధం చేస్తున్నారు. ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్‌కు సంబంధించిన దస్త్రాన్ని కూడా ఖరారు చేస్తున్నారు. అలాగే అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఉంటుందని కూడా ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ప్రధానంగా ఆరు గ్యారెంటీల్లో ఒకటైన మహాలక్ష్మి పధకాన్ని మహిళలను దృష్టిలో ఉంచుకుని మొదటి గ్యారంటీగా పేర్కొన్నారు.

ఈ పథకం కింద రాష్ట్రంలోని మహిళలకు నెలకు 2,500 రూపాయలు చొప్పున అందచేయనున్నారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా మహిళలు ప్రయాణం చేసేందుకు అవకాశం కల్పించనున్నారు. రాష్ట్రంలో ప్రతీ రోజూ 40 లక్షల మంది ఆర్టీసీ బసఉస్సుల్లో ప్రయాణిస్తుండగా, ఇందులో సగానికి పైగా మహిళలు ఉన్నారు. కర్నాటక మాదిరి పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ పధకం అమలు చేస్తే ఏటా దాదాపు 2,200 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి అవుతుందని అంచనా. అదే పల్లె వెలుగు బస్సులకే పరిమితం చేస్తే 750 కోట్ల రూపాయలు అవుతుందని అంచనా. ఇక 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తారు. అయితే లబ్దిదారులకు ఉండాల్సిన అర్హతలు ఏంటి, ఎంత మంది మహిళలకు ఇస్తారనేది నిర్ణయించేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు.

రాష్ట్రంలో 1.20 కోట్ల మంది గ్యాస్ వినియోగదారులు ఉండగా, అర్హతలకు సంబంధించిన మార్గదర్శకాలను నిర్ణయించిన తదుపరి వారిలో ఎంత మందికి రాయితీ వర్తిస్తుందనేది తేలనుంది. ఈ పధకానికి ఏటా దాదాపు 18 వేల కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. రెండో పధకం అయిన రైతు భరోసా కింద అన్నదాతల ప్రాణాలను కాపాడేందుకు, వారి అభివృద్ధి కోసం అమలు చేయనుంది. ఈ పధకం కింద ఎకరానికి 15,000 రూపాయలు, పట్టా భూమి రైతులతో పాటు, కౌలు రైతులకు 15,000 రూపాయలు చొప్పున రైతు భరోసా ఇవ్వనున్నారు. భూమి లేని నిరుపేదలు, రైతు కూలీలకు ఏడాదికి 12,000 రూపాయలు చెల్లిస్తామని స్పష్టం చేశారు. వరి పంటకు క్వింటాలకు అదనంగా 500 రూపాయలు బోనస్ అందచేయనున్నారు. కాగా రైతు బంధు కింద మొదటి విడత నిధులు గత ప్రభుత్వం పంపిణీ చేయగా, ఇప్పుడు యాసంగి సీజనుకు సంబంధించి రెండో విడత ఇవ్వాల్సి ఉంది. కాంగ్రెస్ ఇచ్చిన మామీ ప్రకారం మొదటి ఇచ్చిన 5,000 రూపాయలు కాకుండా మరో 10 వేల రూపాయల చొప్పున రైతులకు ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే గృహ జ్యోతి పధకం కింద గృహ అవసరాల నిమిత్తం ప్రతీ కుటుంబానికి 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ సరఫరా చేయాల్సి ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వ హామీ మేరకు ఇంటింటికి 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందచేయాల్సి రావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఏటా 3,100 కోట్ల రూపాయలకు పైగా సబ్సిడీని అందించాల్సి ఉంటుందని విద్యుత్ శాఖ అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. వ్యవసాయం, దోబీఘాట్లు, సెలూన్లు తదితర వర్గాల వారికి ఉచిత విద్యుత్‌ను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం పంపిణీ సంస్థలకు 11,100 కోట్ల రూపాయలకు పైగా సబ్సిడీని అందిస్తోంది. ఇక గృహ జ్యోతి పధకం అమలుతో ఈ సబ్సిడీ మొత్తం 15,000 కోట్ల రూపాయలకు చేరుకునే వీలుందని లెక్కకట్టాయి. రాష్ట్రంలో 80 శాతానికి పైగా కుటుంబాలు 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్‌ను వినియోగిస్తున్నందున వాటన్నింటికి గృహ జ్యోతి పధకంలో భాగంగా వాటి బిల్లులు నిలిచిపోనుండటంతో ప్రభుత్వంపై ఆ మేరకు అదనపు భారం పడుతుంది. ఇక ఇందిరమ్మ ఇళ్ల పధకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం ఇవ్వనున్నారు.

అంతేకాకుండా తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించనున్నారు. యువ వికాసం పధకం కింద కళాశాల విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు 5ల క్షల రూపాయల విలువైన విద్యా భరోసా కార్డు, అలాగే ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇక చేయూత పధకం కింద వితంతు మహిళలకు, చేనేత కార్మికులు, వికాలంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, కల్లుగీత, చేనేత కార్మికులు, హెచ్ఐవీ, బోదకాలు బాధితులు, డయాలసిస్ చేయించుకునే వారు, వృద్ధులకు ఆసరా పధకం కింద 4,000 రూపాయల పింఛను అందచేయనున్నారు. మరోవైపు దళిత, గిరిజన బంధు పధకం కింద దళితులు, గిరిజనులకు 12 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయనున్నారు. చేయూత పధకం కింద 10 లక్షల రూపాయలకు ఆరోగ్యశ్రీ బీమా అందచేయనున్నారు. ఈ విధంగా ఈ ఆరు గ్యారంటీ పధకాల అమలుకై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కార్యాచరణను ప్రారంభించింది.

## ఆరు గ్యారంటీలపై తొలి సంతకం

≫ చేసిన యువతకు రూ.5లక్షలు ఇస్తామని ప్రకటించారు. యువ వికాసం కింద విద్యార్థులకు కోచింగ్ ఫీజులు చెల్లించనున్నారు. అదే విధంగా నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఈ ఆరు గ్యారెంటీలపై సిఎం రేవంత్‌రెడ్డి తొలి సంతకం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ పాలనలో తొలి ఉద్యోగం రజనీ అనే యువ తికి దక్కింది. రేవంత్‌రెడ్డి రెండో సంతకం చేశ్కారు. తొలి ఉద్యోగం రజీనికి ఇస్తాం అని స్వయంగా ప్రకటన చేసిన రేవంత్‌రెడ్డి.. ప్రమాణం చేయగానే నియామక పత్రంపై సంతకం చేశారు.

## తెలంగాణ సంకెళ్లు తెగిపోయాయి..

# ఏర్పడిన ప్రజాప్రభుత్వం

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటైంది,నేడు తెలంగాణ ప్రజల సంకెళ్ళు తెగిపోయాయి అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి హార్షం వ్యక్తం చేశారు. ఎల్‌బిస్టేడియంలో రేవంత్ ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ఆయన గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ప్రజలు కోరుకున్న తెలంగాణ వచ్చింది. తెలంగాణ ప్రజలకు మరోసారి స్వాతంత్రం వచ్చినట్టు అయింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మిగితా మంత్రులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. తొలి సంతకం ఆరు గ్యారెంటీలపై చేశాము. తొలి ఉద్యోగం ఇచ్చాము అని ఆయన తెలిపారు. ప్రగతిభవన్ పేరు జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌గా మార్పుచేశాము అని ఆయనతెలిపారు. ప్రజాదర్బార్‌కు శ్రీకారం చుట్టాం తొలిరోజే నుంచి ప్రజాప్రభుత్వం ఎలా వుండబోతుందో ప్రజలకు తెలుపుతున్నామని ఆయన వివరించారు. ప్రమాణస్వీకారంలో పాల్గొన్నప్రజలకు అందరికి కృతజ్ఞతుల తెలిపారు,. కాంగ్రెస్ అదినేత్రి సోనియాగాంధీ, మల్లికార్జునఖార్గే, రాహుల్‌గాంధీ,ప్రియాంక వధేరా తదితరులు ఈకార్యక్రమంకు రావడం సంతోషంగా వుందని అన్నారు.

# 8 లక్షల ఎకరాల్లో పంట నష్టం

## మిచౌంగ్ తుఫానుతో అన్నదాతకుదేలు

## ఏపిలో తీవ్రంగా దెబ్బతిన్న ఏడు జిల్లాలు

## రహదారులు అస్తవ్యస్తం

## నీటిలోనే పంటచేలు, కాలనీలు



వర్షానికి తడిసి మొలకలొచ్చిన ధాన్యాన్ని చూపుతున్న రైతు



నీటమునిగిన ధాన్యం

**అమరావతి - ప్రభాతవార్త నెట్‌వర్క్:** మిచౌంగ్ తుఫాను రాష్ట్రాన్ని కుదిపివేసింది. చేతికి వచ్చిన పంట వరద నీటిలో మునిగిపో యింది. రహదారులు దెబ్బతిన్నాయి. తుఫాను తీరందాటి రెండు రోజులు అవుతున్నా పలు కాలనీల్లో ఇంకా నీరు నిలిచేఉంది. విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడంతో పలు ప్రాంతా లకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించడంలో సమస్యలు తలె త్తాయి. సముద్ర తీర గ్రామాలు నేలమట్టం అయ్యాయి. తిరుపతి, నెల్లూరు. ప్రకాశం, గుంటూరు, కృష్ణా, ఉభయగోదావరి జిల్లాల్లోని తీరప్రాంతాల్లో విషాదపు ఛాయలు అలుముకని ఉన్నాయి. కనీసం వంట చేసుకునేందుకు సామాగ్రి, సరుకులు కూడా లేని దుస్థితి నెలకొంది. సుమారు నాలుగు వందల వరకు పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసినా ఆశించిన మేరకు బాధితులను ఆదుకోలేని పరిస్థితి ఉంది. ఖరీఫ్ సీజన్‌లో 64 లక్షల 35 వేల ఎకరాల్లో వ్యవసాయ పంటలు, సుమారు 29 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగుచేస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇప్పటికే ఈ ఏడు జిల్లాల్లో 14 లక్షల 91 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు గుర్తించారు. ఇక మిగిలిన 17 లక్షల ఎకరాల్లో పంటల కోతలు పూర్తయ్యాయి. సుమారు మూడు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. మరో పక్క కోతలు పూర్తయిన పంట కూడా నీటిలో తడిసి నాణ్యత కోల్పోయిందని రైతులు వాపోతున్నారు. వరి, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, పొగాకు, మినప, పెసర వంటి పంటలు నీటిపాలయ్యాయి. ఈ పంటలు అన్నీ మరో వారం రోజుల్లో చేతికి వస్తాయనగా మిచౌంగ్ తుఫాను విరుచుకుపడింది. అసలే వర్షాభావ పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా మారింది. ప్రభుత్వం తుఫాను నష్టాన్ని అంచనా వేయడానికి అధికార బృందాలను ఏర్పాటు చేసింది. అయితే పంటచేలల్లో నీరు తీయకపోవడంతో అంచనా వేసే పరిస్థితులు లేవు. భారీ వర్షాలతో భూగర్భజలాలు పెరగడంతో నీరు బయటకు వెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. తుఫాను కారణంగా గుంటూరు, బాపట్ల జిల్లాల్లో పంట నష్టం తీవ్రస్థాయిలో ఉంది. ఈ జిల్లాలోని మేడికొండూరులో అత్యధికంగా 133 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కృష్ణాజిల్లాలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అత్యధి కంగా సుమారు లక్షా 80 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అంచనా వేస్తున్నారు. ఇక్కడ 2257 ఎకరాల్లో వేరుశనగ, 1457 ఎకరాల్లో మినప, పది ఎకరాల్లో పత్తి, నాలుగువందల ఎకరాల్లో మొక్కజొన్న పంటన దెబ్బతినింది. 62 హెక్టార్లలో అరటితోటలు ధ్వంసం అయ్యాయి. ఏడు జిల్లాల్లో పంట నష్టం అంచనా వేయడానికి నియమించిన అధికార బృందాలు వివరాలు అందించిన తరువాత జనవరినెలలో నష్టపరిహారాన్ని ఇచ్చే అవకాశంఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే వర్షాలకు తడిసిన, తేమ శాతం అధికంగా ఉన్న, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. ఇప్పటికే వ్యవసాయ ఉద్యాన శాఖల అధికారులు ఆర్బీకే సిబ్బందితో కలలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇస్తూ అప్రమత్తం చేస్తున్నారు. మరోపక్క దెబ్బతిన్న రోడ్లను తాత్కాలిక మరమత్తులు చేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అధ్వాన్నంగా మారాయి. వాహనాల రాకపోకలకు ఏమాత్రం అనువుగా లేకపోవడంతో మరిన్ని సమస్యలు ఎదురౌతున్నాయి. ఇప్పటికే విద్యుత్ పునరుద్ధరణ పనులు పూర్తి చేశారు. అయితే సబ్‌స్టేషన్ల వద్ద మరికొంత పనులు చేపట్టవలసి ఉందని అధికారులు తెలుపుతున్నారు. ప్రస్తుతం ఇబ్బందులు లేకుండా తాత్కాలికంగా విద్యుత్‌ను అందిస్తున్నామని అధికారులు వివరించారు. ఈమేరకు అన్ని జిల్లాల నుంచి నివేదికలను రూపొందించి పంపించారు. అనూహ్యారీతిలో వచ్చిన మిచౌంగ్ తుఫాను రైతుల పాలిట శాపంగా మారింది. ప్రస్తుతం మరింత ఉదారంగా ఆదుకుంటేనే తాము ఆర్థిక సమస్యల నుంచి బయటపడతామని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి శుక్రవారం నుంచి తుఫాను దెబ్బతిన్న జిల్లాల్లో పర్యటించనున్నారు.

# రేపటి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

≫ రాష్ట్రంలో పరిశ్రమలకు ఇబ్బంది లేకుండా,సాగుకు 24 గంటల కరెంట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. శుక్రవారం సిఎం రేవంత్‌రెడ్డి విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షిస్తారు. గత తొమ్మిదేళ్లుగా విద్యుత్‌కు సంబంధించి ప్రణాళిక బద్దంగా వ్యవహరించలేదని, గత ప్రభుత్వం అనేక తప్పిదాలకు పాల్పడిందని,దీనిపై నివేదికను కోరుతున్నామన్నారు. విద్యుత్ అంశంపై ఉన్న గ్యారంటీలో భాగంగా కోతలు లేని 24 గంటల విద్యుత్ సరఫరా కోసం అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని నిర్ణయించామని చెప్పారు. గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌పై సమీక్షించామన్నారు. దీనిపై త్వరోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. శుక్రవారం సిఎం రేవంత్‌రెడ్డి విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీతో సమావేశమై సమీక్ష జరుపుతామని అన్నారు. దీంట్లో కరెంట్ రంగానికి సంబంధించి అనేక అంశాలు చర్చిస్తారని తెలిపారు.

డిసెంబర్ 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతాయని తెలిపారు. 9న కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం,ప్రొటెం స్పీకర్ ఎన్నిక ఉంటుందని తెలిపారు. ప్రొటెం స్పీకర్‌ను గవర్నర్ నియమించిన తర్వాత... వారి చేతుల మీదుగా ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. ఆ తర్వాత స్పీకర్ ఎన్నిక,గవర్నర్ ప్రసంగం ఉంటుందన్నారు. తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలను ఆయా జిల్లాలకు సంబంధించిన మంత్రులు పరిశీలిస్తారని, క్షేత్ర స్థాయి పర్యటన చేస్తారని తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయంపై కేబినెట్‌లో చర్చించామని, అన్ని వివరాలు ఇవ్వాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించామన్నారు. మంత్రులకు శాఖల కేటాయింపుపై సిఎం, పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. గ్రూప్1,గ్రూప్2 పరీక్షల విషయమై కేబినెట్‌లో చర్చించామని అధికారుల నుంచి పూర్తి వివరాలు అందాక నిర్ణయం తీసుకుంటామని మరో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రారంభిస్తారని తెలిపారు. ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించాలంటే తప్పనిసరిగా మహిళలు వారి ఆధార్ కార్డును చూపించాల్సి ఉంటుందని, రాష్ట్రంలోని ప్రతి మహిళ రాష్ట్ర పరిధిలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని మంత్రి పొన్నం తెలిపారు. ఉచిత ప్రయాణంలో ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు వాటిని పరిష్కరిస్తామని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ శాఖ

ఫారం-6
ప్రాథమిక నోటిఫికేషన్
(చట్టం-30/2013లోని సెక్షన్ 11(1)లోని సబ్ రూల్-1 రూల్ 19 ప్రకారం)
మరియు కలెక్టర్/స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)

G1/4011/2023 తేది: 16.10.2023
ఎస్డిసి ఫైల్ నెం. B/56/2023 తేది: .10.2023

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్గొండగారి ఆదేశానుసారం చందనపల్లి గ్రామము నల్లగొండ మండలము నల్గొండ జిల్లాలో విస్తీర్ణం 46347 చదరపు గజముల భూమి ప్రజా ప్రయోజనార్థం నిమిత్తం అనగా ఉదయసముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కొరకు అవసరము అయియున్నదని భావించబడినది.

G.O.Ms.No.54 Irrigation & CAD (LA R&R/A2) Department, Dated: 25.07.2017 ప్రకారం The Chapter-II and Chapter-III under Sec-10 A(b) Act No.21/2017 Under RFCT LA RR Act, 2013 ను మినహాయించనైనది మరియు భూసేకరణ కారణంగా ఎటువంటి కుటుంబాలు నిర్వాసితులయ్యే పరిస్థితి లేదు.

కావున ఈ ప్రాజెక్టుకు క్రింద చందనపల్లి గ్రామము, నల్లగొండ మండలము, నల్లగొండ జిల్లాలో నిర్దేశించబడిన కొలతల ప్రకారం వచ్చిన విస్తీర్ణం 46347 చదరపు గజముల భూమి భూసేకరణ నిమిత్తం ఈ క్రింద చూపిన విధముగా కలదు.

గ్రామము : చందనపల్లి మండలము : నల్లగొండ

| క్రమ సంఖ్య | సర్వే నెం. | టైటిల్ స్వభావము | భూమి స్వభావము | విస్తీర్ణం | పట్టాదారు పేరు /తండ్రి పేరు | సరిహద్దులు ఉ. | ద. | తూ. | ప. | భూమిపై చెట్లు & నిర్మాణాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 254 | పట్టా | మెట్ట | 207<br>203 | అలకుంట్లరాములు తండ్రి:వెంకయ్య<br>నర్సింగ్ బుచ్చమ్మ భర్త:శంకరయ్య<br>బండఅనసూర్య భర్త:నర్సిరెడ్డి | 253 | 257, 256 | 246 | 255 | లేవు |
| 2 | 247 | పట్టా | మెట్ట | 440 | గుడిపాటి శ్రీధర్‌రెడ్డి<br>తండ్రి: వెంకట్‌రెడ్డి | 248 | 246, 245 | 156 | 253 | లేవు |
| 3 | 248 | పట్టా | మెట్ట | 18469 | గాదెలింగారెడ్డి తండ్రి:లక్ష్మారెడ్డి<br>గాదెదామోధర్‌రెడ్డి తండ్రి:లక్ష్మారెడ్డి<br>గాదెలక్ష్మారెడ్డి తండ్రి:పిచ్చిరెడ్డి | 4 | 247 | 156 | 249 | లేవు |
| 4 | 427 | పట్టా | మెట్ట | 382<br>223<br>138<br>513 | లెంకలయాదగిరిరెడ్డి తండ్రి:మల్లారెడ్డి<br>యెల్కజాన్‌రెడ్డి తండ్రి:పీరారెడ్డి<br>లెంకలభాస్కర్‌రెడ్డి తండ్రి:గోపాల్‌రెడ్డి<br>లెంకలశేఖర్‌రెడ్డి తండ్రి:గోపాల్‌రెడ్డి<br>మందారిసూరారెడ్డి తండ్రి:లక్ష్మారెడ్డి<br>కె.శ్రీనివాస్‌రెడ్డి తండ్రి:బంద్లరెడ్డి | 426 | గ్రామ కంఠం | 428, 429 | 296, 295 | లేవు<br>లేవు<br>లేవు |
| 5 | 252 | పట్టా | మెట్ట | 1180<br>76<br>256 | తంగెళ్ళఅనంతరెడ్డి తండ్రి:పుల్లారెడ్డి<br>గుడిపాటినారాయణరెడ్డి<br>తండ్రి: రామ్‌రెడ్డి<br>బొందాలరాములమ్మభర్త:హనుమంతు | 251 | 255 | 253 | గ్రామ కంఠం | లేవు |
| 6 | 255 | పట్టా | మెట్ట | 6720 | బండపెద్దపిచ్చిరెడ్డి తండ్రి:రామ్‌రెడ్డి<br>బండగోవర్ధన్‌రెడ్డి తండ్రి:పెద్దపిచ్చిరెడ్డి<br>సోమిడిజగన్‌రెడ్డి తండ్రి:వెంకట్‌రెడ్డి | 252 | 256 | 254 | గ్రామ కంఠం | లేవు |
| 7 | | పట్టా | మెట్ట | 257 | నర్సింగ్‌బుచ్చమ్మ భర్త:శంకరయ్య<br>బండిఅనసూయ భర్త:నర్సిరెడ్డి | | | | | లేవు |
| 8 | | పట్టా | మెట్ట | 3480 | సోమిడిజగన్నాధరెడ్డి తండ్రి:వెంకట్‌రెడ్డి<br>సోమిడిరామ్‌రెడ్డి తండ్రి:వెంకట్‌రెడ్డి<br>సోమిడిలక్ష్మారెడ్డి తండ్రి:వెంకట్‌రెడ్డి | | | | | లేవు |
| 9 | 430 | పట్టా | మెట్ట | 1210 | గాదెఅశోక్‌రెడ్డి తండ్రి:లక్ష్మీనర్సింహారెడ్డి<br>గాదె సావిత్రమ్మ భర్త: సుధాకర్‌రెడ్డి<br>గాదెజనార్ధన్‌రెడ్డి తండ్రి: రామ్‌రెడ్డి | | | | | లేవు |
| 10 | | పట్టా | మెట్ట | 1800<br>2800 | గాదెపద్మమ్మ భర్త: ప్రతాప్‌రెడ్డి<br>గాదెరవీందర్‌రెడ్డి తండ్రి:లింగారెడ్డి | 10, 11 | 429 | 1, 7 | 11 | లేవు |
| 11 | | పట్టా | మెట్ట | 1000 | గాదెనారాయణరెడ్డి, గాదెకొండల్ రెడ్డి, గాదెరామ్‌రెడ్డి | | | | | లేవు |
| 12 | | పట్టా | మెట్ట | 1021 | గాదెలింగారెడ్డి తండ్రి:రామ్‌రెడ్డి<br>గాదెరామ్‌రెడ్డి భర్త:మల్లారెడ్డి<br>గాదెఅమృతరెడ్డి తండ్రి:మల్లారెడ్డి | | | | | లేవు |
| 13 | | పట్టా | మెట్ట | 466 | రాంగోజువెంకన్న తండ్రి:సుదర్శన్ | | | | | లేవు |
| 14 | 429 | పట్టా | మెట్ట | 2280 | గాదెరామిరెడ్డి తండ్రి:లింగారెడ్డి<br>గాదెసుధాకర్‌రెడ్డి తండ్రి:లచ్చిరెడ్డి<br>గాదె భగవంతరెడ్డి<br>కోతసైదులు తండ్రి: లచ్చయ్య | 426, 11, 430 | గ్రామ కంఠం | 431, 432 | 427, 429 | లేవు |
| 15 | | పట్టా | మెట్ట | 1000 | గాదెశ్రీనివాస్‌రెడ్డి తండ్రి:భగవంతరెడ్డి | | | | | లేవు |
| 16 | | పట్టా | మెట్ట | 666 | గాదెరామ్‌రెడ్డి తండ్రి:వెన్నకృష్ణారెడ్డి<br>గాదెమల్లమ్మ భర్త:వెన్నకృష్ణారెడ్డి | | | | | లేవు |
| 17 | | పట్టా | మెట్ట | 1560 | గాదెభగవంతరెడ్డి తండ్రి:పీరారెడ్డి<br>నూకరెడ్డిమల్లారెడ్డి తండ్రి:కొండల్‌రెడ్డి<br>గాదెఇంద్రారెడ్డి తండ్రి: లచ్చిరెడ్డి | | | | | లేవు |
| మొత్తం : 46347 చదరపు గజములు | | | | | | | | | | |

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం, 2013 (నెం.30/2013)లోని నియమంలోని సెక్షన్ (11)1 ప్రకారం సంబంధించిన వారికై ఇవ్వనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, నల్లగొండ మరియు భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే) ఏ.యం.ఆర్.పి. యూనిట్-1, నల్గొండగారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్గొండ గారు ప్రత్యేక ఉపకలెక్టరు (భూ.సే.), ఏ.యం.ఆర్.పి. యూనిట్-1, నల్గొండగారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ (12) నిర్దేశం ప్రకారం పైన చూపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు తవ్వకం పనులు మట్టిలో చేపట్టడానికి మరియు సరైన విధముగా పని గావించుటకు అవసరమైనవన్నీ అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, నల్గొండగారి అనుమతి లేకుండా ప్రకటన జారీచేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం మరియు ఎలాంటి క్లెయిమ్ చేయరాదు.

భూసేకరణ విషయంలో సంబంధిత వ్యక్తులు ఏదైన అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం జిల్లా కలెక్టర్, నల్లగొండ/స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), ఏ.యం.ఆర్.పి., యూనిట్-1, నల్లగొండగార్లకు ప్రకటన జారీచేసిన (60) దినములలోపల తెలుపవలసిఉన్నది.

సం/- ప్రత్యేక ఉపకలెక్టరు (భూ.సే.) ఎ.ఎం.ఆర్.పి.,విభాగము-1,నల్గొండ | సం/- అదనపు కలెక్టరు నల్లగొండ | సం/- జిల్లా కలెక్టరు నల్లగొండ

DIPR Ro.NO: 743/LA/PP/Advt/Pub/2023-24



# ఆ మూడు రాష్ట్రాల్లో సిఎం లేదా డిప్యూటీ సిఎంలుగా మహిళలు?

**న్యూఢిల్లీ, డిసెంబర్ 7:** మూడు రాష్ట్రాల్లోనూ కుల సమీకరణలను దృష్టిలో పెట్టుకుని మధ్యప్రదేశ్‌లో ఇద్దరు, రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లలో ఒక్కొక్కరు చొప్పున డిప్యూటీ సిఎం పదవులు మహిళలకు అప్పగిస్తారనే చర్చ జరుగుతోంది. ఈసారి మూడు రాష్ట్రాల ఎన్నికల్లో మహిళల ఓటింగ్ శాతం భారీగా పెరిగింది. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికలకు ముందు మహిళలకు మరింతగా రాజకీయ సాధికారత కల్పించేందుకు పార్టీ ఇటువంటి నిర్ణయం తీసుకుంది.

మూడు రాష్ట్రాల్లోనూ డిప్యూటీ సిఎంలుగా మహిళలను నియమించడం ఖాయమని పలువురు బిజెపి నేతలు చెబుతున్నారు. మధ్య ప్రదేశ్ జనాభా పరంగా పెద్ద రాష్ట్రం కావడం, పలువురు సీనియర్ నేతలు ఈ ఎన్నికల్లో గెలు పొందిన కారణంగా ఇక్కడ ఇద్దరు మహిళలను డిప్యూటీ సిఎంలుగా నియమించే అవకాశం ఉందం టున్నారు. ఇంతేకాకుండా ఈ మూడు రాష్ట్రాల్లో అసెంబ్లీ స్పీకర్లుగా ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై పార్టీలో చర్చ జరుగుతోంది. మధ్యప్రదేశ్‌లో ఒబిసి, చత్తీస్‌గఢ్‌లో ఎస్టీ, రాజస్థాన్‌లో రాజకుటుం బానికి చెందిన వ్యక్తికి సిఎం పదవి దక్కడం ఖాయ మని బిజెపి వర్గాలు చెబుతున్నాయి. మధ్యప్రదేశ్ స్పీకర్‌గా నరేంద్రసింగ్ తోమర్‌ను, రాజస్థాన్‌లో కిరోరి లాల్ మీనాను స్పీకర్‌గా ఎంపిక చేయాలనే అంశంపై చర్చ సాగుతోంది.

# ఇథనాల్ తయారీకి చెరకురసం వాడొద్దు

## చక్కెర మిల్లులకు కేంద్రం ఆదేశం



**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** దేశంలోని అన్ని చక్కెరమిల్లులు చెరకురసంనుంచి ఇథనాల్ తీయడం నిలిపివేయాలని దేశీయ వినియోగం కోసం చెరుకురసం అందుబాటులో ఉంచాలని, అలాగే ధరలను కూడా తరచూ పరిశీలిస్తామని కేంద్రం హెచ్చరించింది. ఆహార మంత్రిత్వశాఖ ఇందుకు సంబంధించి అన్ని చక్కెర మిల్లులు, డిస్టిలరీల మేనేజింగ్ డైరెక్టర్లు, సిఇఒలకు లేఖలు రాసింది. ఆయిల్ మార్కెటింగ్‌కంపెనీలకు బిహెవీ మోలాసిస్‌ను సరఫరా కొనసాగించవచ్చని సూచించింది. అంతేకానీ చెరకు రసం కానీ, చెరకు సిరప్‌ను కానీ ఇథనాల్ తయారీకి వినియోగించవద్దని ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని కేంద్ర ఆహారశాఖ వెల్లడించింది. ఇప్పటివరకూ ఇథనాల్ తయారీకి చెరకు మిల్లులు అందుబాటులో ఉన్న వివిధ పద్ధతులను అవలంభించేవి. ఇకపై ఎలాంటి అపోహలకు తావులేకుండా చెరకురసాన్ని, చెరకు సిరప్‌ను మాత్రం ఇథనాల్ తయారీకి వినియోగించకూడదని నిర్దేశించింది.

అలాగే మార్కెట్ ధరలను కూడా ఎప్పటికప్పుడు నియంత్రించడం జరుగుతుందని, అలాగే క్రమబద్ధీకరణ కూడా చేస్తామన్నారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు సరఫరాచేసే మొలాసిస్, ఇథనాలను మాత్రం బి-హెవీ మెలాసిస్‌లనుంచి తీసుకోవడంకొనసాగించుకోవచ్చని అన్ని డిస్టిలరీల సిఇఒలు, ఎండిలకు సూచించింది.

# వచ్చే మార్చి 17న రష్యా అధ్యక్ష ఎన్నికలు

**మాస్కో, డిసెంబరు 7:** రష్యా అధ్యక్ష ఎన్నికలు వచ్చే ఏడాది మార్చి 17న నిర్వహించేందుకు క్రెమ్లిన్ నిర్ణయించింది. ఆఎన్నికల్లో విజయం సాధిస్తే ప్రస్తుత అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ఐదోసారి అధ్యక్షుడుగా కొనసాగేందుకు దోహదంచేస్తుంది. రష్యన్ ఫెడరేషన్ కౌన్సిల్ రష్యాలో ఎగువసభగా ఉంటుంది. అధ్యక్ష ఎన్నికల తేదీ నిర్ణయంపై ఏకనరగీవంగా ఆమోదం తెలిపింది. ఈనిర్ణయంతో ఇప్పటినుంచేఎన్నికల ప్రచారం ప్రారంభించాల్సిన సమయం ఆసన్నమయిందని ఫెడరేషన్ మండలి స్పీకర్ వలెంటినా మత్వియేంకో పేర్కొన్నారు. ఇక అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి రష్యా సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ శుక్రవారం సమావేశంకూడా నిర్వహించనున్నది. 71 ఏళ్ల వయసులో ఉన్న వ్లాదిమిర్‌పుతిన్ మరోసారి అధ్యక్షపదవిలో కొనసాగేందుకు ఆసక్తితో ఉన్నారు. ఇందుకు సంబంధించి ఆయన తెచ్చిన రాజ్యాంగ సవరణల వల్ల ఆయన మరోసారి రెండుపర్యాయాలు అధ్యక్షుడిగా కొనసాగేందుకు అర్హతను సాధించారు. ఆయన పదవీకాలం వచ్చే ఏడాదితో పూర్తవుతుంది. ప్రస్తుతం ఆయనకున్న అర్హతలతో ఆయన 2036 వరకూ కూడా కొనసాగే వీలుంది. రష్యా రాజకీయ వ్యవస్థపై ఆయన కఠినమైన నియంత్రణ తెచ్చారు. మార్చినెలలో జరిగే ఎన్నికలు కూడా ఆయనవైపే ఉంటాయని అంచనా. ఆయన్ను వ్యతిరేకించిన వారు, ఆయనకు ప్రత్యర్థులుగా పోటీచేసిన వారు జైలుకుపోవడమే లేక విదేశాల్లో ఆశ్రయం పొందుతుండటమో జరుగుతున్నది. స్వతంత్ర మీడియాపై మొత్తం నిషేధం అమలవుతోంది. అయితే ఉక్రెయిన్‌పై ఆయన ప్రకటించిన యుద్ధం, ఈఏడాది ఆయన సన్నిహితుడి యెవెగినీ ప్రిగోజిన్ ప్రకటించిన తిరుగుబాటు వంటివివాటివల్ల ఆయనప్రతిష్ట కొంతమేర దెబ్బతిన్నదనే చెప్పాలి. ఆయనపై ఎవరు పోటీచేస్తారన్నది ఇప్పటికీ అస్పష్టంగానే ఉంది. రష్యా ఎన్నికల చట్టాలప్రకారం ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు లేదా రాజకీయ పార్టీ పార్లమెంటు డ్యూమాలోకాని, లేదా దేశంలోని మూడోవంతు ప్రాంతీయ చట్టసభల్లోప్రాతినిధ్యం వహించి ఉండాలి. అలాగే 40కిపైగా ప్రాంతాలనుంచి లక్షకు పైగా సంతకాలుకూడా సాధించాలి. స్వతంత్రంగా పోటీచేసే అభ్యర్థులయితే 40 ప్రాంతాలనుంచి కనీసం మూడు లక్షల సంతకాలు సేకరించాల్సి ఉంటుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అయితే స్వతంత్ర్య అభ్యర్థిగానే వస్తారు.



# భూఆక్రమణపై వెయ్యికిపైగా ఫిర్యాదులు

## అయినా ముందుకురాని అధికారులు

## కలెక్టరేట్‌ముందు దంపతుల నిరవధిక దీక్ష

**మైయిన్‌పురి, డిసెంబరు 7:** దివ్యాంగుడయిన ఆప్రాంతవాసి ఇచ్చిన ఫిర్యాదుతో ఉత్తరప్రదేశ్ యంత్రాంగం మొత్తం కదిలివచ్చింది. సుభాష్‌సింగ్, ఆయన భార్య సుమారు వెయ్యికిపైగా భూ ఆక్రమణల ఫిర్యాదులుచేసారు. జిల్లా అధికారులు, ఇతర ఉన్నతాధికారులకుసైతం ఈ ఫిర్యాదులు పంపించారు. గడచిన పదేళ్లుగా వెయ్యికిపైగా ఫిర్యాదులుచేసినా పట్టించుకోలేదు. దీనితో ఈ దంపతులు నిరాహారదీక్షలు చేయాలని నిర్ణయిం చారు. మా నాలుగు బిగాల వ్యవసాయ భూమి సైతం ఆక్రమించేసారని, శక్తి, పలుకుబడి, పరపతి ఉన్న వారే ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు ఆ దంపతులు ఆరోపించారు. సుమారుగా వెయ్యి ఫిర్యాదులు సబ్‌డివిజినల్ మేజిస్ట్రేట్, జిల్లా మేజిస్ట్రేట్‌లకు పంపించామని, ఇప్పటివరకూఎలాంటి చర్యలు తీసుకోవాలేదని, ఇపుడు నిరవధిక నిరసన మినహా మాకు మరో మార్గం లేదని సింగ్ వెల్లడించాడు. మైయిన్‌పురిప్రాంతంలోని బిఛియా గ్రామానికి చెందినవాడు. ఒకసారి తన భూమిని లాక్కుని పోయారని, దీనితో తనకు మరే ఇతర ఆదాయం లేకుండాపోయిందన్నాడు. ఇప్పటికీ తనకు న్యాయం జరక్కపోతే తాను మరింత తీవ్రస్థాయి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని వారు ప్రభుత్వానికి అల్టిమేటమ్‌ఇచ్చారు. దీనితో యుపి రాష్ట్ర యంత్రాంగం ఒక్కసారిగా ముందుకు కదిలింది. సబ్‌డివిజనల్ అధికారి అభిషేక్‌కుమార్ మాట్లాడుతూ తాను సుభాష్‌సింగ్‌తో మాట్లాడానని అంతేకాకుండా దర్యాప్తునకు ఆదేశించానన్నారు. సుభాష్‌సింగ్ తన భార్య ఇద్దరుపిల్లలతో ఉంటున్నాడు. 2013లో తనకు నాలుగు బిగాల భూమిని కేటాయించారని, అంతకుముందు పాలుఅమ్ముకునిజీవించానన్నాడు. తనకు ప్రమాదం జరగడంతో చేయి పనిచేయదని స్టీల్‌రాడ్ అమర్చారన్నాడు. గతంలోకూడా రెండు సార్లు ఇలాగే జరిగితే తాను తిరిగి సాధించుకున్నానని, ఈసారి మరింత కట్టు దిట్టంగా కబ్జాచేసారన్నాడు.



# తమిళనాడులో రాజ్‌నాథ్ ఏరియల్ సర్వే

**చెన్నై, డిసెంబరు 7:** రక్షణ మంత్రిరాజ్‌నాథ్‌సింగ్ తమిళనాడులో మిచౌంగ్ తుపానుకుదెబ్బతిన్న ప్రాంతాలను ఏరియల్ సర్వే నిర్వహించారు. ఆతర్వాత చెన్నై నగరం పరిసరాల్లోపర్యటించి సర్వేచేసారు. అనంతరం ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్‌తో చర్చలుజరిపి పరిస్థితిపై పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

కేంద్ర సహాయ మంత్రి ఎల్ మురుగున్ కూడా రాజ్‌నాథ్ వెంట ఉన్నారు. చెన్నై, కాంచీపురం, చెంగల్‌పేట్, తిరువళ్లూరు ప్రాంతాలు మిచౌంగ్ తుపాను సందర్భంగా భారీ కుంభవృద్ధికిలోనయి మొత్తం ధ్వంసం అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రం 5060 కోట్లు తాత్కాలిక వరద సాయం అందించాలని అభ్యర్థించింది. సమీక్షా సమావేశంలో ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్డీ ఆర్‌ఎఫ్, పోలీస్, నేవీ ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మద్యం కంపెనీలపై దాడులు రూ. 300 కోట్లు స్వాధీనం

**భువనేశ్వర్, డిసెంబరు 7:** ఒడిశాప్రాంతంలో ఉన్న రెండు లిక్కర్ కంపెనీలపై దాడులుచేసిన ఆదాయపు పన్ను అధికారులు సుమారు 300 కోట్ల రూపాయలకుపైగా లెక్కలుతేలని నగదును స్వాధీనంచేసుకున్నారు. ఐటి అధికారులు వీటిని లెక్కించేందుకు సైతం సమయం సరిపోలేదు. అంతే కాకుండా ఈ దాడులు మరికొన్ని లిక్కర్ కంపెనీలపై కొనసాగుతాయని అంచనా. ఒడిశా ప్రాంతంలోని మద్యం కంపెనీలు యజమానులు పన్నుల ఎగవేతకు పాల్పడుతున్నట్లు గుర్తించిన ఐటి అధికారులు ఆకస్మిక దాడులునిర్వహించారు. దాడుల్లో 150 కోట్లరూపాయలు నగదును బల్‌దేవ్ సాహు గ్రూప్‌కంపెనీల బాలంగీర్ ఆఫీసునుంచి స్వాధీనం చేసుకున్నారు. ఈకంపెనీలుఆధ్వర్యంలోనే ఒడిశాలో పెద్ద ఎత్తున స్వదేశీ తయారీ మద్యం ఉత్పత్తి చేస్తుంటారు. అలాగే సంబల్‌పూర్ కార్పొరేట్ కార్యాలయం నుంచికూడా మరో 150 కోట్ల రూపాయలను స్వాధీనంచేసుకున్నారు. బౌద్ డిస్టిలరీ కంపెనీలోకూడా సోదాలుచేసారు. ఆయన సొంత భాగస్వామ్య సంస్థగా బల్‌దేవ్‌సాహు గ్రూప్ కంపెనీల పరిధిలోనే ఇదికూడాఒకటి. అలాగే రాజ్ కిశోర్ ప్రసాద్ జైస్వాల్‌కు చెందిన సర్గిపాలి ప్రాంత డిస్టిలరల్లోనూ సోదాలునిర్వహించారు. లిక్కర్ వ్యాపారుల ఇల్లు, షాపుల్లోకూడా దాడులుచేసారు. ఐటి బృందాలు అకనకడితో ఆగకుండా కోల్‌కత్తా, రాంచిల్లోకూడా దాడులకు వెళ్లారని సమాచారం. కంపెనీ డైరెక్టర్లు, ఎండిల ఇళ్లపైనా ఐటి దాడులుచేసారు. అయితే ఎలాంటి ఆధారాలు లభించలేదని తేలింది.

# వివో కేసులో ఇడి ఛార్జిషీట్

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** చైనాకు చెందిన స్మార్ట్‌ఫోన్ కంపెనీ వివో అనుబంధ సంస్థ వివో ఇండియాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఛార్జిషీటును దాఖలు చేసింది. వివోతో పాటు ఇతరులపై వచ్చిన మనీలాండరింగ్ ఆరోపణలపై ఈ సంస్థ దర్యాప్తు చేస్తోంది. దీనిలో భాగంగా తొలి ఛార్జిషీటును ప్రత్యేక కోర్టులో వేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద వివో ఇండియాపై అభియోగాలు మోపింది. మనీలాండరింగ్ ఆరోపణలపై గతేడాది జులైలో వివో కార్యాలయాలు సహా సంబంధిత వ్యక్తుల నివాసాల్లో ఇడి సోదాలు నిర్వహించింది. ఈ సందర్భంగా మనీలాండరింగ్ రాకెట్‌ను కనుగొంది. దేశంలో పన్ను ఎగవేత కోసం రూ.62,476 కోట్లను భారత్ నుంచి చైనాకు అక్రమంగా ఈ సంస్థ బదలీ చేసినట్లు ఇడి గుర్తించింది. ఈ కేసులో లావా ఇంటర్నేషనల్ ఎండి హరి ఓ రాయ్‌తో పాటు చైనాకు చెందిన గ్వాంగ్వెన్ అలియాస్ ఆండ్రూ కువాంగ్, ఛార్టర్డ్ అకౌంటెంట్లు, నితిన్ గార్గ్, రజన్ మాలిక్‌ను ఇడి అదుపులోకి తీసుకుంది. దేశ ఆర్థిక సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే కుట్రగా నాటి రిమాండ్ రిపోర్ట్‌లో ఇడి పేర్కొంది. వివో మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన లావా ఎండి ఇటీవల కోర్టుకు తన వాంగ్మూలం ఇచ్చారు. పదేళ్ల క్రితం వివో ఇండియాతో కలిసి ఓ జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయాలనుకున్నామని, అంతకుమించి తనకు చైనా కంపెనీతో గానీ, ఆ సంస్థ ప్రతినిధులతో గానీ 2014నుంచి తనకు సంబంధం లేదని తెలిపారు. ఆ సంస్థ జరిపిన కుట్రపూరిత లావాదేవీలతో తన క్లయింట్‌కు సంబంధం లేదని లావా ఎండి తరపు లాయర్ కోర్టులో వాదించారు. వివో సంస్థపై ఢిల్లీ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఇడి దర్యాప్తు చేపడుతోంది.

# బడ్జెట్‌లో అద్భుతాలు ఉండకపోవచ్చు: ఆర్థిక మంత్రి



**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** సార్వత్రిక సమరానికి సెమీ ఫైనల్స్‌గా భావించే ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిశాయి. ఇక 2024 లోక్‌సభ ఎన్నికలకు ఉన్నది ఆరు నెలలు మాత్రమే. వరుసగా మూడోసారి అధికారం చేపట్టాలని చూస్తున్న మోదీ ప్రభుత్వం, ఎన్నికలకు ముందు జనాకర్షక పథకాలు, తాయిలాలు ప్రకటించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు బడ్జెట్‌లో కీలక ప్రకటనలు చేస్తారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే వచ్చే యేడాది ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో అలాంటి 'అద్భుత ప్రకటనలు' ఏవీ ఉండకపోవచ్చని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సిఐఐ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లోబల్ ఎకనమిక్ పాలసీ ఫోరమ్ సదస్సులో నిర్మలా సీతారామన్ పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయం కావడంతో ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టేది ఓటాన్ అకౌంట్ బడ్జెట్ మాత్రమేనని, ప్రభుత్వ ఖర్చుల కోసం మాత్రమే ఈ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నామని చెప్పారు. కాబట్టి ఈ సారి బడ్జెట్‌లో అద్భుతమైన ప్రకటనలు ఉండకపోవచ్చని ఆర్థిక మంత్రి చెప్పారు. కీలక ప్రకటనల కోసం కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రవేశపెట్టే బడ్జెట్ వరకు వేచి చూడాలన్నారు. సాధారణంగా యేటా ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతుంటుంది. 2024 వేసవిలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ సారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. బ్రిటీష్ కాలం నుంచి ఈ సంప్రదాయం కొనసాగుతోంది.

# 10 కోట్ల మందికి చేరిన 5జి సేవలు

**ముంబై, డిసెంబరు 7:** దేశవ్యాప్తంగా 5జి నెట్ వర్క్ సేవలు వేగంగా విస్తరిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 738 జిల్లాల్లో ఇవి అందుబాటులోకి వచ్చాయి. దాదా పు 10 కోట్ల మంది 5జిని వాడుతున్నట్లుగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల వెల్లడించింది. 4జి నుంచి క్రమంగా వినియోగదారులు 5జికి అప్‌గ్రుడ్ అవుతున్నారు. స్మార్ట్‌ఫోన్ కంపెనీలు కూడా ఇందుకు అనుగుణంగా కొత్త డివైజ్‌లను విడుదల చేస్తున్నాయి. దేశంలో మొదటగా 2022, అక్టోబర్ 1న 5జి నెట్‌వర్క్ అందుబాటులోకి వచ్చింది. దిగ్గజ కంపెనీలు ఎయిర్‌టెల్, జియో వేగంగా ఈ సేవలను విస్తరిస్తున్నాయి. ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్‌లో ఈ సేవలు ఉపయోగించుకునే వారి సంఖ్య భారీగా పెరగనుంది. 2029 నాటికి 5జిని ఉపయోగించే వారి సంఖ్య 860మిలియన్‌లకు పెరుగుతుందని ఇటీవల ఒక నివేదిక పేర్కొంది. ఇదే సమయంలో 4జి వాడేవారి సంఖ్య తగ్గనుంది. మెరుగైన 5జి నెట్‌వర్క్ కోసం నవంబరు 24, 2023 నాటికి దేశవ్యాప్తంగా 738 జిల్లాల్లో 3,94,298 బేస్ట్ స్టేషన్‌లు ఏర్పాటు చేసినట్లు కమ్యూనికేషన్ సహాయ మంత్రి దేవుసిన్ చౌహాన్ తెలిపారు.



# పేటిఎం షేర్ల పతనం

**ముంబై, డిసెంబరు 7:** దేశంలో యుపిఐ చెల్లింపుల నుంచి అనేక ఇతర సేవలను అందిస్తున్న ఫిన్‌టెక్ దిగ్గజం పేటిఎం. వాస్తవానికి గత కొన్ని త్రైమాసికాలుగా కంపెనీ లాభదాయకతవైపు నడుస్తుండడంతో స్టాక్ మంచి ర్యాలీని చూసింది. తాజాగా కంపెనీ షేర్లు గురువారం మార్కెట్లో 20శాతం నష్టపోయి లోయర్ సర్క్యూట్‌కి చేరాయి. వాస్తవానికి కంపెనీ చిన్న మొత్తాల్లో అందిస్తున్న పోస్ట్ పే లోన్ల వ్యాపారాన్ని తగ్గించాలని చూస్తున్నట్లు ప్రకటించిన వేళ ఇన్వెస్టర్లు షేర్ల అమ్మకానికి మొగ్గుచూపారు. ప్రస్తుతం కంపెనీ పెద్ద మొత్తంలో పర్సనల్ లోన్స్, మర్చంట్ రుణాలపై దృష్టిసారించిన క్రమంలో వ్యాపార వ్యూహాన్ని మార్చాలని నిర్ణయించింది. అయితే బ్రోకరేజ్ సంస్థలు కూడా కంపెనీ తాజా చర్య వల్ల ఆదాయాలు పడిపోతాయని అంచనా వేస్తున్నాయి. అయితే ఇంట్రాడేలో స్టాక్ భారీ క్షీణత వల్ల రూ.650 స్థాయికి చేరింది. కంపెనీ తన పోస్ట్ పెయిడ్ లోన్లను సగానికి తగ్గించాలని చూస్తున్నట్లు స్పష్టంగా ప్రకటించింది. అయితే తమ తాజా నిర్ణయం వల్ల ఆదాయాలపై పెద్దగా ప్రభావం ఉండబోదని పేర్కొంది. ఇటీవల దేశం లో విపరీతంగా పెరిగిన క్రెడిట్ వినియోగం, రుణాలపై జాగ్రత్త అవసరమని రిజర్వ్ బ్యాంకు పేర్కొన్న వేళ పేటిఎం తన బౌనా పే లేటర్ వ్యాపారాన్ని పునఃపరిశీలించాలని పేటిఎం నిర్ణయం తీసుకున్నట్లు బ్రోకరేజ్ సంస్థ జెఫరీస్ పేర్కొంది. మొత్తం చెల్లింపుల్లో 55శాతం ఉన్న బిఎన్‌పిఎల్ పంపిణీలు వచ్చే 3-4 నెలల్లో సగానికి తగ్గుతాయని జెఫరీస్ ఒక నోట్‌లో వెల్లడించింది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, డిసెంబరు 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. దీంతో ఏడు రోజుల వరుస ర్యాలీకి బ్రేక్ పడింది. రోజంతా సూచీలు నష్టాల్లోనే కొనసాగాయి. గతకొన్ని రోజుల భారీ లాభాల నేపథ్యంలో కీలక స్టాక్స్‌లో కొంత లాభాల స్వీకరణ కనిపించింది. చివరికి సెన్సెక్స్ 132.04 పాయింట్ల నష్టంతో 69,521.69 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 36.55 పాయింట్ల నష్టంతో 20,901.15 పాయింట్ల వద్ద నిలిచింది. మారకంలో రూపాయి విలువ రూ.83.36 వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్స్, టైటాన్‌కంపెనీ, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, మారుతి సుజుకి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టిసిఎస్, బజాజ్ ఫిన్ సర్వ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, నెస్లే ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీ ఎయిర్‌టెల్, హిందుస్థాన్ యూని లీవర్, టాటా స్టీల్, ఐటిసి, ఎల్‌అండ్‌టి, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# ఐపిఒకు డోమ్స్ ఇండస్ట్రీస్

**ముంబై, డిసెంబరు 7:** డోమ్స్ ఇండస్ట్రీస్ ఐపిఒ మార్కెట్లో అడుగు పెట్టనుంది. తాజాగా డోమ్స్ తన ఐపిఒ షేర్ ప్రైస్‌బ్యాండ్ రూ.750-790గా నిర్ణయించింది. ఈ నెలలో ప్రారంభమవుతున్న తొలి ఐపిఒ కావడం విశేషం. కంపెనీ ఐపిఒ డిసెంబరు 13 నుంచి డిసెంబర్ 15 వరకు అందుబాటులో ఉండనుంది. యాంకర్ ఇన్వెస్టర్ల కోసం ఐపిఒ డిసెంబర్12న తెరవబడుతోంది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.1,200 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ మొత్తంలో రూ.350 కోట్లు తాజా ఈక్విటీ షేర్ల జారీ ఉంటుండగా, మిగిలిన రూ.850 కోట్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో కంపెనీఐపిఒలో విక్రయిస్తోంది. ఈ క్రమంలో ఇటలీకి చెందిన కార్పొరేట్ ప్రమోటర్ ఎఫ్ఐఎల్ఎ కంపెనీలోని తన రూ.800 కోట్ల వాటాను ఆఫర్‌ఫర్ సేల్ కింద అమ్ముతుండగా, ప్రమోటర్లు సంజయ్ మన్సుఖ్లాల్ రజనీ, కేతన్ మన్సుఖ్లాల్ రజనీలు రూ.25 కోట్ల విలువైన షేర్లను ఆఫ్‌లోడ్ చేస్తున్నారు. తాజా ఐపిఒలో కంపెనీ తన ఉద్యోగుల కోసం రూ.5 కోట్ల విలువైన షేర్లను రిజర్వ్ చేసింది. అలాగే వారికి ఒక్కో షేరును రూ.75 తగ్గింపుతో అందిస్తోంది. ఎఫ్‌వై23లో 12శాతం మార్కెట్‌వాటాతో దేశంలో డోమ్స్ రెండవ అతిపెద్ద బ్రాండెడ్ స్టేషనరీ ఉత్పత్తుల తయారీ కంపెనీగా కొనసాగుతోంది. ఈ క్రమంలో రైటింగ్ ఇన్‌స్ట్రుమెంట్స్, వాటర్ కలర్ పెన్నులు, మార్కర్‌ల కోసం ఉత్పత్తి సామర్థ్యాలను విస్తరించడానికి కొత్త తయారీ యూనిట్ ఏర్పాటుకు కంపెనీ తాజా ఐపిఒ నిధులను వినియోగించాలని చూస్తోంది.

# వాణిజ్యం

## గోపాల్‌పూర్ పోర్టుపై అదానీ నిఘా!

**ముంబై, డిసెంబరు 7:** గౌతమ్ అదానీ నేతృత్వంలోని పోర్ట్స్ వ్యాపారం గడచిన రెండేళ్లుగా వేగంగా విస్తరణను కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే ఇటీవల శ్రీలంకలోని ప్రాజెక్టుకు అమెరికా నుంచి సహకారం సైతం లభించిన విషయం విదితమే. తా జాగా అదానీ పోర్ట్స్ ఒడిశాలో షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ నిర్వహిస్తున్న గోపాల్‌పూర్ ఓడరేవును కొనాలని చూస్తోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన చర్చలు కొనసాగుతున్నట్లు తెలిసింది. ఇందుకోసం రూ.1100-1200 కోట్లను ఈక్విటీని అదానీ గ్రూప్ ఆఫర్ చేస్తోంది. ప్రస్తుతం గోపాల్‌పూర్ పోర్ట్స్‌లో షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ 56శాతం వాటాను కలిగి ఉండగా, ఒరిస్సా స్టీవెడోర్స్ చేతిలో మిగిలిన వాటా



ఉంది. స్ట్రింగ్-ఆఫ్-పర్ల్స్ వ్యూహంలో భాగంగా అదానీ తాజా కొనుగోలు వచ్చినట్లు తెలిసింది. ప్రస్తుతం కొనుగోలు ప్రక్రియ పూర్తైతే గోపాల్ పూర్ పోర్ట్స్, అదానీ పోర్ట్స్‌కు తూర్పు తీరంలో బహుళ ప్రయోజన సౌకర్యాన్ని అందిస్తుంది. పైగా ఇది ఆరవ కొనుగోలు అవుతుంది. అయితే చర్చలు ఎంతవరకు సఫలీకృతం అవుతాయనే దానిపై అస్పష్టత కొనసాగుతోంది. జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అదే పోర్టు కోసం రూ.3వేల కోట్ల ఎంటర్‌ప్రైజ్ వాల్యుయేషన్ కోసం మిస్త్రీలతో చర్చలు జరుపుతోందని సమాచారం. అయితే వీటిపై మిస్త్రీ కుటుంబం సంతోషంగా లేదని అర్థమైంది. పోర్ట్ ఎంటర్‌ప్రైజెస్ విలువ దాదాపు రూ.5వేల కోట్లని, మిస్త్రీ ఈక్విటీ విలువ రూ.2 వేల కోట్లని ఎస్‌పి గ్రూప్ కంపెనీ ప్రజెంటేషన్‌లో పెట్టుబడిదారులకు తెలిపింది. క్రెడిట్ రేటింగ్ సంస్థ కేర్ ఎడ్జ్ ప్రకారం, ఫిబ్రవరి నాటికి పోర్టులో రూ.1,432 కోట్ల దీర్ఘకాలిక బ్యాంకు సౌకర్యాలు ఉన్నాయి. మహారాష్ట్రలోని రాయ్‌ఘడ్‌లోని షాబాజ్‌లో జెట్టీలను నిర్వహించే సంవత్సరానికి 5 మిలియన్ టన్నుల పిఎన్‌పి మారిటైమ్ సర్వీసెస్‌లో ఎస్‌పి గ్రూప్ ఇంతకుముందు 50 శాతం మెజారిటీని విక్రయించింది. గోపాల్‌పూర్ పోర్ట్ వాస్తవానికి రద్దీగా ఉండే పారాదీప్ పోర్ట్ మరియు వైజాగ్ పోర్ట్ మధ్య ఉంది.

## విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి పదవికి గోపాల్‌రావు రాజీనామా

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** వరంగల్ కేంద్రంగా పనిచేస్తున్న ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టిఎస్ఎన్‌పిడిసిఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) అన్నమనేని గోపాల్‌రావు తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి రాజీనామా పత్రాన్ని సమర్పించారు. తన వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సుదీర్ఘ కాలప్రయాణంలో తన పదవి ఎంతో సంతృప్తి నిచ్చిందన్నారు. వినియోగదారులు, ఉద్యోగులకు సేవ చేసుకునే భాగ్యం కలిగించిన చెప్పారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుకొంటున్నట్లు తెలియచేశారు.

## బలహీనపడిన తుపాను

### మరో రెండురోజుల వర్షసూచన

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** రైతాంగాన్ని నష్టాల పాల్జేసిన చౌమాంగ్ తుపాను బలహీనపడి అల్పపీడనంగా మారింది. ఈ అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం, ఉపరితలద్రోణి విస్తరించి ఉండటంతో వీటి ప్రభావంతో రాష్ట్రంలో చెదురుమదురు నుండి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. కాగా గడచిన 24 గంటల్లో రాష్ట్రంలో అక్కడక్కడా అడపా దడపా వర్షాలు కురిశాయి. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ఆసిఫాబాద్‌లో, మంచిర్యాల, ఆదిలాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, కొత్తగూడెం, ములుగు జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో చెదురుమదురు వర్షాలు పడ్డాయి.

## కాళేశ్వరం అవినీతిపై ఎసిబికి ఫిర్యాదు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** కాళేశ్వరం అవినీతిపై ఏసిబికి న్యాయవాది రాపోలు భాస్కర్ ఫిర్యాదు చేశారు. మాజి సిఎం కెసిఆర్, హరీష్‌రావు,కవిత, మేఘ కృష్ణారెడ్డి ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వర్లుపై కేసు నమోదు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఫేక్ ఎస్టిమేషన్ల ద్వారా వేలాది కోట్లు దోపిడి జరిగిందని భాస్కర్ చెప్పారు. తాగు సాగునీటి ప్రాజెక్టు పేరిట ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని భాస్కర్ తెలిపారు. ఏసిబి అధికారులు కేసు నమోదు చేసి విచారణ జరుపాలని రాపోలు భాస్కర్ కోరారు.



రేవంత్ ప్రమాణ స్వీకారానికి హాజరైన సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకగాంధీ



జానారెడ్డి, డికె, టిఎస్ఆర్ తదితరులు



సీతక్కతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# ట్రాఫిక్‌లో చిక్కుకున్న గవర్నర్ సహా ముఖ్యులు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిని ప్రమాణస్వీకారం చేయించేందుకు వెళ్తే క్రమంలో ట్రాఫిక్‌తో ఇబ్బంది పడాల్సి వచ్చింది. అప్పటికే రేవంత్‌రెడ్డి ఏఐసిసి అగ్రనేతలు ఎల్బీ స్టేడియానికి చేరుకున్నారు. ప్రమాణస్వీకారానికి సమయం దగ్గరపడుతున్న వేళ పలువురు ముఖ్యులు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు. గవర్నర్ తమిళిసై కూడా ట్రాఫిక్‌లో ఉండిపోయారు. ముఖ్యంగా ఏఐసిసి చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ట్రాఫిక్‌లో ఇరుక్కొన్నారు. తుమ్మలనాగేశ్వరరావు, భట్టి విక్రమార్క ట్రాఫిక్‌లో ఇరుక్కొన్నారు.

ఒంటి గంటకు సభకు చేరుకోవాల్సిన గవర్నర్ ట్రాఫిక్ జామ్ వలన ఆలస్యమైంది. స్టేడియం వైపుకు గవర్నర్ కాన్వాయ్ పోలీసులు ముందుగా తీసుకెళ్లారు.

ట్రాఫిక్ క్లియర్ చేయడంలో పోలీసులు పూర్తిగా విఫలమైనారు. అసెంబ్లీ నుంచి ఎల్బీ స్టేడియం వరకు పూర్తిగా స్తంభించి పోయింది. ప్రమాణ స్వీకారం చేయడానికి వచ్చేమంత్రులుకూడా అందులోనే చిక్కుకున్నారు. అందరినీ ఒకే వాహనంలో వివరకు పంపాల్సి వచ్చింది.

**దైవసాక్షిగా అంటూ రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం**

తెలంగాణ నూతన ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి నిర్ణయించిన ముహూర్తం కంటే 18నిమిషాలు ట్రాఫిక్ జామ్‌తో చేశారు. ఆయన దైవసాక్షిగా అంటూ ప్రమాణం చేశారు. ఆయన తదుపరి భట్టి విక్రమార్క ప్రమాణస్వీకారం చేశారు. ఎల్బీస్టేడియంలో అట్టహాసంగా ప్రమాణస్వీకారం జరిగింది. సోనియాగాంధీ,రాహుల్ ప్రియాంక ఏఐసిసి చీఫ్ మల్లికార్జునఖర్గే హిమాచల్ ప్రదేశ్ సిఎం సుఖ్వీందర్‌సింగ్ సుఖ్ హాజరైనారు.

**ఆంగ్లంలో ప్రమాణం చేసినదామోదర రాజనర్సింహా**

తెలంగాణ ప్రభుత్వంలో మంత్రిగా దామోదర రాజనర్సింహా ప్రమాణ స్వీకారం ఆంగ్లంలో చేశారు. 65ఏళ్ళ వయస్సు గల రాజనర్సింహాకు సుదీర్ఘ రాజకీయఅనుభవం ఉంది. గతంలో మంత్రిగా కూడా పనిచేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి నిరంతర విద్యుత్

**కొడంగల్‌లోనూ మెరుగైన కరెంట్ సరఫరా**

**సమీక్షించిన విద్యుత్ శాఖ**

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనుముల రేవంత్‌రెడ్డి ఇంటికి ఇక నుండి నిరంతరం విద్యుత్ ఉంటేలా విద్యుత్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. దీనికి సంబంధించి గురువారం విద్యుత్ శాఖ అధికారులు సమీక్ష నిర్వహించారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో రేవంత్‌రెడ్డి ఇల్లు, కార్యాలయం, ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా, అదనపు ఏర్పాట్లు తదితర అంశాలపై ఈ సమీక్ష సమావేశంలో చర్చించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తకుండా ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయాలని ఇంజనీర్లను విద్యుత్ శాఖ ఉన్నతాధికార్లు ఆదేశించారు. రేవంత్‌రెడ్డి ఇంటికి జూబ్లీహిల్స్ సబ్ స్టేషన్ నుండి ప్రస్తుతం విద్యుత్ సరఫరా అవుతోంది. అయితే ఆ వ్యవస్థలో సమస్యలు తలెత్తినా విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూసే క్రమంలో ఇంజనీర్లు ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయన ఇంటికి రోడ్ నంబరు 22లోని సబ్‌స్టేషన్ నుండి కరెంటు సరఫరా అయ్యేలా తాజాగా చర్యలు చేపట్టారు. అదేవిధంగా రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించే వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో విద్యుత్ సరఫరాపైనా విద్యుత్ శాఖ కార్పొరేట్ కార్యాలయం సమీక్షించింది. కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన ప్రాతినిధ్యం వహించిన గజ్వేల్ కార్యాలయానికి సరఫరా చేసిన తరహాలో కొడంగల్ నియోజకవర్గంలోనూ విద్యుత్ సరఫరా మెరుగ్గా ఉండాలని ఉన్నతాధికారులు సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు.



ప్రమాణస్వీకారం సందర్భంగా స్టేడియం ప్రాంతంలో కళాబృందాల ప్రదర్శనలు

## తుపాను నష్టాన్ని అంచనావేసి పరిహారం అందించాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మిచౌంగ్ తుఫాన్ వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తుఫాన్ మూలంగా నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి వెంటనే పరిహారం చెల్లించాలని.. తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ పంట సీజన్‌లో నష్టం జరగడం ఇది రెండవసారి, అధిక వర్షాల వల్ల జులైలో 12 లక్షల ఎకరాల్లో నష్టం జరగగా.. 49 మంది మరణించారని.. ఎకరాకు రూ. 10వేల చొప్పున పరిహారం చెల్లిస్తామని గత ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఎవరికీ చెల్లించలేదన్నారు. ఇప్పుడు మళ్లీపంట కోతకొచ్చిన తరుణంలోనే మరోసారి నష్టం జరిగిందని, వరిపంటన కేవలం 42 శాతం మాత్రమే కోతలు పూర్తయ్యాని, మార్కెట్‌కు తెచ్చిన ధాన్యం కూడా సౌకర్యాలు లేక తడిచిపోయి, ఆరెబెట్టడానికి కూడా అవకాశం లేకుండా పోయిందన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డికి సినీప్రముఖుల శుభాకాంక్షలు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనుముల రేవంత్‌రెడ్డికి పలువురు సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తూ కొత్తగా బాధ్యతలు తీసుకున్న సిఎంతోపాటు, మంత్రులకు గురువారం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా మెగాస్టార్ కొణిదెల చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీసిఎం భట్టి విక్ర మార్కతో పాటు, మంత్రులందరికీ నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని చెప్పారు. మీ నాయకత్వంలో మన రాష్ట్రం ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నానంటూ పేర్కొన్నారు. చిరంజీవి ప్రస్తుతం చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోపక్క నటుడు, నిర్మాత బండ్ల గణేష్ సిఎంకు శుభాకాంక్షలు తెలియచేస్తూ రేవంత్ రెడ్డిపై బయోపిక్ తీస్తా అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

త్వరలో రేవంత్‌రెడ్డి బయోపిక్ తీయబోతున్నట్లు ప్రకటించారు. విద్యార్థి నాయ కునిగా మొదలైన ఆయన ప్రయాణం ముఖ్యమంత్రిగా ఎదగడం అనేది మామూలు విషయం కాదన్నారు. ఈ ప్రయాణం ఓ సినిమా స్టోరీకి ఏ మాత్రం తక్కువ కాదని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తి జీవితం బయో పిక్‌గా తీయాలని భావిస్తున్నానని వెల్లడించారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:07/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 642828
2nd Prize Rs.7000/- 38553
3rd Prize Rs.3500/-
32695 49677 51361 51769 52771
54823 76338 78050 94549 98778
4th Prize Rs.200/-
0506 0810 2700 3315 3392 3822 4604
8239 8708 9139
5th Prize Rs.100/-
1148 2414 3369 6019 7087 7955 8580
8801 9364 9862
6th Prize Rs.50/-
0088 1809 3427 5054 6451 7565 9221
0091 1823 3574 5261 6505 7604 9260
0123 1824 3696 5303 6541 7657 9378
0190 1983 3768 5310 6587 7671 9450
0417 2085 3849 5348 6666 7695 9474
0662 2834 3929 5663 6734 7716 9481
0776 2865 3959 5721 6910 8263 9695
0983 2912 4111 5906 6986 8269 9873
1050 2926 4129 5955 7017 8323 9888
1093 2946 4148 6102 7138 8480 9898
1094 3105 4445 6128 7155 8486
1155 3119 4621 6140 7192 8522
1182 3288 4676 6233 7227 8604
1244 3340 4737 6243 7454 8901
1668 3387 4869 6301 7478 9085

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 494701
2nd Prize Rs.7000/- 46217
3rd Prize Rs.3500/-
00126 11808 28054 32433 35149
40322 65095 74842 75698 76798
4th Prize Rs.200/-
0254 0705 2003 3664 4404 6075 6589
7528 8021 9379
5th Prize Rs.100/-
1367 1446 3697 3735 3886 4834 5281
5978 6115 9588
6th Prize Rs.50/-
0002 1630 3486 5630 7150 8136 9140
0163 2021 3524 5696 7212 8151 9225
0269 2166 3572 5802 7368 8194 9226
0433 2180 3581 5878 7556 8281 9305
0559 2197 3678 5905 7663 8304 9401
0809 2549 4114 5926 7696 8349 9478
0948 2815 4156 6191 7711 8430 9512
0962 2886 4203 6227 7761 8439 9789
1092 2908 4482 6430 7857 8494 9950
1123 2945 4655 6510 7915 8621 9958
1138 3023 4725 6527 7993 8647
1214 3053 4754 6678 8042 8811
1336 3056 4796 6739 8049 8987
1537 3234 5154 6845 8057 9065
1581 3351 5261 6922 8096 9093

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:07/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 265460
2nd Prize Rs.7000/- 36295
3rd Prize Rs.3500/-
06500 16174 34910 43022 59752
67959 69698 80459 83420 91578
4th Prize Rs.200/-
0916 1075 1718 2110 3441 4021 6392
7661 7798 8900
5th Prize Rs.100/-
1068 1291 1399 2194 2933 4430 4614
4839 5120 5299
6th Prize Rs.50/-
0047 1279 2784 4832 5686 7621 8751
0066 1409 2954 4977 5757 7684 8763
0110 1487 3298 4983 5763 7689 8774
0112 1497 3336 5014 6148 7806 8870
0134 1565 3409 5056 6194 7818 8882
0173 1600 3567 5089 6402 7841 8957
0186 1711 3635 5160 6403 7910 9240
0254 2055 3641 5290 6475 8174 9302
0460 2182 3913 5310 6580 8246 9761
0525 2430 4104 5311 6893 8398 9799
0777 2522 4148 5467 6901 8488
0929 2525 4347 5475 7093 8534
1005 2614 4422 5564 7100 8610
1096 2731 4622 5633 7114 8661
1232 2777 4771 5679 7426 8703

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 531481
2nd Prize Rs.7000/- 00007
3rd Prize Rs.3500/-
10678 12515 12792 15038 17044
63305 64778 84348 92576 95678
4th Prize Rs.200/-
0111 0938 2538 2771 3748 5422 7895
8194 8195 8631
5th Prize Rs.100/-
1688 1899 3235 3760 4042 4600 7015
8037 9772 9902
6th Prize Rs.50/-
0129 2528 4417 5763 7124 8516 9695
0173 2641 4419 5878 7244 8902 9778
0257 2732 4608 5949 7258 8937 9812
0310 2863 4612 5978 7282 8944 9836
0401 2950 4661 6019 7459 8952 9850
0716 3021 4966 6026 7658 9027 9861
1204 3066 5182 6066 7814 9071 9951
1570 3125 5198 6197 7888 9175 9975
1576 3135 5309 6289 7919 9234 9985
1690 3208 5403 6345 8006 9281 9986
1990 3413 5555 6416 8057 9289
2019 3421 5556 6673 8119 9370
2104 4032 5569 6744 8185 9407
2219 4296 5646 6746 8336 9544
2322 4333 5737 7001 8515 9666

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:07/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 143124
2nd Prize Rs.7000/- 07997
3rd Prize Rs.3500/-
06480 12467 13443 18675 34756
37568 38392 70154 82093 93630
4th Prize Rs.200/-
0577 1074 2706 3914 6119 6461 6508
8103 9855 9970
5th Prize Rs.100/-
0865 2118 2659 6003 6058 6145 6384
6680 7734 9506
6th Prize Rs.50/-
0087 1170 2565 4331 6063 8204 9089
0164 1354 2574 4473 6080 8286 9108
0190 1457 2586 4550 6346 8306 9357
0285 1476 2606 4621 6347 8308 9404
0303 1560 2651 4625 6513 8382 9504
0435 1633 2859 4661 7056 8389 9523
0487 1650 2945 4664 7134 8423 9676
0543 1718 3048 4677 7350 8496 9769
0637 1844 3558 4774 7366 8560 9800
0681 1863 3828 4890 7508 8561 9895
0748 1927 3981 4903 7562 8732
0759 2062 4017 5540 7651 8759
0880 2116 4105 5599 7839 8956
0994 2157 4108 5783 7867 9022
1050 2311 4277 5899 7869 9030

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 371524
2nd Prize Rs.7000/- 28957
3rd Prize Rs.3500/-
00330 04951 19478 31039 42806
65924 77084 86126 87137 99503
4th Prize Rs.200/-
1779 2305 2481 4789 4935 6854 7602
8108 8748 9533
5th Prize Rs.100/-
0594 3199 3241 3430 3745 4597 5299
5344 5987 7467
6th Prize Rs.50/-
0111 2094 3694 5501 7195 8226 9052
0381 2163 3855 5521 7211 8236 9067
0552 2164 3923 5713 7249 8277 9268
0593 2246 3962 5891 7290 8363 9345
0596 2342 4045 5902 7388 8396 9455
0788 2357 4100 5911 7510 8471 9710
1066 2367 4140 6153 7516 8529 9774
1208 2607 4204 6205 7598 8690 9820
1430 2790 4360 6371 7708 8691 9863
1441 3055 4616 6447 7748 8716 9914
1511 3128 4740 6746 7752 8741
1636 3247 5262 6804 7753 8753
1676 3261 5308 6935 7868 8781
1863 3385 5432 6947 8003 8787
1918 3636 5445 6968 8167 9040

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:07/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 717279
2nd Prize Rs.7000/- 88791
3rd Prize Rs.3500/-
18372 30427 31776 35876 42053
43564 50369 59896 78759 95853
4th Prize Rs.200/-
0005 1291 1867 2997 3406 5023 7499
7724 8796 9774
5th Prize Rs.100/-
0036 0218 0238 0249 3072 5285 6178
6586 8515 9118
6th Prize Rs.50/-
0150 1994 3565 5056 6576 7618 9260
0186 2051 3577 5255 6657 7691 9321
0441 2191 3861 5332 6666 7692 9362
0527 2219 3932 5610 6704 7694 9693
0688 2448 3987 5689 6754 7769 9744
0721 2524 4031 5740 6831 7838 9810
0725 2550 4239 5745 6937 7932 9812
0895 2587 4262 5835 6970 7940 9827
0999 2698 4344 5892 7004 8225 9899
1066 2806 4388 5922 7007 8431 9916
1148 2909 4403 6208 7115 8470
1157 2913 4441 6255 7129 8504
1324 3221 4558 6312 7291 8606
1578 3295 4749 6424 7378 8749
1725 3403 4814 6508 7381 8945

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 971958
2nd Prize Rs.7000/- 93374
3rd Prize Rs.3500/-
08320 24083 34394 39165 39736
45505 60562 71457 75514 80724
4th Prize Rs.200/-
0014 3882 3979 5471 5583 8076 8837
8905 9730 9882
5th Prize Rs.100/-
0440 0980 3808 4190 4480 5389 6503
6672 6886 9098
6th Prize Rs.50/-
0092 1597 2827 4288 5691 7151 9170
0158 1666 2857 4413 5693 7156 9250
0194 1677 3217 4607 5865 7296 9289
0263 1770 3246 4775 5991 7357 9381
0314 1941 3275 4963 6011 7487 9401
0320 2078 3290 5067 6060 7815 9518
0458 2127 3341 5104 6277 7930 9595
0547 2318 3399 5151 6462 7951 9716
0931 2352 3474 5196 6664 8156 9935
0971 2469 3501 5270 6775 8360 9949
1012 2534 3637 5302 6963 8533
1026 2644 3646 5352 6990 8649
1134 2672 3939 5428 7012 8651
1466 2708 4167 5501 7033 8904
1546 2750 4234 5609 7102 8919

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:07/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 826291
2nd Prize Rs.7000/- 52842
3rd Prize Rs.3500/-
16747 23496 30948 36379 67093
67328 71123 78362 83322 95837
4th Prize Rs.200/-
0334 0845 1081 2646 5705 6286 6964
7078 9192 9827
5th Prize Rs.100/-
0158 0478 0885 1396 1451 2724 4079
5335 7097 9653
6th Prize Rs.50/-
0027 1478 2464 3489 4943 7008 8381
0042 1533 2558 3594 5140 7166 8816
0094 1541 2660 3595 5183 7362 8854
0113 1547 2848 3672 5528 7363 9000
0244 1595 2902 3687 5862 7388 9123
0393 1627 3049 3853 5928 7417 9519
0568 1682 3072 3934 5937 7548 9610
0645 1841 3074 3977 6067 7654 9763
0818 1930 3143 4085 6175 7821 9874
0822 1942 3255 4312 6384 7852 9902
1110 1985 3259 4341 6410 7853
1316 2095 3282 4375 6754 7857
1318 2131 3346 4412 6895 8125
1430 2407 3409 4521 6921 8257
1456 2425 3461 4650 6969 8318

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 335285
2nd Prize Rs.7000/- 72769
3rd Prize Rs.3500/-
18020 22438 34512 37898 39112
45429 45873 76708 82001 99856
4th Prize Rs.200/-
1228 1303 3837 4540 4643 5839 5950
6807 8076 9959
5th Prize Rs.100/-
0359 0681 2570 2843 3525 3926 4566
5465 6014 9030
6th Prize Rs.50/-
0178 1901 3133 4721 6205 7678 8699
0241 1930 3148 4786 6310 7691 8784
0433 1976 3280 4830 6326 7700 8900
0585 2048 3328 4870 6429 7814 9123
0662 2183 3437 4885 6449 7855 9234
0688 2290 3846 5011 6602 8004 9262
0784 2356 4030 5039 6637 8022 9462
1046 2359 4127 5056 6742 8147 9857
1142 2425 4138 5171 6831 8339 9866
1613 2544 4198 5545 6977 8427 9915
1663 2681 4316 5713 7138 8433
1673 2770 4369 5821 7406 8480
1811 2795 4378 5998 7532 8577
1823 3061 4421 6055 7574 8593
1850 3111 4484 6108 7599 8623

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:07/12/23

SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 761790
2nd Prize Rs.7000/- 83168
3rd Prize Rs.3500/-
15731 26944 37324 37747 48651
59445 61385 72418 83815 94759
4th Prize Rs.200/-
0324 0618 0788 0959 1207 2677 3436
5935 6806 8971
5th Prize Rs.100/-
0421 0802 0985 1929 2352 2423 2823
3573 5700 9687
6th Prize Rs.50/-
0096 1389 2981 4005 6043 7547 9042
0103 1502 3052 4205 6311 7550 9497
0211 1654 3189 4388 6375 7553 9548
0234 1677 3312 4475 6506 7591 9596
0255 1692 3339 4488 6521 7684 9643
0492 1901 3341 4926 6607 7686 9660
0494 1923 3409 4944 6634 7843 9705
0526 2094 3566 5042 6676 7917 9763
0792 2274 3584 5190 6807 8032 9806
0963 2381 3686 5226 7014 8185 9890
0967 2394 3749 5586 7085 8417
1030 2561 3791 5653 7195 8434
1082 2637 3833 5656 7275 8725
1100 2826 3896 5726 7441 8786
1387 2837 3952 6020 7466 9025

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 836148
2nd Prize Rs.7000/- 58246
3rd Prize Rs.3500/-
14341 25280 25859 36600 47267
58781 69743 71507 82152 93915
4th Prize Rs.200/-
0618 1041 1723 2561 5641 6488 6890
7125 8322 9033
5th Prize Rs.100/-
1399 1589 1825 2425 2895 5056 5705
5927 6060 8563
6th Prize Rs.50/-
0223 2161 3950 5437 6834 8344 9302
0511 2268 3965 5464 7020 8358 9346
0967 2607 4175 5784 7049 8550 9427
1013 2848 4186 5939 7105 8626 9485
1048 3110 4263 5993 7235 8628 9511
1080 3144 4338 6015 7312 8661 9644
1179 3169 4378 6053 7529 8744 9876
1462 3193 4443 6058 7656 8785 9888
1530 3197 4582 6095 7661 8844 9927
1783 3479 4602 6200 7745 8896 9997
1790 3587 4627 6321 7864 8978
1827 3838 4977 6397 7905 9054
2103 3895 5010 6556 8011 9113
2133 3910 5162 6609 8113 9247
2148 3945 5178 6651 8120 9299

# ఎన్నికల హామీల అమలు దిశగా పనిచేయాలి

**● మాజీ మంత్రి హరీశ్‌రావు ఆకాంక్ష**

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన భట్టి విక్రమార్కకి, మంత్రులుగా ప్రమాణం చేసిన వారందరికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ మాజీ మంత్రి హరీష్‌రావు ఎక్స్ లో పోస్టు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయాలని ఆకాంక్షిస్తున్నానని పోస్టు చేశారు.

**రెండు రాష్ట్రాల మధ్య సోదరభావం**

**ఫరిడవిల్లాలి: ఎంపి సిఎం వైఎస్ జగన్**

తెలంగాణలో కొలువుదీరిన కొత్త సర్కారుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులకు శుభాకాంక్షలు అంటూ ట్వీట్ చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సోదరభావం, సహకారం ఫరిఢవిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అంటూ ట్వీట్ చేశారు.

**సిఎంగా రేవంత్‌రెడ్డి సక్సెస్ అవ్వాలి: చంద్రబాబు**

తెలంగాణ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి అభినందనలు అంటూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. తన పదవికాల్లంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజాసేవలో రేవంత్‌రెడ్డి విజయంసాధించాలని కోరుకుంటున్నాను అన్నారు.

**సంక్షేమం, అభివృద్ధితో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుని వెళ్లాలి: పవన్‌కల్యాణ్**

రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుని వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి, సహచర మంత్రులను అభినందించారు. తెలంగాణలో జరిగిన ఉద్యమాలు, వాటి నేపథ్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న నాయకుడు రేవంత్‌రెడిడన అన్నారు.

నీళ్లు, నిధులు నియామకాలు ప్రధాన అంశాలుగా పోరాడి సాధించుకున్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. రాష్ట్ర సాధన కోసం అమరులైన యువత, ఏ ఆశయాల కోసం ఆత్మ బలిదానాలు చేసిందో వాటిని సంపూర్ణంగా నెరవేర్చి ఆ త్యాగాలకు గౌరవాన్ని సార్ధకతను కల్పించాలన్నారు. రేవంత్‌తో నాకు వ్యక్తిగతంగా స్నేహం ఉందన్నారు. వాగ్ధాటి, ప్రజాకర్షణ కలిగిన రేవంత్ రాజకీయంగా ఎన్నో ఒత్తిళ్లను ఎదుర్కొంటూ పోరాటలు చేసి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారు.

**పదవికాలంలో విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా: బండిసంజయ్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎంపి బండి సంజయ్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సహచర మంత్రులకు కూడా శుభాకాంక్షలు, వారు తమ పదివీకాలంలో విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా అంటూ బండి సంజయ్ ట్వీట్ చేశారు.

# ఉద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చాలంటున్న ఉద్యోగ సంఘాలు

### విద్యారంగంపై దృష్టి పెట్టాలంటున్న ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ఆ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏ రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా పమ్రాణస్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి, మంత్రులకు టీఎన్‌జీవో కేంద్రం సంఘం అభినందనలు తెలిపింది. రాష్ట్రంలో ఉన్న 10 లక్షల ప్రభుత్వఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కాంట్రాక్ట్, ఔట్‌సోరింగ్ ఉద్యోగుల కుటుంబాల తరపున సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడాన్ని యావత్ తెలంగాణ ఎన్‌జీవోల సంఘం పక్షాన హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామీలను తమ మేనిఫెస్టోలోలో చేర్చినందున ఉద్యోగుల సహాకారంతో నూతన ప్రభుత్వం ఏర్పడింది కనుక.. ఇక రాష్ట్ర అభివృద్ధి కోసం ఉద్యోగులుగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు వద్దకు తీసుకెళ్లి సేవ చేస్తామని జగదీశ్వర్ తెలిపారు.

**కాంగ్రెస్ అధికారంలో ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతం: పిఆర్‌టియుటిఎస్**

తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి పీఆర్‌టీయూ టీఎస్ శుభాకాంక్షలు తెలిపింది. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేస్తుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే 5 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ అందుకు తమ సంఘం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.

**విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టండి: ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం శుభాకాంక్షలు తెలిపింది. రాష్ట్రం ఏర్పడిన తరువాత గత 10 సంవత్సరాలుగా విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ గోపి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్ సురేందర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విద్యారంగం మరింత సంక్షోభంలోకి నెట్టివేయబడకుండా విద్యారంగం పటిష్టానికై నూతన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

## రాష్ట్రంలో నియంత పాలన అంతం

### పౌరసరఫరాల శాఖ జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, డిసెంబరు 7,ప్రభాతవార్త:** రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని మా ప్రభుత్వ నిర్ణయాలు చూసి కెసిఆర్‌కు దిమ్మ తిరుగుద్ది మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన జూపల్లి కృష్ణారావు అన్నారు. రాష్ట్రంలో నియంత పాలన అంతమొదించాం.. ప్రజా పాలన మొదలు కాబోతుంది. పాలన గాడిన పెడతాం. ప్రజలు సమస్య చెప్పుకోవడానికి మొన్నటి వరకు అవకాశమే లేదు. ప్రజలందరూ ఎప్పుడైనా ప్రగతి భవన్‌కు రావొచ్చు. కెసిఆర్ అహంకారం పూర్తిగా దించేస్తాం. చేసిన పొరపాట్లకు కెసిఆర్ పశ్చాత్తాపం చెందాలి. ప్రజా దర్బార్ తో ప్రజ లకు దగ్గరవుతామని జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రజాప్రభుత్వం నిర్మిస్తాం

**మంత్రి కావాలనే కోరిక నెరవేరింది: పొన్నం**

తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు శ్రీకారంచుట్టాం. తెలంగాణలో అన్నివర్గాల సర్వతోముఖాభివృద్ధికి మేం సమిష్టిగా కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు సంక్షేమ కార్యక్రమాలతో మరియు అభివృద్ధితో దేశానికి తెలంగాణను ఆదర్శంగానిలుపుతాం. మంత్రికావాలనే కోరిక నెరవేరిందన్నారు. ఎన్ఎస్‌యుఐ నుంచి కాంగ్రెస్‌లో కొనసాగి నేను పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి వుంటాను. ఇందిరా గాంధీ రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ స్ఫూర్తితో పనిచేస్తానని పొన్నం ప్రభాకర్ అన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Sy.No. 195-E, Edulapuram, Khammam- 507003. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No.APTEL/2002/10685